PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 29 | విజయవాడ, గురువారం 29 ఆగస్టు 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 29 August 2024 | Rs

సైరన్

పారిశ్రామిక ప్రమాదాలపై ప్రత్యేక సంచిక

నేటి సంచికతో నాలుగు పేజీల ప్రత్యేక అనుబంధం..

పారా ఒలింపిక్స్ ప్రారంభోత్సవం అదరహో..

- 25 పతకాలే లక్ష్యంగా భారత్

8

2027 మార్చి నాటికి

పోలవరం తొలిదశ పూర్తి

- ప్రస్తుత కాంట్రాక్టర్‌కే పనులు అప్పగింత • పారిశ్రామిక కారిడార్లకు రూ.28 వేల కోట్లు
- నిజాయితీపరులను పార్టీలోకి తీసుకుంటాం • ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టు తొలిదశ పనులను 2027 మార్చి నాటికి పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. . బుధవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 41.15 మీటర్ల ఎత్తుతో తొలిదశ పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ప్రస్తుత కాంట్రాక్టర్‌కే పనులు అప్పగిస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు గతంలో రాజశేఖరరెడ్డి తీరువల్ల ఆగిపోయిందని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారని, 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత 2019 వరకూ రూ.11,762 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. 2019లో ప్రభుత్వం మారిన తరువాత ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని వివరించారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని, అయితే కొంతమంది అభ్యంతరాలు వ్యక్తం చేస్తారని, వారితోనూ సంప్రదింపులు జరిపి సమస్య పరిష్కరించుకుంటామని చెప్పారు. అవసరమైతే భద్రత కోసం గోడ కట్టుకోవాలని అన్నారు. ఆలస్యమయ్యేకొద్దీ ఖర్చు పెరుగుతుందని, విలువ తెలియని వ్యక్తులు అధికారంలోకి వచ్చిన తరువాత బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాజెక్టును దెబ్బతీశారని చెప్పారు.

కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణం

డయాఫ్రం వాల్ దెబ్బతిన్నచోట రింగ్‌బండ్ వేస్తే గ్యారంటీ లేదని నిపుణులు చెప్పడంతో కొత్తది కట్టాలని నిర్ణయించినట్లు సిఎం తెలిపారు. రిపేర్లకు 2022లో రూ.389 కోట్లతో టెండర్లు పిలిచారని అయితే,ముందుకు సాగలేదని అన్నారు. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం అక్టోబర్లో మొదలుపెడతామని చెప్పారు.కీలకమైన పట్టిసీమ, పురుషోత్తపట్నం లిఫ్టులను గత ప్రభుత్వం వాడలేదని అన్నారు. ఈ ఏడాది పురుషోత్తపట్నం ద్వారా ఆరువేల క్యూసెక్కులు నీటిని అనకాపల్లి వరకూ సరఫరా చేస్తామని, అక్కడ నుండి విశాఖ తీసుకెళతామని చెప్పారు. అక్కడ నుండి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వస్తుందని చెప్పారు. కృష్ణానదిలో నీటి మళ్లింపు కోసం వైకుంఠపురం వద్ద బ్యారేజీ అవసరం అనుకుంటే కడతామని లేనిపక్షంలో శ్రీశైలంలో నిల్వ చేసుకుని అక్కడ నుండి పెన్నా నదికి అనుసంధానం చేస్తామని అన్నారు. ఈలోపు బొల్లాపల్లి రిజర్వాయర్ పూర్తిచేసి 100 నుండి 200 టిఎంసిల నీటిని నిల్వచేయొచ్చని అన్నారు. నల్లమల ఫారెస్ట్ నుండి బనకచర్లకు నీరు పంపిచొచ్చని, అక్కడ నుండి జిఎన్ఎస్ఎస్, కెసి కెనాల్ అన్నిటికీ నీళ్లు వెళతాయని పేర్కొన్నారు.

దేశంలో ఏర్పాటు చేస్తున్న 12 పారిశ్రామిక కారిడార్లలో రాష్ట్రంలో మూడు కారిడార్లు రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. విశాఖ-చెన్నై, చెన్నై-బెంగుళూరు, బెంగుళూరు-హైదరాబాద్ కారిడార్లను కేంద్రం అభివృద్ధి చేసేందుకు నిర్ణయించిందని, దీనికోసం 28,600 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేందుకు ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. వీటిలో ఉపాధి కల్పనతోపాటు ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారని తెలిపారు. వీటితోపాటు కడపలో కొప్పర్తి హబ్‌ను 2,596 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని, దీనికి రూ.2,130 కోట్ల ఖర్చు పెడుతున్నామని తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 2,620 ఎకరాల్లో రూ.2,760 కోట్లు సదుపాయాలకు ఖర్చు పెడతామని తెలిపారు. వీటితో 45 వేలమందికి ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు.కృష్ణపట్నంలో పారిశ్రామిక హబ్‌కు అనుమతి ఇచ్చారని, దీనికోసం రూ.1800 కోట్లు ఖర్చు పెడతామని అన్నారు. నక్కపల్లిలోనూ పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేస్తామన్నారు.

రాజీనామాలు చేసి వస్తేనే...

ఇతర పార్టీల్లోని నిజాయితీ పరులైన నాయకులు తమ పదవులకు రాజీనామాలు చేసి మిగతా 7లో

నూజివీడు ట్రిపుల్ ఐటిలో జ్వరాల విజృంభణ 3

పోలవరానికి రూ.12 వేల కోట్లు

- ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు
- రాష్ట్రంలో 22 సిటీల్లో 68 ప్రైవేట్ ఎఫ్ఎం ఛానెళ్లు
- కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

7

2027 నాటికి ప్రతి భూమికీ ఐడి

- వచ్చే ఏడాది చివరికి రికార్డుల డిజిటలైజేషన్
- రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు

2

సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, వేదికపై ఇతర వామపక్ష పార్టీల నాయకులు

అమరుల స్ఫూర్తితో

విద్యుత్ సంస్కరణలపై పోరాటం

సంస్మరణ సభలో వామపక్షపార్టీల నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉమ్మడి రాష్ట్రంలో విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, బాలస్వామిల ప్రాణత్యాగంతో జరిగిన వీరోచిత ఉద్యమ పోరాట స్పూర్తితో రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వామపక్షపార్టీల నేతలు పిలుపునిచ్చారు. బుధవారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో విద్యుత్ ఉద్యమ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ రోజురోజుకు వినియోగం పెరుగుతుందనే విద్యుత్‌ను లాభసాటి అంశంగా అంబానీ, అదాని లాంటి బడా వ్యాపారులు విద్యుత్ రంగంలోకి వస్తున్నారని అన్నారు. నిన్న మొన్నటి దాకా విద్యుత్ ఉత్పత్తి రంగంలోనే వున్న కార్పోరేట్ సంస్థలు ఇపుడు పంపిణీ రంగంలోకి కూడా వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వరంగ సంస్థలు అయిన ఎస్‌పిడిసిఎల్, సిపిడిసిఎల్‌ల స్థానంలో అదాని పవర్, అంబాని పవర్ ప్రజలముందుకు వస్తాయని అన్నారు. విద్యుత్ రంగాన్ని బడా కంపెనీలకు కట్టబెట్టేందుకే ప్రభుత్వాలు సంస్కరణలను తీసుకువస్తున్నాయని విమర్శించారు. అందులో భాగంగానే స్మార్ట్ మీటర్లను తీసుకువస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 1.46లక్షల విద్యుత్ కనెక్షన్‌లకు స్మార్ట్ మీటర్లను పెట్టేందుకు గత ప్రభుత్వం ఒప్పందాలను చేసుకుందని తెలిపారు. ఆ ఒప్పందం మేరకు ఇపుడు రాష్ట్రంలోని గోడవున్‌లకు స్మార్ట్ మీటర్లను అదాని కంపెనీ పంపుతోందని అన్నారు. నాడు ప్రతిపక్ష పార్టీగా స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు స్మార్ట్ మీటర్లపై నోరుమెదపక పోవడం తగదని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తక్షణం స్మార్ట్ మీటర్ల విధానాన్ని, దీర్ఘకాలిక విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర నాయకులు అక్కినేని వనజ మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలు, చార్జీల పెరుగుదలకు వ్యతిరేకంగా నాడు జరిగిన ఉద్యమం స్పూర్తిదాయకమని అన్నారు. ఆ ఉద్యమ ప్రభావంతో కొన్ని సంవత్సరాల పాటు ఛార్జీలు పెంచకుండా ఉన్న ప్రభుత్వాలు ఇప్పుడు రకరకాల పేర్లతో భారాన్ని మోపుతున్నాయని చెప్పారు. అమరవీరుల త్యాగం వృధా కాకుండా ఈ భారాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పోలారి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంస్కరణలపై అధికారంలో వున్నపుడు ఒక మాట ప్రతిపక్షంలో వున్నపుడు మరోమాట మాట్లాడుతున్నారని చెప్పారు. సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు డి హరినాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చట్టంచేయకముందే జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రానికి మిగతా 7లో

సాగునీటి సంఘాలకు ఎన్నికలు

కేబినెట్ నిర్ణయాలను మీడియాకు తెలియజేస్తున్న సమాచారశాఖ మంత్రి కొల్లు పార్థసారథి

- పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణ
- రిజర్వాయర్లు, చెరువులకు మరమ్మతులు
- రివర్స్ టెండరింగ్ రద్దు
- కేబినెట్ నిర్ణయాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో సాగునీటి సంఘాల సమరానికి రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి సంఘాల ఎన్నికలు జరపాలని నిర్ణయించారు. మంత్రి మండలి సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఈ విషయాన్ని తెలిపారు, 90 రోజుల్లో సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. పోలవరం ఎడమ కాలువ పనులు పునరుద్ధరించడంతో పాటు, పాటు ప్రస్తుతమున్న కాంట్రాక్టు సంస్థతోనే పనులు కొనసాగించాలని కూడా మంత్రి మండలి నిర్ణయించి నట్లు ఆయన చెప్పారు. ఎడమ కాలువపనులకు సంబంధించి మిగిలిన పనులు రూ.1,226.68కోట్ల అంచనా వ్యయంతో ఎస్ఒఆర్ 2024-25లో ఎల్ఎస్ విధానంలో టెండర్లు పిలవాలని నిర్ణయించింది. రివర్స్ టెండర్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేస్తూ, పాత విధానంలోనే టెండర్లు పిలవాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నూతన టెండరింగ్ విధానాన్ని అమలు చేయాలని సిఎం సూచించినట్లు మంత్రి తెలిపారు. తుంగభద్ర, పెదవాగు ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రిజర్వాయర్లు, చెరువులకు అవసరమేర మరమ్మతులు చేపట్టేందుకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్‌పేరు, బొమ్మలు, రాజకీయపార్టీల లోగోలు మిగతా 7లో

ఎస్‌బిఐ ఛైర్మన్‌గా శ్రీనివాసులు శెట్టి

- తెలుగు వ్యక్తికి దిగ్గజ బ్యాంక్ పగ్గాలు

3

వర్క్ పర్మిట్ల కుదింపుపై కెనడాలో భారత విద్యార్థుల ఆందోళన 7

యూరియా కావాలా? మరో ఎరువు

అదనంగా కొనాల్సిందే!

- రాష్ట్రంలో కంపెనీల ఇష్టారీతి దోపిడీ
- ప్రైవేటుతో పాటు ఇఫ్‌కో, క్రిభ్‌కో సైతం
- నాగార్జున మూతతో సమస్య తీవ్రం
- ఎంఆర్‌పి కంటే అధిక ధరలు వసూలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

యూరియా కావాలంటే అందుకు సమాంతరంగా కంపెనీలు సూచించిన ఏదొక ఎరువును కొనాల్సిందే. అది చాలదన్నట్లు నిర్ణయించిన గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పి)పై అదనంగా చెల్లించాలి... ఇవీ రాష్ట్రంలో ఖరీఫ్ రైతు ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితి. దానికితోడు ఎపిలో ప్రధాన ఎరువుల ఉత్పత్తి కర్మాగారం నాగార్జున కంపెనీ తన ఉత్పత్తులను నిలిపివేసి ఫ్యాక్టరీని మూతేసింది. కొన్నేళ్లుగా రాష్ట్ర ఎరువుల అవసరాలను నాగార్జున కంపెనీ తీరుస్తోంది. వైసిపి ప్రభుత్వంలో ఎపి మార్క్‌ఫెడ్‌కు, రైతు భరోసా కేంద్రాలకు (ఆర్‌బికె) సైతం ఆ సంస్థ నుంచే ఎక్కువ మొత్తంలో ఎరువులు సరఫరా అయ్యాయి. ప్రస్తుతం నాగార్జున ఉత్పత్తులు మార్కెట్‌లో లేకపోవడంతో ఇతర సంస్థల సేల్స్ అధికారులు తమ ప్రొడక్ట్స్‌పై లాభాలు దండుకునేందుకు యూరియా కావాలంటే బయో ఉత్పత్తులను, ఇతర ఉత్పత్తులను, నానో ఎరువులను తప్పనిసరిగా కొనాలని లింక్ పెట్టి రైతులపై ఒత్తిడి తెస్తున్నారు. దాంతో యూరియా కోసం రైతులు తమకు అవసరం లేకపోయినా వాటిని కంపెనీల బలవంతంపై కొని నష్టపోతున్నారు. ఈ విధంగా రైతులను పీడించే సంస్థల్లో ఇఫ్‌కో, క్రిభ్‌కో వంటి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనివి కూడా ఉన్నాయని రైతులు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రధానంగా ఎపి వ్యవసాయశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ఎరువుల కృత్రిమ కొరత, ఎంఆర్‌పి ఉల్లంఘనపై సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా కంపెనీలను, వ్యాపారులను హెచ్చరించారు.

ఏ పూటకాపూటే

రాష్ట్రానికి, రేక్ పాయింట్లకు, జిల్లాలకు, అక్కడి నుంచి మండలాలు, గ్రామాలకు అవసరాలకను గుణంగా ముందస్తుగా ప్రణాళిక రూపొందించి సరఫరా చేయాలి. కాగా కేంద్రం నుంచి రాష్ట్రానికి యూరియా తగినంత రావట్లేదు. వచ్చినా కంపెనీల మిగతా 7లో

కుసులవాడ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు

- అధికారుల ముందే మైనింగ్ సంస్థ ప్రతినిధుల అబద్ధాలా?: నిలదీసిన జనం
- సవరించిన ప్రతిపాదనలతో మళ్లీ వస్తామన్న జెసి

మైనింగ్ వద్దంటూ నినదిస్తున్న బాధిత గ్రామస్తులు, వామపక్ష నాయకులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

"మైనింగ్ వద్దే వద్దు.. మా జీవితాలు పాడు చేయొద్దు. కుసులవాడ కొండపై క్వారీయింగ్‌తో పర్యావరణం ధ్వంసం చేస్తే సహించేది లేదు" అంటూ పలు గ్రామాలకు చెందిన ప్రజలు, రైతులు, మహిళలు తిరగబడ్డారు. వారి నినాదాలతో పబ్లిక్ హియరింగ్ నిర్వహించిన ప్రాంతం దద్దరిల్లిపోయింది. కుసులవాడ కొండపై క్వార్ట్‌జైట్ తవ్వాలనే నిర్ణయాన్నే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మానుకోవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెంటనే ప్రకటన చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఎం జిల్లా నాయకులు, జివిఎంసి కార్పొరేటర్ బి.గంగారావు డిమాండ్ చేశారు. చిన్నయ్యపాలెం, కుసులవాడ, ఇచ్ఛాపురం తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

విశాఖ జిల్లా ఆనందపురం మండలం కుసులవాడ కొండపై సర్వే నెంబర్ 104లో క్వార్ట్‌జైట్, రఫ్ స్టోన్, గ్రావెల్ క్వారీకి నిర్దేశించిన మైనింగ్ కొండ దగ్గరలోగల చిన్నయ్యపాలెం వద్ద 'పబ్లిక్ హియరింగ్'ను బుధవారం ఏర్పాటుచేశారు. కాలుష్య నియంత్రణ అధికారి ముకుందరావు ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభిస్తూ ఐదు నిమిషాలు ప్రసంగించారు. ఆ తర్వాత విఆర్ ఇన్‌ఫ్రా అండ్ టెక్నాలజీస్ యజమాని గంధం గోపాల్ తరపున కన్సల్టెంట్ ఇఐఎ నివేదికలోని చదివి వినిపించారు. ప్రాజెక్టు చేపట్టే మైనింగ్ క్లియరెన్స్ కోసం ఇఐఎ నివేదిక ముందే ఇచ్చామని, అటవీయేతర భూమిలోనే క్వారీయింగ్ చేస్తున్నామని, సర్వే కూడా ఈ ప్రాంతంలో చేశామని, ఎలాంటి బ్లాస్టింగ్ చేయకుండా మైనింగ్ చేస్తామని చెప్పుకొచ్చారు. పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొన్న కుసులవాడ గ్రామస్తుడు ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 'మెషినరీ ద్వారా చేస్తున్నామని, బ్లాస్టింగ్ చెయ్యట్లేదన్నారు. ఇఐఎ నివేదిక 10వ పేజీలో బ్లాస్టింగ్ చేస్తున్నట్లు స్పష్టంగా ఉంది... మీరు సభా వేదికపై చెప్పింది కరెక్టా? నివేదిక కరెక్టా? చెప్పాలంటూ పట్టుబట్టారు.' దీనిపై మిగతా 7లో

6 విభాగాల కార్యదర్శులకు

బదిలీల నుంచి మినహాయింపు

- పింఛన్ల పంపిణీ పూర్తయ్యే వరకు రిలీవింగ్ నిలిపివేత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో కొన్ని విభాగాల కార్యదర్శులకు ప్రస్తుతం బదిలీల నుంచి ప్రభుత్వం మినహాయింపునిచ్చింది. ఈ మేరకు బుధవారం గ్రామ, వార్డు సచివాలయాలశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (గ్రేడ్-2), విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్, పశు సంవర్ధక సహాయకుడు, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్, ఎఎంఎం గ్రేడ్-3 వార్డు ఆరోగ్య కార్యదర్శులను మినహాయించారు. అదే విధంగా సామాజిక పింఛన్లు సెప్టెంబరు ఒకటి నుంచి పంపిణీ చేయాల్సి ఉన్న నేపథ్యంలో ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు బదిలీలైన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను రిలీవ్ చేయకూడదని ఆ శాఖ డైరెక్టరు శివప్రసాద్.. అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

వైసిపికి పోతుల సునీత గుడ్‌బై

- ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా
- అదే బాటలో ఇద్దరు రాజ్యసభ సభ్యులు



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇప్పటికే పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల రాజీనామాలతో ఆందోళనలో వున్న వైసిపికి బుధవారం మరోషాక్ తగిలింది. వైసిపి అధికారంలో వున్నపుడు పార్టీ మహిళా విభాగం అధ్యక్షులుగా పనిచేసిన పోతుల సునీత పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తూ శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజుకు, పార్టీ సభ్యత్వానికి సంబంధించిన రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పంపారు. మాజీ మంత్రి పరిటాల రవి అనుచరులు అయిన పోతుల సునీత, ఆమె భర్త పోతుల సురేష్ మావోయిస్టు రాజకీయాల నుంచి టిడిపిలో చేరారు. తెలుగుదేశం పార్టీ ఆమెను ఎమ్మెల్యేల కోటాలో 2017లో ఎమ్మెల్సీని చేసింది. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల బిల్లుకు మద్దతుగా ఆమె ఓటు వేశారు. ఆ తర్వాత ఆమె టిడిపికి రాజీనామా చేసి వైసిపిలో చేరారు. టిడిపి నుండి వచ్చిన ఎమ్మెల్సీ స్థానాన్ని వదులుకుని వైసిపి తరపున తిరిగి ఎన్నికయ్యారు.

రాజ్యసభలో రాష్ట్రానికి వున్న మొత్తం 11 స్థానాల్లో 11 మంది వైసిపి రాజ్యసభ సభ్యులలో ఇద్దరు ఎంపిలు గురువారం పార్టీకి రాజీనామా చేయనున్నట్లు తెలిసింది. రాజ్యసభ సభ్యత్వానికి మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు గురువారం రాజీనామా చేసి తెలుగుదేశంలో చేరనున్నట్లు సమాచారం. ఈ ఇద్దరు రాజ్యసభ సభ్యులు రాజ్యసభ ఛైర్మన్‌ను కలిసి రాజీనామా లేఖను అందజేసేందుకు బుధవారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరారు. వారి బాటలోనే మరికొందరు రాజ్యసభ సభ్యులు వున్నారని సమాచారం.

31నే పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సెప్టెంబరు ఒకటిన ఆదివారం సెలవు నేపథ్యంలో ఒకరోజు ముందుగానే ఈ నెల 31న సామాజిక పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. పింఛనుదారులు అందుబాటులో లేకపోతే సెప్టెంబరు 2న అందజేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ప్రభుత్వం సూచించింది.

మతిస్థిమితం లేని బాలికపై అత్యాచారం

- ఆలస్యంగా వెలుగులోకి ముగ్గురు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-కోవెలకుంట్ల (నంద్యాల)

మతిస్థిమితం లేని బాలికపై ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడిన సంఘటన నంద్యాల జిల్లా కోవెలకుంట్లలో చోటుచేసుకోంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 24న కోవెలకుంట్ల పట్టణానికి చెందిన 16 ఏళ్ల బాలికను అదే పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి మంగళవారం రాత్రి బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో, అత్యాచారం, లైంగికదాడి కింద కేసు నమోదు చేసినట్లు కోవెలకుంట్ల ఎస్సై మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. కోవెలకుంట్ల శ్రీరాంనగర్‌కు చెందిన సుగాలి సంతోష్‌నాయక్, మగత అజయ్, పొలిమైన సుభాష్‌లను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎస్‌సి గురుకుల విద్యాలయాల అభివృద్ధికి చర్యలు

- మంత్రి డోలాకు కెవిపిఎస్ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ కోరింది. ఈ మేరకు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామికి ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి బుధవారం లేఖ రాశారు. రాష్ట్రంలో ఉన్న 176 అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలల్లో లక్షకుపైగా దళిత విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. వీటిల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడం, భోజనాల విషయంలో అనేక సమస్యలపై పత్రికల్లో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. విద్యార్థులకు సరఫరా చేసే ఆహార పదార్థాలను సమగ్ర పరిశీలన చేయాలన్నారు. నెలకు మూడు సార్లు వైద్యులతో పరీక్షలు జరిపేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థికీ దోమ తెరలు అందించాలని పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

పోలీసుల ఆత్మస్థైరాన్ని దెబ్బతీయొద్దు

- మాజీ మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నారా వారి రెడ్‌బుక్ రాజ్యాంగంతో పోలీసుల విధులకు అడ్డుపడుతూ, వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపి అరాచకాలకు పోలీసులు కూడా ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు భార్య పుట్టినరోజు అని పోలీసులు కేక్ కట్ చేయటం ఏమిటని ప్రశ్నించారు. అసలు ఆమెకు ఏ హోదా వుందని పోలీసులు అలా వ్యవహరించారని ప్రశ్నించారు. అలాగే తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి వీడియోకాల్‌లో ఒక సిఐతో బహిరంగంగా క్షమాపణలు చెప్పించుకున్నారని అన్నారు. సీతారామపురంలో వైసిపి నేత సుబ్బరాయుడు హత్య జరగనుందని తెలిసినా పోలీసులు పట్టించుకోలేదన్నారు. కడప జిల్లాలో మంత్రి భార్య.. పోలీసులను బెదిరించారని, నారా లోకేష్ భార్య, కొడుక్కి పోలీసులు గౌరవ వందనం చేశారని అన్నారు. నిజాయతీగా పనిచేసిన ఐపిఎస్ అధికారులకు బాధ్యతలు లేకుండా పక్కన కూర్చోబెట్టారన్నారు.

మైలవరం వైసిపి ఇన్‌ఛార్జిగా జోగి రమేష్

మైలవరం వైసిపి ఇన్‌ఛార్జిగా మాజీ మంత్రి జోగి రమేష్ నియమితులయ్యారు. అలాగే పెనమలూరు నియోజకవర్గానికి దేవభక్తుని చక్రవర్తిని ఇన్‌ఛార్జిగా నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

2027 నాటికి ప్రతి భూమికీ ఐడి

- వచ్చే ఏడాది చివరికి రికార్డుల డిజిటలైజేషన్
- రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు

ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో రెవెన్యూ భూముల చట్టబద్ధతపై అధికారులు విస్తృత కసరత్తు చేస్తున్నారు. కేంద్రం సూచనల మేరకు జరుగుతున్న ప్రక్రియ ఆశించిన స్థాయిలో వేగవంతంగా సాగడం లేదన్న విమర్శలు వస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి వస్తున్న ఒత్తిడితో అమలులో జోరు పెంచాలని భావిస్తున్నారు. ఇప్పటికే కేంద్రం నిర్వహించిన రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల భేటీలో పేర్కొన్న కాలపరిమితులను సాధించేందుకు పనిచేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. భూముల రిజిస్ట్రేషన్లు, రికార్డుల డిజిటలైజేషన్, మ్యూటేషన్ వంటి అనేక అంశాలపై అవసరమైన చర్యలపై కేంద్రం దిశా నిర్దేశం చేసింది. ఒక్కో అంశానికి ఒక్కో కాలపరిమితిని విధించి తప్పనిసరిగా సాధించాలని తేల్చిచెప్పింది. దీంతో రాష్ట్ర అధికారులు కసరత్తును ముమ్మరం చేశారు. ప్రధానంగా భూముల వివరాలను వంద శాతం డిజిటలైజేషన్ ప్రక్రియను వచ్చే ఏడాది డిసెంబరు 31 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు.

భూముల వివరాలను తెలుసుకునేందుకు సెర్చ్ ఆప్షన్‌ను కూడా ఉంచాలని నిర్దేశించారు. అలాగే ఆయా భూముల వివరాలను జియో మ్యాపింగ్ ద్వారా 2026 డిసెంబరు నాటికి అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. దీనివల్ల రికార్డుల్లో ఉన్న భూమి ఎక్కడ ఉందన్నది కంప్యూటర్ల ద్వారా వెనువెంటనే తెలుసుకునే వెసులుబాటు ఉంటుందని అంటున్నారు.

అన్ని భూములకూ యుఎల్ పిన్

అన్ని భూములకూ ప్రత్యేక నెంబర్లు ఖరారు చేసే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని అధికారులు యోచిస్తున్నారు. ఒక్కో భూమికి ఒక్కో యుఎల్ పిన్ (యూనిక్ ల్యాండ్ పార్సెల్ ఐడెంటిఫికేషన్ పిన్)ను కల్పించాలని నిర్ణయించారు. వ్యక్తులకు ఉన్నట్లుగానే భూములకూ ఆధార్ తరహాలో ఈ విధానం అమలు చేయనున్నారు. దీనికి 2027 మార్చిని కాలపరిమితిగా ఖరారు చేశారు. అప్పట్లోగా ప్రక్రియ పూర్తి చేయాలని నిర్దేశించారు.

రిజిస్ట్రేషన్ల శాఖతో అనుసంధానం

మొత్తం భూముల వివరాలను డిజిటలైజేషన్ చేయడంతోపాటు రిజిస్ట్రేషన్ శాఖతో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. దీనివల్ల తప్పుడు రిజిస్ట్రేషన్లను నివారించవచ్చునని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రక్రియను 2026 జూన్ నాటికి పూర్తిచేయాలని, 2025 నాటికి మ్యూటేషన్ కూడా పూర్తి చేయాలని కాలపరిమితిగా నిర్దేశించారు. అర్బన్ భూముల రికార్డులను కూడా 2025 డిసెంబరు నాటికి, మున్సిపాల్టీలకు సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాల్లో మాస్టర్ ప్లాన్‌ను వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు.

రెవెన్యూ కోర్టులకు రికార్డులు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని భూముల వివరాలు, రికార్డులను రెవెన్యూ కోర్టులు, సివిల్ కోర్టులకు అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. కోర్టు కేసుల్లో విచారణకు సమస్యలు రాకుండా ఈ విధానం ఉపయుక్తంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రక్రియ కూడా 2026 జూన్ 30 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇలా మొత్తం 18 అంశాల్లో వివరాల నమోదు, రికార్డులు సిద్ధం చేసేందుకు ప్రత్యేక కాలపరిమితులను విధించారు.

ఎప్పటికైనా న్యాయం గెలుస్తుంది : ఎమ్మెల్సీ కవిత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. బెయిల్‌పై విడుదలైన కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక విమానంలో బుధవారం హైదరాబాద్ వచ్చారు. ఐదు నెలల తర్వాత హైదరాబాద్ చేరుకున్న కవితకు విమానాశ్రయంలో పార్టీ శ్రేణులు భారీ స్వాగతం పలికాయి. విమానాశ్రయం వద్ద అందరికీ అభివాదం చేసిన కవిత... పిడికిలి బిగించి పోరాటాన్ని కొనసాగిస్తానంటూ సంకేతాలు ఇచ్చారు. జై తెలంగాణ అని నినదించారు. అనంతరం భారీ వాహన శ్రేణితో ర్యాలీగా బంజారాహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. మీడియాతో కవిత మాట్లాడుతూ.. "న్యాయబద్ధమైన పోరాటం ఎప్పటికైనా విజయం సాధిస్తుంది. నేను ఎలాంటి తప్పు చేయలేదు కాబట్టి.. కచ్చితంగా ఒక రోజు న్యాయం గెలుస్తుంది. నిజం నిలకడమీద తెలుస్తుందని తెలంగాణ ప్రజలకు తెలియజేస్తున్నా. కడిగిన ముత్యంలా కేసు నుంచి బయటకు వస్తా. ప్రజా క్షేత్రంలో ఇంకా బలంగా పనిచేస్తాం. నిజం కోసం పోరాటం చేస్తూనే ఉంటా" అని కవిత అన్నారు.

ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

- ఎమ్మెల్యేలపై సిఎం చంద్రబాబు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొందరు ఎమ్మెల్యేలు వివాదాస్పదంగా వ్యవహరిస్తున్నారంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయినట్లు తెలిసింది. రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం ముగిశాక కేంద్ర, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై మంత్రులతో సిఎం బుధవారం చర్చించారు. ఈ చర్చల్లో రాష్ట్రంలోని కీలక అంశాలైన ఇసుక, మద్యం పాలసీ, భూ సమస్యలు, రివర్స్ టెండరింగ్ విధానం వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. కొందరు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని మండిపడినట్లు తెలిసింది. అలాగే కుటుంబ సభ్యుల ప్రవర్తనలో హద్దులు మీరకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు, మంత్రులదేనని చంద్రబాబు గట్టిగా వార్నింగు ఇచ్చినట్లు తెలిసింది. మంత్రుల పనితీరుపై ప్రోగ్రెస్ రిపోర్టు తయారు చేస్తున్నట్లు సమావేశంలో అన్నారు. జనసేనకు చెందిన మంత్రుల రిపోర్టును ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు అందజేస్తామని చెప్పారు. కేవలం ముగ్గురు ఎమ్మెల్యేల వైఖరి వల్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు వస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ వల్లే 40 పెద్ద పనులకు సింగిల్ టెండర్లు వచ్చాయన్నారు. అలాగే నామినేటెడ్ పోస్టుల భర్తీపై కొంత మంది మంత్రులు ప్రస్తావించగా, దానిపై పూర్తిస్థాయిలో కసరత్తు జరుగుతోందని చంద్రబాబు చెప్పినట్లు సమాచారం.

265కిలోల గంజాయి స్వాధీనం

- తొమ్మిది మంది అరెస్ట్

ప్రజాశక్తి-చింతూరు (అల్లూరి జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు సబ్ డివిజన్ పరిధిలో మూడు వేర్వేరు కేసుల్లో రూ.13.25 లక్షల విలువ చేసే 265 కిలోల గంజాయిని పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. చింతూరు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్‌పి పంకజ్ కుమార్ మీనా కేసు వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు చింతూరు సబ్ డివిజన్ పరిధిలోని మోతుగూడెం పోలీసు స్టేషన్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో అటుగా వస్తున్న ద్విచక్ర వాహ నాన్ని తనిఖీ చేయగా 20 కిలోల గంజాయి పట్టుబడింది. ఒడిశా నుంచి గంజాయి తరలిస్తున్న తెలంగాణ రాష్ట్రం గోదావరి ఖనికి చెందిన నిమ్మల మణికంఠను అరెస్టు చేశారు. మరో కేసులో తెలంగాణ యాదాద్రి భువనగిరికి చెందిన ధీరావతి గణేష్ ఒడిశా రాష్ట్రం నుంచి 215 కిలోల గంజాయిని కారులో తరలిస్తుండగా మోతుగూడెం చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, గణేష్‌ను అరెస్టు చేశారు. ఇంకో కేసులో ఒడిశా నుంచి తెలంగాణ రాష్ట్రం పాల్వంచ తరలించడానికి చింతూరు బస్ స్టేషన్‌లో సిద్ధంగా ఉంచిన 30 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. చింతూరు మండలానికి చెందిన సోయం సందీప్, షేక్ హర్బజ్, కొరసా నవీన్, నారకొండ ప్రకాష్, మినపా హరిప్రసాద్, తెలంగాణకు చెందిన సవలం ప్రకాష్, తానబోయిన శ్రావణ్‌కుమార్‌ను అరెస్టు చేశారు. ఈ మూడు కేసుల్లో రూ.13.25 లక్షల విలువ చేసే 265 కిలోల గంజాయిని, కారు, ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రంపచోడవరం కోర్టుకు తరలించామని చింతూరు అడిషనల్ ఎస్‌పి తెలిపారు. సమావేశంలో సిఐ గజేంద్ర కుమార్, ఎస్ఐలు శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

డిజిపి ద్వారకాతిరుమలరావు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయి, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు. విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేరాలు, పరిశోధన, శాంతిభద్రతల సమస్యలు, గంజాయి నిర్మూలన, సైబర్ క్రైమ్‌తో పాటు ఇటీవల విశాఖలో జరిగిన రెండు ఫార్మా ప్రమాదాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఐదుగురు సభ్యులతో క్యాబినెట్ కమిటీ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. త్వరలోనే యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. గంజాయి నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1972ను ఏర్పాటు చేశామని, మరో రెండు రోజుల్లో అందుబాటులోకి వస్తుందని వివరించారు. అన్ని జిల్లాలకు దీనిని అనుసంధానం చేస్తామని, ఈ అంశంపై అన్ని జిల్లాలలోని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. గంజాయి సాగుకు ప్రత్యామ్నాయ పంటలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఉన్న మూడు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లతోపాటు అన్ని జిల్లాల్లో సైబర్ క్రైమ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. ఎటిఎం దొంగతనాలపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని, పరిశ్రమలు, ఆసుపత్రులలో భద్రతపై చర్యలు చేపడతామని తెలిపారు. పోలీస్ శాఖలో క్రింది స్థాయి ఉద్యోగుల సౌకర్యార్థం త్వరలోనే మూడు విభాగాలలో బ్యారెక్స్‌లు నిర్మించి అందుబాటులోకి తేనున్నామని తెలిపారు. ఎస్ఐ, సిఐ, డీఎస్పీ సాయి వారికి, కానిస్టేబుల్ స్థాయి ఉద్యోగులకు, మహిళా ఉద్యోగులకు వేర్వేరుగా బ్యారెక్స్‌లు నిర్మిస్తామని చెప్పారు. పోలీస్ శాఖలో నిత్యవసర వస్తువుల సరఫరాకు నిర్వహించే క్యాంటీన్ల నిర్వహణకు అన్ని జిల్లాలకు కలిపి రూ.4.7 కోట్లు వెచ్చించనున్నామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఆకే రవికృష్ణ, విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్‌జట్టి, విశాఖపట్నం జాయింట్ పోలీస్ కమిషనర్ కే.ఫకీరప్ప పాల్గొన్నారు.

టిటిడి మాజీ చైర్మన్లు, ఇఒలకు నోటీసులు

- శ్రీవారి నిధులను ఇతర అవసరాలకు వినియోగించారని ఆరోపణలు
- రెండు నెలలుగా తిరుమలలో విజిలెన్స్ తనిఖీలు
- ఇంజనీరింగ్ పనుల్లో అవకతవకలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానంలో విజిలెన్స్ నోటీసులు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. టిటిడి మాజీ చైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డిలకు స్టేట్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నోటీసులు ఇచ్చింది. వీరితో పాటు మాజీ ఇఒలు జవహర్‌రెడ్డి, ధర్మారెడ్డి.. చీఫ్ అకౌంట్ ఆఫీసర్ బాలాజీకి నోటీసులు పంపింది. ఈ విషయం బుధవారం వెలుగులోకి వచ్చింది. శ్రీవారి ట్రస్ట్ నిధులను ఆలయాల నిర్మాణాలకు కాకుండా ఇతర అవసరాలకు వినియోగించారనే ఆరోపణలపై అధికారులు నోటీసులు జారీ చేశారు. గోవిందరాజ స్వామి సత్రాలు కూల్చివేతకు ఆర్‌అండ్‌బి అనుమతి తీసుకోలేదని విజిలెన్స్ అధికారుల విచారణలో తేలింది. అలాగే మాజీ ఇఒ ధర్మారెడ్డి.. బర్డ్ ఆస్పత్రి డైరెక్టర్‌గా ఉండటంపైనా విచారణ చేపట్టారు. గత రెండు నెలలుగా టిటిడిలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేస్తోంది. అన్ని విభాగాల్లో గత ఐదేళ్లలో ఎలాంటి లావాదేవీలు జరిగాయి అన్న దానిపై విచారణ జరుపుతోంది. ప్రధానంగా ఇంజనీరింగ్ విభాగంలో అవకతవకలు జరిగినట్లు గుర్తించినట్లు గా సమాచారం. ఇంజనీరింగ్ విభాగంలో గతంలో ఏడాదికి రూ.300 కోట్లు మాత్రమే నిధులు కేటాయించే వారు. అయితే, వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి చైర్మన్లుగా వ్యవహరించిన సమయంలో అంతకుమించి నిధుల కేటాయింపు లు జరిపినట్లు గుర్తించారు. గోవిందరాజ స్వామి సత్రాలకు దాదాపు రూ.450 కోట్లు కేటాయించారు. స్విమ్స్ ఆసుపత్రిలో భవనాల నిర్మాణానికి రూ.77 కోట్లు కేటాయించారన్న దానిపై అధికారులు విచారణ జరుపుతున్నారు. టిటిడిలో శ్రీవాణి ట్రస్ట్ నిధులు, ఇంజనీరింగ్ విభాగంలో భారీ అవినీతి జరిగిందని టిడిపి నాయకులు పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో టిటిడిలోని అన్ని విభాగాల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు, విచారణలు జరిపారు. ఈ రెండు నెలలుగా గుర్తించిన అంశాలపై భూమన, ధర్మారెడ్డిలకు నోటీసులు జారీ చేశారు. నోటీసులకు సమాధానం చెప్పాలని అందులో పేర్కొన్నారు.

భద్రత కుదింపుపై పెద్దిరెడ్డి పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

గతంలోని 5ప్లస్5 భద్రతను 1ప్లస్1కు కుదిస్తూ చిత్తూరు జిల్లా ఎస్‌పి ప్రొసీడింగ్‌ను పుంగనూరు వైసిపి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరోసారి హైకోర్టులో సవాల్ చేశారు. దీనిని జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి బుధవారం విచారణ జరిపి ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. విచారణను 2 వారాలకు వాయిదా వేశారు. పిటిషనర్‌కు ప్రాణహాని ఉందని, అయితే అధికారులు పరిగణనలోకి తీసుకోలేదని న్యాయవాది వాదించారు.

చెరువులో నిర్మాణాలపై అభ్యంతరం

ప్రజాశక్తి-అమరావతి

శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలోని ఏనుగుల చెరువులో నిర్మాణాలపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. నీటి వనరుల్లో నిర్మాణాలు ఎలా చేస్తారని ప్రశ్నించింది. కాంట్రాక్టరు నిర్మాణాలు చేస్తుంటే అధికారులు చూస్తూ ఉన్నారంటే ఏమనుకోవాలని ప్రశ్నించింది. అధికారుల హస్తం ఉన్నట్లేనని వ్యాఖ్యానించింది.

దీనిపై వివరాలు అందజేయాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏనుగు చెరువుకు చెందిన 9 ఎకరాల స్థలంలో 2 ఎకరాల స్థలాన్ని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, ఇతర నిర్మాణాలు, సుందీకరణకు 2016లో అప్పటి ఇఒ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ అఖిల భారత వీరశైవ ధార్మిక ఆగమ పరిషత్, తెలంగాణ జంగమ సమాజం పిల్స్ దాఖలు చేశాయి. విచారణ సెప్టెంబరు 11కి వాయిదా పడింది.

కోనో కార్పస్ మొక్కల్ని ఎందుకు చంపేస్తున్నారు?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలో కోనో కార్పస్ మొక్కలను ఎందుకు కొట్టేస్తున్నారో చెప్పాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఏ నిబంధనల మేరకు వాటిని కొట్టేస్తున్నారని ప్రశ్నించింది. గుజరాత్‌లో ఆ మొక్కలపై నిషేధం ఉన్నట్లుగా రాష్ట్రంలో ఉందో లేదో చెప్పాలంది. తదుపరి విచారణ సెప్టెంబరు 4కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోనో కార్పస్ మొక్కలను కొట్టేయడాన్ని సవాలు చేస్తూ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు లక్ష్మణరెడ్డి, నాగార్జున యూనివర్సిటీ బోటనీ అండ్ ఎన్విరాన్మెంటల్ సైన్సెస్ రిటైర్డు ప్రొఫెసర్ కె బయపురెడ్డి, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్లాంట్ ప్రొఫెసర్ కె రామచంద్రారెడ్డి పిల్ దాఖలు చేశారు.

ఎర్రచందనం కూలీల ఎన్‌కౌంటర్‌పై విచారణ స్థితిని తెలియజేయండి : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

చిత్తూరు జిల్లా, శేషాచలం అడవుల్లో 2015లో జరిగిన ఎర్రచందనం కూలీల ఎన్‌కౌంటర్ కేసులో పోలీసుల చార్జిషీట్‌ను సవాల్ చేస్తూ మృతుల కుటుంబ సభ్యులు వేసిన పిటిషన్లపై విచారణ ఏ స్థితిలో ఉందో చెప్పాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. కింది కోర్టులో విచారణ ఏ దశలో ఉందో తెలియజేస్తూ ప్రస్తుత స్థితిపై నివేదిక ఇవ్వాలంది. ఎన్‌కౌంటర్‌పై విచారణ జరుపుతున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా వివరణ ఇవ్వాలంది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఆదేశించింది. చిత్తూరు జిల్లా, శేషాచలం అడవుల్లో 2015లో జరిగిన ఎర్రచందనం కూలీల ఎన్‌కౌంటర్ ఘటన దర్యాప్తును సిబిఐకి బదిలీ చేయాలంటూ ఎపి పౌర హక్కుల సంఘం, బాధిత కుటుంబ సభ్యులు 2015లో పిల్ దాఖలు చేశారు. విచారణ వచ్చే నెల 11కి వాయిదా పడింది.

స్టీల్‌ప్లాంట్ కోసం ఐక్య పోరాటం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై నాలుగు వైపుల నుంచి దాడులు జరుగుతున్నాయని, దీనిపై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం కొనసాగించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే దీక్షలు బుధవారంనాటికి 1284 రోజుకు చేరాయి. దీక్షా శిబిరంలో టిఎన్‌టియుసికి చెందిన వివిధ విభాగాల కార్మికులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తిని తగ్గించడం, కాంట్రాక్ట్ కార్మికులను తగ్గించాలనే నిర్ణయం వంటి అంశాలు కార్మికుల్లో మరింత భయాందోళనలు నెలకొల్పుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలను మానుకోవాలని, కార్మికుల మనోభావాలకు విలువ ఇవ్వకపోతే భవిష్యత్తులో పరిణామాలు మరింత దారుణంగా ఉంటాయని హెచ్చరించారు.

కిడ్నీ వ్యాధికి మరొకరు బలి

- పది రోజుల్లో నలుగురు మృతి

ప్రజాశక్తి - ఎ.కొండూరు (ఎన్‌టిఆర్ జిల్లా)

మరో ఉద్దానంలా మారిన ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు ప్రాంతంలో కిడ్నీ వ్యాధికి మరొకరు బలయ్యారు. ఎ.కొండూరు మండలం కష్ణారావుపాలెం పంచాయతీ పరిధిలోని గ్యామా తండాకు చెందిన అజ్మీర జాముల (65) మంగళవారం రాత్రి కిడ్నీ వ్యాధితో మరణించారు. గత పదేళ్లుగా ఈ వ్యాధితో బాధపడుతున్న జాముల.. క్రియాటిన్ స్థాయి 4.1కు చేరడంతో విజయవాడలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుని భార్య అజ్మీర చిట్టి కూడా మూడేళ్ల క్రితం ఇదే వ్యాధితో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అజ్మీర జాముల మృతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, నాయకులు పానెం ఆనంద్ రావు, ఆళ్ల అమ్మిరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఎ.కొండూరు మండలంలో గత పదిరోజుల్లో నలుగురు గిరిజనులు కిడ్నీవ్యాధితో ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల 17న అడ్డరోడ్డు తండాకు చెందిన పగిడమ్మ, 18న జరపల దుర్గి, 26న మత్రియ తండాకు చెందిన బర్మావతు కష్ణ, 27న గ్యామా తండాకు చెందిన అజ్మీర జాముల చనిపోయారు. వరుస మరణాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

అర్జీదారులకు న్యాయం

- గ్రీవెన్స్‌లో మంత్రి ఫరూక్, నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వచ్చిన అర్జీదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మైనార్టీశాఖ మంత్రి ఎన్‌ఎమ్‌డి ఫరూఖ్, టిడిపి నేతలు పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్ కార్యక్రమం జరిగింది. ప్రజల వినతులను ఫరూక్‌తో పాటు ఎమ్మెల్సీ అశోక్‌బాబు, టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండి రాకేష్, స్వామిదాసు స్వీకరించారు. ఈ వినతులపై సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. సమగ్రశిక్షా ప్రాజెక్టులో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఎపి సమగ్రశిక్షా కాంట్రాక్టు, అండ్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కోరారు. గత ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన నిర్ణయాలతో తాము తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. జిల్లా, మండల విద్యాశాఖ కార్యాలయాల్లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కో-ఆర్డినేటర్స్, మండల స్థాయి అకౌంటెంట్లు, క్లస్టర్ రీసోర్స్ మొబైల్ టీచర్లకు వేతనాలు పెంచలేదని తెలిపారు.

మరోసారి భూ పోరాటాలకు సిద్ధం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో భూ అక్రమాలు బాగా పెరిగిన నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన మరోమారు భూ పోరాటాలు ప్రారంభిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యాన బుధవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. 'దున్నేవాడికే భూమి' నినాదం కమ్యూనిస్టు పార్టీదే అన్నారు. నేడు భూమి ధరలు భగ్గుమని మండుతున్నాయని తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తరువాత భూములకు ధరలు పెరిగినందున భూ అక్రమాలు పెరిగాయని అన్నారు. ఎక్కడికక్కడ అధికారంలో ఉన్నవారు, ఇతరత్రా పలుకుబడి ఉన్నవారు ఇదే పనిమీద ఉండి అక్రమ లావాదేవీలు చేస్తున్నారని విమర్శించారు. 22ఎ పేరుతో కడప జిల్లాలో భూములు ఫ్రీ హోల్డ్ పెట్టారని, అవన్నీ అగ్రకులం చేతుల్లోకి వెళ్లిపోయాయని తెలిపారు. ఈ అక్రమాలకు పాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల్లో టిడిపి హామీ మేరకు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం కేటాయించాలన్నారు. పేదల స్వాధీనంలో ఉన్న భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రతి పేదవానికి న్యాయం జరిగే వరకూ కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందని వివరించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడారు. సదస్సులో వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాధితుల నుండి అర్జీలు తీసుకున్నారు. వాటిని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఇస్తామని తెలిపారు. అనంతరం సిఎం దృష్టికి తీసుకెళతామని వివరించారు. ఈ సదస్సులో సిపిఐ నాయకులు ఈశ్వరయ్య, కోటేశ్వరరావు, జల్లి విల్సన్, ఓబులేసు, హరినాథరెడ్డి, రావులపల్లి రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ కృషి వల్లే పోలవరానికి నిధులు

- మాజీ జలవనరుల శాఖ మంత్రి అంబటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్లు విడుదల చేయడం వెనుక మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి ఎంతో ఉందని మాజీ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. గుంటూరులోని తన నివాసంలో ఆయన బుధవారం రాత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలవరానికి నిధులు రావడం వెనుక చంద్రబాబు ప్రయత్నం ఏమాత్రమూ లేదన్నారు. ఎన్నికలకు ముందే ఈ నిధుల విడుదలకు కేంద్రం అంగీకారం తెలిపిందని, అయితే రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎన్నికల ముందు కేంద్ర క్యాబినెట్ సమావేశంలోకి ఈ అంశం రాకుండా టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అడ్డుకున్నారని విమర్శించారు. జగన్ హయంలోనే పోలవరం పనులు వేగంగా జరిగాయని, ఇప్పుడు మొదటి దశ పనుల పూర్తికి కేంద్రం రూ.12,157 కోట్లు ఇవ్వడానికి ఆనాటి జగన్ కృషే కారణమని చెప్పారు. నిబంధనల ప్రకారం నాణ్యతగా చేపట్టాల్సిన పనులన్నీ ఒకేసారి చేపట్టి మొత్తం ప్రాజెక్టు విధ్వంసానికి చంద్రబాబు కారకుడని ఆరోపించారు. 2018లో వచ్చిన వరదలతోనే డయాఫ్రం వాల్ దెబ్బతిందని తెలిపారు. డయాఫ్రం వాల్, కాఫర్ డ్యామ్, స్పిల్ వే అన్ని ఒకేసారి చేపట్టడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. చంద్రబాబు హయంలో ఎంత పని జరిగిందో అంతకంటే ఎక్కువగా నష్టం కూడా జరిగిందని విమర్శించారు.

నాగార్జున సాగర్ 16 గేట్లు ఎత్తివేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నాగార్జునసాగర్ జలాశయానికి ఎగువ నుంచి నీటి ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి సాగర్‌కు వరద వస్తుండడంతో బుధవారం అధికారులు డ్యామ్ 16 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం జలాశయానికి 1,78,983 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో ఉంది. నీటి మట్టం కూడా పూర్తి స్థాయిలో 312 అడుగులుగా ఉంది. సాగర్ నుంచి నీరు విడుదల చేసిన నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేశారు.

భవిష్యత్తు ఉద్యమాలకు ప్రణాళిక

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు
- నేడు, రేపు ప్రకాశంలో విస్తృత సమావేశాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా ఒంగోలులో ఈ నెల 29, 30 తేదీల్లో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల్లో భవిష్యత్ ఉద్యమాలకు ప్రణాళిక రూపొందిస్తామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఒంగోలులోని కాపు కల్యాణ మండపంలో జరిగే ఈ సభలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 200 మందికిపైగా ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.విజయరాఘవన్, బి.వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. సమావేశాల్లో భూమి, ఉపాధి, కనీస వేతనాలు, సామాజిక న్యాయం, మహిళా సమానత్వం లాంటి అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 24 ఏళ్ల తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి సభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కళాశాలలోనే చికిత్స పొందుతున్న విద్యార్థినులు



ట్రిపుల్ ఐటిలో తనిఖీలు చేస్తున్న డిఎంహెచ్‌ఒ

నూజివీడు ట్రిపుల్ ఐటిలో జ్వరాల విజృంభణ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్, అమరావతి బ్యూరో

ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటి ఆవరణంలో జ్వరాలు విజృంభించాయి. జ్వరంతోపాటు వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పితో బాధపడుతూ కళాశాల ఆవరణలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం ఒక్కరోజే 149 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారు. గడిచిన నాలుగు రోజులుగా సుమారు 800 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో ట్రిపుల్ ఐటి పరిపాలనా అధికారి స్పందించి పరిస్థితి అదుపులోనే ఉందని, దీనిపై ఒక కమిటీ వేశామని ప్రకటించారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాల మేరకు డిఎంహెచ్‌ఒ శర్మిష్ట ట్రిపుల్ ఐటిని పరిశీలించారు. కళాశాలలో విద్యార్థులు, వైద్య సిబ్బంది, కళాశాల సిబ్బంది నుండి వివరాలు సేకరించారు. మెస్‌లోని వంట గదులు, వంట పాత్రలు, భోజన పదార్థాలతోపాటు భోజనాలు వడ్డించే ప్లేట్లు, తాగునీటిని పరిశీలించారు. తాగునీరు, ఆహార పదార్థాల శాంపిల్స్‌ను సేకరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ తాగునీరు, కలుషిత ఆహారంతోనే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. డెంగీ, మలేరియా, విషయంలో అప్రమత్తంగానే ఉన్నామన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, పూర్తిస్థాయి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

విద్యార్థులకు మెరుగైన చికిత్స : మంత్రులు లోకేష్, పార్థసారధి

నూజివీడు ట్రిపుల్ ఐటిలో అనారోగ్యానికి గురైన విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి వేర్వేరుగా ఆదేశాలు జారీ చేశారు. మూడు రోజులుగా విద్యార్థులు పెద్దయెత్తున అనారోగ్యానికి గురయ్యారన్న వార్త తనను ఆందోళనకు గురిచేసిందని లోకేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి సమగ్ర విచారణ నివేదిక అందించాలని పార్థసారధి మరో ప్రకటనలో ఆదేశించారు. కళాశాల అధికారులతో మాట్లాడి అనారోగ్యానికి గల కారణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ అవసరమైన వైద్య పరీక్షలు చేయించాలని, అనారోగ్యానికి గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు.

ఇచ్ఛాపురంలో స్వల్ప భూప్రకంపనలు

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో స్వల్ప భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. బుధవారం వేకువజామున 3.42 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపిస్తూ పెద్ద శబ్దాలు రావడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. భయాందోళనలకు గురైన కొందరు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించిన తర్వాత పరిస్థితి యథాస్థితికి రావడంతో ఊపిరిపీల్చుకున్నారు. రెండేళ్ల కిందట ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లో పలుమార్లు స్వల్ప భూప్రకంపనలు వచ్చాయి.

ఫారం విన్ 14
(రూల్ 20 పరిశీలించండి)
అమరావతి వద్ద ది నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
స్పిన్ కాట్ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
(కంపెనీల చట్టం, 1956 పరిధిలోని ఇన్‌కార్పొరేటెడ్ కంపెనీ)
కంపెనీ పిటీషన్ నం.163/ 272/ 2019
సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ద్వారా యూనియన్ ఆఫ్ ఇండియా .... పిటీషనర్

వైండింగ్ అప్ ఆర్డర్ ప్రకటన

తేది 21 ఆగస్టు, 2024 నాటి (ఆర్డర్ స్వీకరణ తేది 23 ఆగస్టు, 2024) పై విషయంలో గౌరవ ట్రిబ్యునల్, అమరావతి చేత ఇచ్చిన ఆదేశం ద్వారా, కంపెనీల చట్టం, 2013 యొక్క నియమాల క్రింద పై పేరుగల కంపెనీ వౌండ్ అప్‌కు ఈ ఆదేశం ఇవ్వబడినది.

పిటీషనర్ తరపున ప్రతినిధి
బొందలపాటి శ్రీనివాస రావు
ప్రొవిజనల్ లిక్విడేటర్
ఐబిబిఐ రిజియన్ నం.: ఐబిబిఐ/ఐపిఎ-001/ఐపి-పి-01643/2019-2020/12743
చిరునామా: ఇ.నం.10-2-289/50, ఫ్లాట్ నం.301, చక్కిలం, ఎస్ఎస్ఆర్ ఎస్టేట్స్, శాంతినగర్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్, తెలంగాణ-500028.
మొబైల్: 9989194249
తేది: 28.08.2024
ఇ-మెయిల్: spincot1@gmail.com

నాలుగు గేట్ల ద్వారా దిగువకు విడుదలవుతున్న వరద నీరు

శ్రీశైలానికి మళ్లీ వరద

- నాలుగు గేట్ల ద్వారా నీరు విడుదల
- పూర్తిస్థాయికి చేరిన నీటి మట్టం

ప్రజాశక్తి- శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీటి ప్రవాహం చేరుతుండడంతో బుధవారం ఉదయం పది గంటలకు మూడు గేట్లను పది అడుగుల మేర ఎత్తి 84,087 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. సాయంత్రం ఆరు గంటలకు ఎగువ జూరాల నుంచి 3,10,585 క్యూసెక్కులు, తుంగభద్ర నుంచి 1368 క్యూసెక్కులతో కలిపి 3,11,953 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అదే సమయానికి జలాశయ నీటి మట్టం (885) పూర్తిస్థాయికి చేరింది. నీటి నిలువ సామర్థ్యం 215.8070కు చేరింది. ఆరు గంటలకు మరో గేట్ ఎత్తి మొత్తం నాలుగు గేట్ల ద్వారా 1,12,300 క్యూసెక్కులను దిగువ సాగర్‌కు విడుదల చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 30,000, హంద్రీ -నీవా సృజల స్రవంతికి 1545, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ 2,400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

30న నరసరావుపేటలో రాష్ట్రస్థాయి వనమహోత్సవం

- చంద్రబాబు, పవన్ కల్యాణ్ హాజరు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వనం, మనం కార్యక్రమంలో భాగంగా ఈనెల 30న రాష్ట్ర స్థాయి వనమహోత్సవ కార్యక్రమానికి సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నరసరావుపేట రానున్నారు. నరసరావుపేటలోని జెఎన్‌టియు కళాశాలలో వారు మొక్కలు నాటనున్నారు. నగర వనాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగా వనం, మనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వీరిద్దరు కలిసి తొలిసారిగా పల్నాడు జిల్లాకు వస్తుండటంతో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి కె. శ్రీనివాసరావు బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు.

ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోండి

- అనంత ఎస్‌పిని కోరిన తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సాగుతున్న అక్రమ ఇసుక దందాపై చర్యలు తీసుకోవాలని తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం అనంతపురం ఎస్‌పి జగదీశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇదే అంశంపై జోరు వానలోనూ తాడిపత్రిలో పోలీసు స్టేషన్ ఎదుట అస్మిత్‌రెడ్డి మంగవారం ధర్నా నిర్వహించారు. తాడిపత్రి నియోజకవర్గం పరిధిలో కొంత మంది అక్రమ ఇసుక దందా సాగిస్తున్నారని సమాచారం ఇచ్చినా సిఐ చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఇసుక అక్రమ వ్యాపారంపై ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి తాము పోరాటం సాగిస్తున్నామని గుర్తు చేశారు. గ్రీన్ ట్రిబ్యూనల్‌ను ఆశ్రయించామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకునే వరకు పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. ఎస్‌పికి వినతి పత్రం అందజేసిన తరువాత జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌నూ మర్యాద పూర్వకంగా కలిశారు.

గ్లోబల్ ఫార్మా లీడర్‌గా భారత్

- మంత్రి జితిన్ ప్రసాద

న్యూఢిల్లీ : భారత్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ గమ్యస్థానంగా, గ్లోబల్ ఫార్మా లీడర్‌గా ఎదుగుతోందని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద పేర్కొన్నారు. గ్రేటర్ నోయిడాలో ఏర్పాటు చేసిన ఫార్మా అండ్ హెల్త్‌కేర్ ఎగ్జిబిషన్ ఐపెక్స్ 2024 అంతర్జాతీయ ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఇక్కడ 400 పైగా భారత ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. ఔషధ రంగం భారత జిడిపికి గణనీయమైన మద్దతును అందిస్తుందని జితిన్ పేర్కొన్నారు. 2023-24 ఫార్మా ఎగుమతుల్లో 9 శాతం వృద్ధి చోటు చేసుకుందన్నారు.

చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు

- మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న లోకేష్

చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అధికారులపై చర్యలు తప్పవనివిద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి లోకేష్ అన్నారు. ఆరోగ్యశ్రీని కేంద్ర చేపడుతున్న వైద్య కార్యక్రమాలతో అనుసంధానం చేసి మరింత బలోపేతం చేస్తామని అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఉత్తర వీధి ముఖద్వారాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ... గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా వైసిపి నేతలు వ్యవహరిస్తున్నారని, వారంతా రెడ్‌బుక్‌లో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అందరికీ మాట్లాడే స్వేచ్ఛ లభించిందని, మీడియాకు, ప్రజాప్రతినిధులకు, పులివెందుల ఎమ్మెల్యేకు కూడా స్వేచ్ఛ వచ్చిందని తెలిపారు. ఇసుక విధానాన్ని ఇంకా మెరుగు పర్చాలని, ఈ అంశంపై ముఖ్యమంత్రి సమీక్షించారన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని చెప్పారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు గతంలో ఆరుగురు, ఏడుగురి వద్దకు వెళ్లి అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని, ప్రస్తుతం సింగిల్ విండో విధానాన్ని పునరుద్ధరిస్తామని తెలిపారు. మంగళగిరిలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ల విస్తరణపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని తదుపరి చర్యలు చేపడతామని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విజిబుల్, ఇన్ విజిబుల్ పోలీసింగ్ వ్యవస్థను పటిష్టం చేస్తామన్నారు. ఎయిమ్స్ అభివృద్ధి, రోజువారీ అవసరాలకు నీటి సరఫరా చేస్తామన్నారు. మంగళగిరిలో దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చామని, దానికి కట్టుబడి ఉన్నామన్నారు.

ఎస్‌బిఐ చైర్మన్‌గా శ్రీనివాసులు శెట్టికి బాధ్యతలు

- తెలుగు వ్యక్తికి దిగ్గజ బ్యాంక్ పగ్గాలు

న్యూఢిల్లీ : దిగ్గజ విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) చైర్మన్‌గా చల్లా శ్రీనివాసులు శెట్టి బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయాన్ని ఆ బ్యాంక్ మంగళవారం రెగ్యూలేటరీ సంస్థలకు తెలిపింది. ఇప్పటి వరకు చైర్మన్‌గా ఉన్న దినేష్ ఖారా పదవీ విరమణ పొందారు. ఖరా 2020 అక్టోబర్‌లో నియమితులు కాగా.. ఆయన పదవీకాలం 2024 ఆగస్టు 28తో ముగిసింది. కాగా.. 59 ఏళ్ల శెట్టి ఇంతక్రితం అత్యంత సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయన పలు కేంద్ర ప్రభుత్వ కమిటీల్లో పని చేశారు. ఇప్పటి వరకు బ్యాంక్ రిటైల్ అండ్ డిజిటల్ బ్యాంకింగ్ పోర్టుపోలియో బాధ్యతలను చూశారు.

దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థగా ఉన్న ఎస్‌బిఐ చీఫ్ బాధ్యతలు తొలిసారి ఓ తెలుగు వ్యక్తికి దక్కడం విశేషం. ప్రభుత్వ రంగ సంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ల నియామాక సంస్థ అయినా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూషన్ బ్యూరో (ఎఫ్ఎస్‌ఐబి) ఎస్‌బిఐ తదుపరి చైర్మన్‌గా శ్రీనివాసులు శెట్టిని ఎంపిక చేస్తూ ఇటీవల సిఫార్సు చేయగ.. కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

శ్రీనివాసులు శెట్టి 1988లో ప్రొబిషనరీ ఆఫీసర్‌గా ఎస్‌బిఐలో తన కేరీర్‌ను ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ.. 2020లో ఎస్‌బిఐ బోర్డులో ఎండిగా చేరారు. చైర్మన్ హోదాకు ముందూ ఆయన ఎస్‌బిఐ అంతర్జాతీయ బ్యాంకింగ్, గ్లోబల్ మార్కెట్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి నాయకత్వం వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించిన శ్రీనివాసులు శెట్టి అగ్రికల్చర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన ఆయన 1988లో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా ఎస్‌బిఐలో తన కేరీర్‌ను ప్రారంభించి.. అంచెలంచెలుగా ఎదిగారు. 36 ఏళ్లు పైగా సాగిన కెరీర్‌లో కార్పొరేట్ క్రెడిట్, రిటైల్, డిజిటల్, ఇంటర్నేషనల్ బ్యాంకింగ్, అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్‌లలోని బ్యాంకింగ్‌లో విశేష అనుభవం కలిగి ఉన్నారు. న్యూయార్క్‌లోని విభాగానికి వైస్ ప్రెసిడెంట్ వంటి కీలక బాధ్యతలను నిర్వహించారు.

రిలయన్స్ - డిస్నీ డీల్‌కు సిసిఐ ఆమోదం

న్యూఢిల్లీ : రిలయన్స్ ఇండస్ట్రీస్, వాల్ట్ డిస్నీ ఇండియా మధ్య కుదిరిన మీడియా వ్యాపార విలీనానికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆమోదం తెలిపింది. ఈ సంస్థల విలీనం వల్ల ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో పోటీపరంగా ఇబ్బందులు తలెత్తొచ్చని సిసిఐ ఆందోళన వ్యక్తం చేసినట్లు రిపోర్టులు వచ్చిన కొద్ది రోజులకే ఆమోదం లభించడం గమనార్హం. స్వల్ప మార్పులతో ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపినట్లు సిసిఐ ఎక్స్‌లో వెల్లడించింది. "రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, వయాకామ్ మీడియా, డిజిటల్ 18 మీడియా లిమిటెడ్, స్టార్ ఇండియా, స్టార్ టెలివిజన్ ప్రొడక్షన్స్ వంటి సంస్థలకు సంబంధిత ప్రతిపాదిత విలీన ప్రక్రియ స్వచ్ఛంద సవరణకు లోబడి ఆమోదం పొందింది." అని సిసిఐ తెలిపింది.

గత ఆరు నెలల క్రితం రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన వయాకామ్, వాల్ట్ డిస్నీ కంపెనీకి చెందిన స్టార్ ఇండియాల మధ్య రూ.71వేల కోట్ల (దాదాపు 8.5 బిలియన్ డాలర్లు) ఒప్పందం జరిగింది. విలీన అనంతర సంస్థలో రిలయన్స్‌కు 63.16 శాతం వాటా, వాల్ట్ డిస్నీకి 36.84 శాతం ఉండనుంది.



అందుబాటులోకి పోకో పాడ్ 5జి

న్యూఢిల్లీ : ప్రముఖ ఫోన్ల ఉత్పత్తుల కంపెనీ పోకో కొత్తగా ఆవిష్కరించిన పోకో ప్యాడ్ 5జి అమ్మకాలను బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రారంభించినట్లు తెలిపింది. దీంతో పోకో ఇండియా టాబ్లెట్ మార్కెట్‌లోకి అడుగుపెట్టినట్లయ్యిందని పేర్కొంది. అత్యాధునిక సాంకేతికత, సాటిలేని విలువతో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. 8జిబి ర్యామ్, 128జిబి స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.19,999గా, 8జిబి, 256జిబి ధరను రూ.21,999గా నిర్ణయించింది.

వంట నూనెలపై దిగుమతి సుంకం పెంపు..!

- నీతి అయోగ్ ప్రతిపాదన

న్యూఢిల్లీ : వంట నూనెల దిగుమతులపై సుంకాన్ని పెంచాలని నీతి ఆయోగ్ సూచించింది. భారత్‌లో వంట నూనెల చమురు ఉత్పత్తిని పెంచడానికి రైతులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటుగా ఆయోగ్ క్లస్టర్ ఆధారిత సీడ్ హబ్ విధానం, బయో ఫోర్టిఫైడ్ నూనెగింజల రకాలను ప్రోత్సహించడం, కొత్త టెక్నాలజీల స్వీకరణ, ప్రాసెసింగ్, రిఫైనింగ్ ద్వారా విలువ జోడింపు వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించాలని కేంద్రానికి సూచించింది. దేశంలో నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి బహుముఖ వ్యూహం చేపట్టాలని తెలిపింది. భారత్ అహార చమురు కోసం 55-60 శాతం దిగుమతులపై ఆధారపడుతుంది. గత దశాబ్దంలో తలసరి ఎడిబుల్ ఆయిల్ వినియోగం అనూహ్యంగా పెరిగి, సంవత్సరానికి 19.7 కిలోగ్రాములకు చేరుకుంది. ఈ పెరుగుదల దేశీయ ఉత్పత్తిని అధిగమించిందని ఆందోళన వ్యక్తం చేసింది. 2022-23లో నూనెల దిగుమతి పరిమాణం 67 శాతం పెరిగి 16.5 మెట్రిక్ టన్నులకు చేరుకుంది.

ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన
ఎం. హరనాధ బాబు, బ్యాంక్రప్ట్ విషయంలో
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఎం. హరనాధ బాబు మధ్య విషయంలో ఐబిసి, 2016 యొక్క సెక్షన్ 123 క్రింద సిపి(ఐబి) నం.227/123/హెచ్‌డిబి/2023లో గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్-1 చేత జారీచేసిన ఆదేశం)
ఇందుమూలంగా యావద్మందికి ప్రకటన ఇవ్వడమేమనగా, శ్రీ ఎం. హరనాధ బాబు (బ్యాంక్రప్ట్) యొక్క ఆస్తులును ఇ-ప్లాట్‌ఫారం https://bankeauctions.com ద్వారా ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ డెటర్స్ వ్యక్తిగత హామీదారుల కొరకు బ్యాంక్రప్టసీ ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 27 క్రింద షెడ్యూలు-2 యొక్క పార్ట్ ఎ యొక్క నియమాలలో విక్రయించు ప్రతిపాదన.
బిడ్డింగ్‌ను ఆన్‌లైన్ ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా. https://bankeauctions.com.వద్ద చేపట్టబడుతుంది.

క్ర.సం.	వివరాలు	వివరాలు
1	బిడ్ పత్రాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	12-09-2024 up to 5.00 p.m.
2	అర్హతగల బిడ్డర్ల డిక్లరేషన్	13-09-2024
3	సైటు పరిశీలన/ సైటు దర్శనం తేది	14-09-2024 to 20-09-2024 between 10.00 a.m. to 5.00 p.m.
4	ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	21-09-2024 before 5.00 p.m.
5	ఇ-వేలం తేది	23-09-2024
6	బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా& ఇమెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఇడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, Email: irppgchadalavada@gmail.com Mob No: 9848271555

ఇ-వేలం క్రింద ఆస్తుల వివరాలు:

ఆస్తుల వివరణ	రిజర్వు ధర (రూ)	ధరావత్తు (రూ)	బిడ్ పెంపుదల విలువ(రూ)	వేలం తేదీ& సమయం
ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. వద్ద ఎలక్షన్ డివిజన్ నం.46, అల్లూరి సీతారామ రాజు వీధి వద్ద విస్తీర్ణం 216.80చ.గ.లుగల సర్వే నం.164 & 164/1, డోర్ నం. 5-356, అసెస్మెంట్ నం.2330తో ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్& మొదటి అంతస్తు నివాసిత భవనము.	82,57,500	8,25,750	1,00,000	23.09.2024 ఉ॥ 11.00గం.ల నుండి మ॥ 12.00గం.లు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

గమనికలు: 1. ఏదేని హామీ ఆఫర్‌చేయకుండా అమ్మకం నిర్వహించబడుతుంది.
2. అమ్మకం అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే" మరియు రీకోర్స్ లేకుండా నిర్వహించబడుతుంది.
3. **మెసర్స్ చడలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ విషయంలో** పై ఆస్తుల ఒరిజినల్ పత్రాలు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కస్టడీలో ఉన్నవి.
4. బ్యాంక్రప్ట్ యొక్క ఆస్తులకు సంబంధించిన పూర్తి సమాచారం మరియు వివరాలు, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్‌ఫారం, ప్రకటన మరియు అండర్‌టేకింగ్, ఆన్‌లైన్ వేలం యొక్క సాధారణ షరతులు 'ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం'లో అందుబాటులో ఉంటాయి. https://www.bankeauctions.com.వద్ద (మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) వద్ద అందుబాటులోని ఏవైతే 'ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం'తోపాటు అమ్మకపు ప్రకటను చదువగలరు లేదా సంప్రదించంవడి: శ్రీ ధరణి కృష్ణ 9948182222, మెయిల్: telangana@c1india.com. ఇమెయిల్: irppgchadalavada@gmail.com..చేయండి.
5. ఆసక్తిగల బిడ్డరుదారులు సిఫారుసుచేసినట్లు 'ఇ వేలం ప్రక్రియ సమాచార పత్రం'తోపాటు సంబంధిత నియమాలు& షరతులకు సరాసరిగా మరియు తప్పనిగా చదివిన తరువాతనే పాల్గొనగలరు.
6. అమ్మకంకు సంబంధించి బ్యాంక్రప్టసీ ట్రస్టీ లేదా బ్యాంక్రప్ట్ యొక్క భాగం పై ఏదేని రకమైన బిడ్డింగ్ ఆబ్లిగేషన్స్ చేయకుండా ఆసక్తిగల బిడ్డరుదారులను కోరబడుచున్నది. ఇ-వేలంను ఏ కారణంచూపకుండానే ఏదేని లేదా అన్ని ఆఫర్లను తిరస్కరించు లేదా ఆహ్వానించు లేదా నిలిపివేయు/వాయిదావేయు/రద్దుచేయు లేదా ఏదేని స్థితిలో వేలం ప్రక్రియ నుండి ఉపసహంరించు అధికారాలు కలిగియుంటారు.
7. అమ్మకం అనునది ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 యొక్క నియమాలు మరియు దాని క్రింద రూపొందించిచ రెగ్యులేషన్స్ ప్రాతిపదిక ఉంటుంది.
8. ఏవేని సందేహాల విషయంలో, దయచేసి క్రింది సంతకందారున్ని సంప్రదించగలరు.

మలిగి మధుసూధరన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది: 29.08.2024
ప్రదేశం: హైదరాబాద్
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024

ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన
శ్రీ సిహెచ్. వరలక్ష్మి, బ్యాంక్రప్ట్ విషయంలో
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు సిహెచ్. వరలక్ష్మి మధ్య విషయంలో ఐబిసి, 2016 యొక్క సెక్షన్ 121 క్రింద సిపి(ఐబి) నం.111/121/హెచ్‌డిబి/2023లో గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్-1 చేత జారీచేసిన ఆదేశం)
ఇందుమూలంగా యావద్మందికి ప్రకటన ఇవ్వడమేమనగా, శ్రీ సిహెచ్. వరలక్ష్మి (బ్యాంక్రప్ట్) యొక్క ఆస్తులును ఇ-ప్లాట్‌ఫారం https://bankeauctions.com ద్వారా ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ డెటర్స్ వ్యక్తిగత హామీదారుల కొరకు బ్యాంక్రప్టసీ ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 27 క్రింద షెడ్యూలు-2 యొక్క పార్ట్ ఎ యొక్క నియమాలలో విక్రయించు ప్రతిపాదన.
బిడ్డింగ్‌ను ఆన్‌లైన్ ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారాhttps://bankeauctions.comవద్ద చేపట్టబడుతుంది.

క్ర.సం.	వివరాలు	వివరాలు
1	బిడ్ పత్రాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	12-09-2024 up to 5.00 p.m.
2	అర్హతగల బిడ్డర్ల డిక్లరేషన్	13-09-2024
3	సైటు పరిశీలన/ సైటు దర్శనం తేది	14-09-2024 to 20-09-2024 between 10.00 a.m. to 5.00 p.m.
4	ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	21-09-2024 before 5.00 p.m.
5	ఇ-వేలం తేది	23-09-2024
6	బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా& ఇమెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఇడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, Email: irppgchadalavada@gmail.com Mob No: 9848271555

ఇ-వేలం క్రింద ఆస్తుల వివరాలు:

ఆస్తుల వివరణ	రిజర్వు ధర (రూ)	ధరావత్తు (రూ)	బిడ్ పెంపుదల విలువ(రూ)	వేలం తేది & సమయం
మంగమూరు గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. వద్ద ఆనంద్ విహార్ వెంచర్ వద్ద సర్వే నం.16 (ఎక.1.54సెంట్లు), 17 (ఎక.1.43సెంట్లు) 18 (ఎక.1.08సెంట్లు) విస్తీర్ణం ఎక.4.05సెంట్లుతో వ్యవసాయ భూమి.	2,41,48,125	24,14,813	2,00,000	23.09.2024 ఉ॥ 11.00గం.ల నుండి మ॥ 12.00గం.లు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

గమనికలు: 1. ఏదేని హామీ ఆఫర్‌చేయకుండా అమ్మకం నిర్వహించబడుతుంది.
2. అమ్మకం అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే" మరియు రీకోర్స్ లేకుండా నిర్వహించబడుతుంది.
3. **మెసర్స్ చడలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ విషయంలో** పై ఆస్తుల ఒరిజినల్ పత్రాలు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కస్టడీలో ఉన్నవి.
4. అన్‌ఐడెంటిఫైడ్ సోర్సెస్ చేత సమకూర్చిన పత్రాల ప్రకారం నోటీసు హెచ్చరికగా 8వ అదనపు జిల్లా జడ్జి, ఒంగోలు వారు సుధనగుంట నారాయణ రావు మరియు మహ్మద్ సాహుల్ హమీద్ మరియు చడలవాడ వరలక్ష్మి మధ్య ఒరిజినల్ సూట్ నం.184 ఆఫ్ 2017ను పై పేర్కొన్న ఆస్తి పై 11 ఏప్రిల్ 2018న డిక్రీ ఆర్డర్ జారీచేశారు.
5. బ్యాంక్రప్ట్ యొక్క ఆస్తులకు సంబంధించిన పూర్తి సమాచారం మరియు వివరాలు, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్‌ఫారం, ప్రకటన మరియు అండర్‌టేకింగ్, ఆన్‌లైన్ వేలం యొక్క సాధారణ షరతులు 'ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం'లో అందుబాటులో ఉంటాయి.https://bankeauctions.com వద్ద (మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) వద్ద అందుబాటులోని ఏవైతే 'ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం'తోపాటు అమ్మకపు ప్రకటను చదువగలరు లేదా సంప్రదించంవడి: శ్రీ ధరణి కృష్ణ 9948182222, మెయిల్:telangana@c1india.comor ఇమెయిల్:irppgchadalavada@gmail.com చేయండి.
6. ఆసక్తిగల బిడ్డరుదారులు సిఫారుసుచేసినట్లు 'ఇ వేలం ప్రక్రియ సమాచార పత్రం'తోపాటు సంబంధిత నియమాలు& షరతులకు సరాసరిగా మరియు తప్పనిగా చదివిన తరువాతనే పాల్గొనగలరు.
7. అమ్మకంకు సంబంధించి బ్యాంక్రప్టసీ ట్రస్టీ లేదా బ్యాంక్రప్ట్ యొక్క భాగం పై ఏదేని రకమైన బిడ్డింగ్ ఆబ్లిగేషన్స్ చేయకుండా ఆసక్తిగల బిడ్డరుదారులను కోరబడుచున్నది. ఇ-వేలంను ఏ కారణంచూపకుండానే ఏదేని లేదా అన్ని ఆఫర్లను తిరస్కరించు లేదా ఆహ్వానించు లేదా నిలిపివేయు/వాయిదావేయు/రద్దుచేయు లేదా ఏదేని స్థితిలో వేలం ప్రక్రియ నుండి ఉపసహంరించు అధికారాలు కలిగియుంటారు.
8. అమ్మకం అనునది ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 యొక్క నియమాలు మరియు దాని క్రింద రూపొందించిచ రెగ్యులేషన్స్ ప్రాతిపదిక ఉంటుంది.
9. ఏవేని సందేహాల విషయంలో, దయచేసి క్రింది సంతకందారున్ని సంప్రదించగలరు.

మలిగి మధుసూధరన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది: 29.08.2024
ప్రదేశం: హైదరాబాద్
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024

ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన
శ్రీ సిహెచ్. ఎడ్డెయ్య, బ్యాంక్రప్ట్ విషయంలో
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు సిహెచ్. ఎడ్డయ్య మధ్య విషయంలో ఐబిసి, 2016 యొక్క సెక్షన్ 123 క్రింద సిపి(ఐబి) నం. 225/123/హెచ్‌డిబి/2023లో గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్-1 చేత జారీచేసిన ఆదేశం)
ఇందుమూలంగా యావద్మందికి ప్రకటన ఇవ్వడమేమనగా, శ్రీ సిహెచ్. ఎడ్డయ్య (బ్యాంక్రప్ట్) యొక్క ఆస్తులును ఇ-ప్లాట్‌ఫారం https://bankeauctions.com ద్వారా ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ డెటర్స్ వ్యక్తిగత హామీదారుల కొరకు బ్యాంక్రప్టసీ ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 27 క్రింద షెడ్యూలు-2 యొక్క పార్ట్ ఎ యొక్క నియమాలలో విక్రయించు ప్రతిపాదన. బిడ్డింగ్‌ను ఆన్‌లైన్ ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా https://bankeauctions.com వద్ద చేపట్టబడుతుంది.

క్ర.సం.	వివరాలు	వివరాలు
1	బిడ్ పత్రాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	12-09-2024 up to 5.00 p.m.
2	అర్హతగల బిడ్డర్ల డిక్లరేషన్	13-09-2024
3	సైటు పరిశీలన/ సైటు దర్శనం తేది	14-09-2024 to 20-09-2024 between 10.00 a.m. to 5.00 p.m.
4	ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	21-09-2024 before 5.00 p.m.
5	ఇ-వేలం తేది	23-09-2024
6	బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా & ఇమెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఇడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 Email: irppgchadalavada@gmail.com Mob No: 9848271555

ఇ-వేలం క్రింద ఆస్తుల వివరాలు :

ఆస్తుల వివరణ	రిజర్వు ధర (రూ)	ధరావత్తు (రూ)	బిడ్ పెంపుదల విలువ (రూ)	వేలం తేది & సమయం
ఆస్తి నం. 1 : సమ్మర్ స్టోరేజి ట్యాంక్, బై-పాస్ రోడ్, చెరువకొమ్ము పాలెం గ్రామం, ప్రకాశం జిల్లా (ఆం.ప్ర) వద్ద సర్వే నం. 43/2, సర్వే నం. 43/3, 49/1, 4912, ప్లాట్ నం. 55,56,57 వద్ద 2075.20 చ.గ.ల ల్యాండ్.	26,56,000	2,65,600	50,000	23.09.2024 ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.లు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
ఆస్తి నం. 2 : మంగమూరు గ్రామం, ఎస్ఎన్ పాడు మండలం, ప్రకాశం జిల్లా (ఆం.ప్ర) వద్దగల సర్వే నం. 254, బ్లాక్ నం. 2తో 448 చ.గ.ల విస్తీర్ణంతో నివాసిత భవనము నం. 2-163.	35,97,000	3,59,700	50,000	23.09.2024 మ॥ 12.00 గం.ల నుండి మ॥ 01.00 గం.లు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
ఆస్తి నం. 3 : మంగమూరు గ్రామం, ఎస్.ఎన్. పాడు మండలం, ప్రకాశం జిల్లా (ఆం.ప్ర) వద్దగల ఎక. 4.95 సెంట్ల విస్తీర్ణపు వ్యవసాయ భూమి.	2,95,14,750	29,51,475	2,00,000	23.09.2024 మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.లు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

గమనికలు : 1. ఏదేని హామీ ఆఫర్‌చేయకుండా అమ్మకం నిర్వహించబడుతుంది.
2. అమ్మకం అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే" మరియు రీకోర్స్ లేకుండా నిర్వహించబడుతుంది.
3. **మెసర్స్ చడలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ విషయంలో** పై ఆస్తుల ఒరిజినల్ పత్రాలు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కస్టడీలో ఉన్నవి.
4. అన్‌ఐడెంటిఫైడ్ సోర్సెస్ చేత సమకూర్చిన పత్రాల ప్రకారం నోటీసు హెచ్చరికగా 8వ అదనపు జిల్లా జడ్జి, ఒంగోలు వారు సుధనగుంట నారాయణ రావు మరియు మహ్మద్ సాహుల్ హమీద్ మరియు చడలవాడ ఎడ్డయ్య మధ్య ఒరిజినల్ సూట్ నం.183 ఆఫ్ 2017ను పై పేర్కొన్న ఆస్తి నం.3 పై 11 ఏప్రిల్ 2018న డిక్రీ ఆర్డర్ జారీచేశారు.
5. బ్యాంక్రప్ట్ యొక్క ఆస్తులకు సంబంధించిన పూర్తి సమాచారం మరియు వివరాలు, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్‌ఫారం, ప్రకటన మరియు అండర్‌టేకింగ్, ఆన్‌లైన్ వేలం యొక్క సాధారణ షరతులు 'ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం'లో అందుబాటులో ఉంటాయి. https://www.bankeauctions.com వద్ద (మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) వద్ద అందుబాటులోని ఏవైతే 'ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం'తోపాటు అమ్మకపు ప్రకటను చదువగలరు లేదా సంప్రదించంవడి : శ్రీ ధరణి కృష్ణ 9948182222, మెయిల్ : telangana@c1india.com ఇమెయిల్ : irppgchadalavada@gmail.com చేయండి.
6. ఆసక్తిగల బిడ్డరుదారులు సిఫారుసుచేసినట్లు 'ఇ వేలం ప్రక్రియ సమాచార పత్రం'తోపాటు సంబంధిత నియమాలు& షరతులకు సరాసరిగా మరియు తప్పనిగా చదివిన తరువాతనే పాల్గొనగలరు.
7. అమ్మకంకు సంబంధించి బ్యాంక్రప్టసీ ట్రస్టీ లేదా బ్యాంక్రప్ట్ యొక్క భాగం పై ఏదేని రకమైన బిడ్డింగ్ ఆబ్లిగేషన్స్ చేయకుండా ఆసక్తిగల బిడ్డరుదారులను కోరబడుచున్నది. ఇ-వేలంను ఏ కారణంచూపకుండానే ఏదేని లేదా అన్ని ఆఫర్లను తిరస్కరించు లేదా ఆహ్వానించు లేదా నిలిపివేయు/వాయిదావేయు/రద్దుచేయు లేదా ఏదేని స్థితిలో వేలం ప్రక్రియ నుండి ఉపసహంరించు అధికారాలు కలిగియుంటారు.
8. అమ్మకం అనునది ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 యొక్క నియమాలు మరియు దాని క్రింద రూపొందించిచ రెగ్యులేషన్స్ ప్రాతిపదిక ఉంటుంది.
9. ఏవేని సందేహాల విషయంలో, దయచేసి క్రింది సంతకందారున్ని సంప్రదించగలరు.

మలిగి మధుసూధరన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది : 29.08.2024
ప్రదేశం : హైదరాబాద్
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024

సంపాదకీయం

పాలనలో పారదర్శకత

ప్రభుత్వ ఉత్తర్వు (జిఓ)ల సమాచారాన్ని ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా గవర్నమెంట్ ఆర్డర్స్ ఇష్యూ రిజిస్టర్ (జిఓఐఆర్) వెబ్ పోర్టల్‌ను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆహ్వానించదగినది. ఈ నిర్ణయంతో కీలకమైన ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలు ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం కలుగుతుంది. జిఓఐఆర్ పోర్టల్ కొత్తదేం కాదు. ఈ వెబ్ పోర్టల్ 2008లో మొట్టమొదట ప్రజానీకానికి అందుబాటులోకి వచ్చింది. అంతకు ముందు వరకు వివిధ అంశాలపై జిఓలను సంపాదించడం ఒక పెద్ద ప్రహసనంగా ఉండేది. ప్రభుత్వ ఉత్తర్వులు అమలులోకి వచ్చిన నెలల తరువాత కూడా సామాన్యులకు అవి అందుబాటులోకి వచ్చేవి కావు. జిఓఐఆర్ వెబ్‌పోర్టల్ ఆవిష్కరణతో ఆ ఇబ్బందులు కొంత మేర తప్పాయి. రాజశేఖరరెడ్డి అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాధి నేతలు కూడా దీనిని కొనసాగించారు. అయితే, జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని గత ప్రభుత్వం ఈ విధానానికి స్వస్తి పలికింది. 2021 ఆగస్టు 15 నుండి జిఓఐఆర్ వెబ్ పోర్టల్‌ను నిలిపి వేసింది. దీంతో ప్రజలతో సంబంధం ఉన్న అనేక ప్రభుత్వ నిర్ణయాలు గుట్టుచప్పుడు కాకుండా అమలులోకి రావడం ప్రారంభమైంది. దీనిపై ప్రజానీకంతో పాటు పలు తరగతుల ఉద్యోగుల్లో సైతం తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. చివరకు హైకోర్టు జోక్యం చేసుకుని ఆదేశాలిచ్చినా ఫలితం దాదాపు శూన్యమే! తాజాగా అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం జిఓఐఆర్ వెబ్‌పోర్టల్‌ను నేటి (గురువారం) నుండే ప్రజలకు అందుబాటులోకి ఉంచాలని నిర్ణయించింది.

అయితే, జిఓఐఆర్ వెబ్‌పోర్టల్ పునరుద్ధరణతోనే పాలనలో నూరు శాతం పారదర్శకత వచ్చేసినట్టు, జవాబుదారీతనానికి పెద్దపీట వేసినట్టు జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదు. నిజానికి ఇది ఆ దిశలో ఒక అడుగు మాత్రమే! గతంలో జిఓఐఆర్ పోర్టల్ ఉన్నప్పటికీ 'కాన్ఫిడెన్షియల్' జిఓలు జారీ అయ్యాయి. గత ప్రభుత్వం కొంత కాలంపాటు ఈ పోర్టల్‌లోనే ఖాళీ పేజీలను ఉంచింది. అందువల్ల పోర్టల్ పునరుద్ధరణతోనే పారదర్శకత వచ్చేసినట్లు కాదు. దానిలో అన్ని రకాల జిఓలను ఏమాత్రం దాపరికం లేకుండా ప్రభుత్వం విడుదల చేయగలగాలి. అప్పుడు కూడా పారదర్శకత వచ్చినట్టు కాదు. 'పాలనలో పారదర్శకత' అంటే మరింత విశాలమైన అర్థంతో కూడుకున్నది! పారదర్శకత సుపరిపాలన యొక్క ప్రధాన సూత్రం. పారదర్శకత అంటే కేవలం సమాచారాన్ని పంచుకోవడం మాత్రమే కాదు. మరింత 'ఓపెన్'గా వ్యవహరించడం! అంటే, తీసుకున్న నిర్ణయాలను తెలియచేయడం మాత్రమే కాదు! నిర్ణయాలు తీసుకోక ముందే చర్చించడం. నిర్ణయాలను ఎందుకు తీసుకోవాల్సి వచ్చింది? ఆ ప్రతిపాదన మీద ఎవరెవరు ఎలా స్పందించారు? భవిష్యత్ పరిణామాలేంటి అన్న అంశాలను కూడా అందుబాటులోకి ఉంచడం! కచ్చితమైన సమాచారాన్ని సకాలంలో, సంపూర్ణంగా, బాధ్యులైన వారి ద్వారా ప్రజలకు అందించడం కూడా సుపరిపాలనలో భాగమే! అప్పుడే ఆ సమాచారాన్ని పౌరసమాజం సమర్ధవంతంగా వినియోగించ గలుగుతుంది. ఒక్క జిఓ లకే కాదు. అన్ని రకాల ప్రభుత్వ నిర్ణయాలకు, కార్యక్రమాలకూ ఇది వర్తిస్తుంది.

అంతర్రాష్ట్ర సమస్యలు, కేంద్రం నుండి ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన మొదలు రాజధాని నిర్మాణం వంటి అంశాలను అఖిలపక్షంలో చర్చించి అన్ని రాజకీయ పార్టీలు, సంస్థల ఉమ్మడి అభిప్రాయాన్ని సాధించడం కూడా పారదర్శక పాలనలో భాగమే. ఈ విషయంలో కోవిడ్, వరదల వంటి వాటితో పాటు ఇటీవల వయనాడ్ విలయ్ వరకు అనేక సందర్భాల్లో కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అనుసరించిన వైఖరి ఆదర్శం. విశాఖలో భూ కబ్జాలపై గతంలో టిడిపి తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వాలు ప్రత్యేక దర్యాప్తు బృందాల్ని (సిట్) నియమించాయి కాని వాటి నివేదికలను బహిర్గతం చేయలేదు. ఇప్పటికైనా వాటిని వెల్లడించాలి. కార్మికుల ప్రాణాలు బలిగొంటున్న ప్రమాదాలు, వాటిని అరికట్టడానికి వివిధ కమిటీలు చేసిన సిఫార్సులు లోకానికి తెలియాలి. ఇలా ప్రజలకు అవసరమైన ప్రతి అంశం (దేశ భద్రతకు ముప్పు ఉంటే తప్ప) ప్రజల ముందుకు రావాలి. విస్తృతంగా చర్చ జరగాలి. అలా జరిగేట్టు చూసే బాధ్యత ప్రభుత్వానిదే! పారదర్శకతకు పట్టం, జవాబుదారీతనానికి పెద్ద పీట అప్పుడే!

మహనీయుల మాట



ఒక విషయాన్ని ఇతరులకు
సులభంగా అర్థం అయ్యేలా
వివరించలేకపోవడమంటే...
నీకే ఆ విషయం పూర్తిగా
అర్థం కానట్లు లెక్క.
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్,
ప్రసిద్ధ శాస్త్రవేత్త.

Albert Einstein

క్రీడల పట్ల పాలకుల నిర్లక్ష్యం ఇంతింత కాదయా!

సందర్భం

భారత హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ 119వ జయంతి నేడు. ఆయన గౌరవార్థం ఆగష్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం జరుపు కుంటున్నాం. ప్రపంచంలో అత్యధిక ప్రజాదరణ పొందిన అత్యున్నత క్రీడా పోటీల్లో ఒలింపిక్స్ ఒకటి. మన దేశం అధికారికంగా 1900 సంవత్సరం ఒలింపిక్స్‌లో ప్రవేశించింది. నాటి నుంచి 25 ఒలింపిక్స్‌లో పాల్గొంటే 41 పతకాలు సాధించగా ఇందులో 16 పతకాలు హర్యానా క్రీడాకారులు పొందటం మరో విశేషం. ఈ ఏడాది పారిస్‌లో జరిగిన 33వ ఒలింపిక్స్ క్రీడా పోటీల్లో మనం 6 పతకాలతో 71వ స్థానంలో నిలిచాం. ఇప్పటి వరకు 30 సార్లు ఒలింపిక్స్ జరిగితే మొదటి స్థానంలో అమెరికా 19 సార్లు నిలవగా, సోవియట్ యూనియన్ 7 సార్లు నిలిచింది. ఈసారి కూడా అమెరికా, చైనా పోటాపోటీగా తలపడి మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. క్రీడల పట్ల మన పాలకులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో ఈ లెక్కలు చూస్తే తెలుస్తుంది.



జి. రామన్న

క్రీడాభివృద్ధికి నిధులేవీ?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో క్రీడలకు నిధులు కేటాయించడంలో గానీ లేదా ఖర్చు చేయడంలో గానీ చాలా అలసత్వం, ప్రాధాన్యత లేని అంశంగా చూడటమే క్రీడాకారులకు నేడు శాపంగా మారింది. గత పదేళ్లుగా కేంద్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే 2014-15లో రూ.1769 కోట్లు కేటాయించగా ఆ తర్వాతి సంవత్సరాల్లో వరుసగా రూ.1943, రూ. 2197, రూ. 2596, రూ. 2776, రూ.2826 కోట్ల రూపాయలు కేటాయించారు. 2024-25లో రూ.3442 కోట్లు. గతేడాది కన్నా రూ.45 కోట్లు పెంచారు. దీన్నిబట్టి చూస్తే బడ్జెట్‌లో జిడిపి పెరుగుదల ద్వారా పెరగడం తప్ప పాలకులు క్రీడలకు ఇచ్చిన ప్రాధాన్యత ఏమీ లేదని అర్థం అవుతుంది.

కేంద్ర ప్రభుత్వం అత్యున్నత క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు తీసుకొచ్చిన ఖేలో ఇండియా పథకం దక్షిణాది రాష్ట్రాల పట్ల తీరని వివక్షత చూపుతోంది. బిజెపి పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, ఇతర రాష్ట్రాలకు మరో న్యాయం చూపిస్తున్నది. ఖేలో ఇండియా ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు రూ.2168 కోట్లు ఖర్చు చేస్తే ఇందులో గుజరాత్‌కు రూ.426 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు రూ.438 కోట్లు, అరుణాచల్ ప్రదేశ్‌కు రూ.148 కోట్లు, రాజస్థాన్‌కు రూ.107 కోట్లు, మధ్యప్రదేశ్‌కు రూ.94 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.21 కోట్లు, తెలంగాణకు రూ.18 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది.

నేడు జాతీయ క్రీడా దినోత్సవం

ఎ.పి లో క్రీడా విధానం ఏదీ?

"పతకం కొట్టు జాబ్ పట్టు" అంటూ హర్యానా, పంజాబ్, కేరళ, తమిళనాడు, ఒరిస్సా లాంటి రాష్ట్రాలు వున్నంతలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం క్రీడల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా తయారైంది. జీవో నెంబర్ 74 ప్రకారం ప్రతి ఉద్యోగంలో 4 శాతం కోటాను నిజాయితీగా అమలు చేస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం క్రీడలకు మరింత గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్ర బడ్జెట్లో క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయించకుండా టూరిజం, యువజన సర్వీసుల శాఖ పేరుతో కలిపి నిధులు కేటాయించడం జరుగుతుంది. బడ్జెట్లో నిధులు చూపించినా ఖర్చు చేయడం లేదు. ఒక వేళ ఖర్చు చేస్తే అవి క్రీడలకు ఖర్చు చేయడం లేదు. 2006లో హర్యానా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తెచ్చి దేశానికి క్రీడా పోటీల్లో ఆదర్శంగా నిలిచింది. పంజాబ్, హర్యానా రాష్ట్రాలు ప్రతి గ్రామంలో మినీ స్టేడియాలను నిర్మిస్తే మన రాష్ట్రంలో నియోజకవర్గ కేంద్రాలకే దిక్కు లేదు. అక్కడ నియోజకవర్గ కేంద్రాల్లో స్పోర్ట్స్ స్కూల్ నిర్మిస్తే మన పాలకులు మాత్రం విజయనగరం జిల్లాలో ఉండే స్పోర్ట్స్ స్కూల్‌ను మూసివేసి క్రీడల పట్ల తమ 'నిజాయితీ'ని నిరూపించుకున్నారు! ఎ.పి లో గతంలో 'హ్యాపీ సండే' పేరుతో అయినా ఏదో ఒక కార్యక్రమం జరిగేది. ఇప్పుడు అది కూడా ఆగిపోయింది. 175 నియోజక వర్గాల్లో తక్షణమే మినీ స్టేడియాలను, క్రీడా వికాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్)

శాప్ పరిధిలో పదిహేను మంది పర్మినెంటు కోచ్‌లు కూడా లేరంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఔట్ సోర్సింగ్ కింద ఉన్న 97 మంది కోచ్‌లకు సరైన వేతనాలు లేక, సమయానికి ఇవ్వక, అధికారుల ఒత్తిడి కారణంగా, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి గురించి ఆలోచించకుండా క్రీడలు ఎలా అభివృద్ధి అవుతాయి? కాంట్రాక్ట్ కోచ్‌లను పర్మినెంటు చేయడానికి శాప్‌కు వచ్చిన ఇబ్బందులు ఏమిటి? కొత్తగా మరో 500 మంది కోచ్‌లను నియమించకుండా రాష్ట్రంలో క్రీడాభివృద్ధి సాధ్యమా? గత మూడేళ్లుగా జాతీయ క్రీడల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు పెండింగ్‌లో ఉన్నాయి. బంగారు పతకానికి 5 లక్షలు, వెండి పతకానికి 3 లక్షలు, కాంస్యానికి 1 లక్ష రూపాయలు ఇవ్వాలని శాప్ నిబంధనలు ఉన్నాయి. మరి ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వడం లేదు. ఇచ్చినా సగం మాత్రమే ఎందుకు ఇస్తున్నారు. మిగతా సగం ఎప్పుడు ఇస్తారో ఎవరికి తెలియదు. పతకాలు సాధించిన క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహానికే నిధులు లేకపోతే క్రీడా అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుంది? రాష్ట్రంలో అత్యున్నత క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు క్రీడాకారులకు శిక్షణా, క్రీడా సామగ్రి సమకూర్చి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తయారు చేయడం శాప్ ఉద్దేశం. కానీ నేడు దానికి భిన్నంగా నేడు శాప్ వ్యాపారం చేస్తుంది. క్రీడా మైదానాలను, స్టేడియాలను, ఇండోర్ స్టేడియాలను, స్విమ్మింగ్ పూల్, జిమ్ సెంటర్లను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వడం జరుగుతుంది. దీంతో క్రీడాకారులు గ్రౌండ్‌లో అడుగు పెట్టాలంటే డబ్బు చెల్లించి రావాల్సిన పరిస్థితి. శాప్ అధికారులు ఇప్పటికైనా వ్యాపారం మాని క్రీడాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉంది. పే అండ్ ప్లే విధానాన్ని రద్దు చేయకపోతే క్రీడలు బతకవు. యువతను క్రీడల వైపు నడిపిస్తేనే సమాజం బాగుపడుతుంది. ఎక్కువ భాగం యువత డ్రగ్స్ వైపు, గంజాయి వైపు పోతూ నిర్వీర్యం అవుతుంటే మనకి బాధ్యత లేదా. తప్పకుండా యువత క్రీడల వైపు పయనించాలి. మాయమైపోతున్న క్రీడలను భుజం భుజం కలిపి రక్షించుకోవాలి.

> మన దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు క్రీడలు తప్పనిసరిగా ఉండాలనేది చేయలేక పోతున్నం. మన రాష్ట్రంలోనే వేల సంఖ్యలో పి.ఇ.టి, పి.డి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరోవైపు పది వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలో ఒక్క వ్యాయామ ఉపాధ్యాయుడు లేడని గణాంకాలు చెబుతున్నాయి. విద్యార్థులకు క్రీడలు ఎలా నేర్పుతారు? ఎవరు నేర్పుతారు? ఇంక కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలయితే సరేసరి. ఉదయం నుంచి రాత్రి వరకు బట్టీ చదువులు తప్ప ఇంకేమీ ఉండదు. ప్రభుత్వం అన్ని సబ్జెక్టుల మాదిరిగా వ్యాయామ విద్య కూడా ఒక సబ్జెక్టుగా చేసి మార్కులు ఇస్తే గానీ క్రీడలు బాగుపడవు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా

మన దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు క్రీడలు తప్పనిసరిగా ఉండాలనేది చేయలేకపోతున్నం. మన రాష్ట్రంలోనే వేల సంఖ్యలో పి.ఇ.టి, పి.డి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరోవైపు పది వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలో ఒక్క వ్యాయామ ఉపాధ్యాయుడు లేడని గణాంకాలు చెబుతున్నాయి. విద్యార్థులకు క్రీడలు ఎలా నేర్పుతారు? ఎవరు నేర్పుతారు? ఇంక కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలయితే సరేసరి. ఉదయం నుంచి రాత్రి వరకు బట్టీ చదువులు తప్ప ఇంకేమీ ఉండదు. ప్రభుత్వం అన్ని సబ్జెక్టుల మాదిరిగా వ్యాయామ విద్య కూడా ఒక సబ్జెక్టుగా చేసి మార్కులు ఇస్తే గానీ క్రీడలు బాగుపడవు. అలాగే తల్లిదండ్రులకు గేమ్స్ వల్ల ఉపయోగాలు, అవకాశాలపై అవగాహన కల్పించాలి.

క్రీడలు కేవలం గెలుపు కోసం కాదు. ప్రైజ్ మనీ కోసం కాదు. ఉద్యోగంలో కోటా కోసమూ కాదు. క్రీడలు స్నేహ సంబంధాలు నెలకొల్పి తద్వారా ఐక్యతను పెంచుతాయి. మానసిక ఉల్లాసం ఇస్తాయి. చదువుల పట్ల ఒత్తిడి తగ్గిస్తాయి. దేహ దారుఢ్యం పెంచుతాయి. శారీరక వ్యాయామం అనేక వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది. మనస్సుకు ప్రశాంతత లభిస్తుంది. నేడు యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను తిప్పి కొట్టడానికి క్రీడలు ఒక ఆయుధంగా పని చేస్తాయి. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

ఎస్.జి.ఎఫ్.ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) సర్టిఫికెట్‌కు మంచి విలువ ఉంది. ఇప్పుడు ఇది కూడా పక్కదారి పడుతున్నది. అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. కారణం ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం. వీరు మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో గేమ్స్ నిర్వహించడం జరుగుతుంది. కానీ దీనికి ప్రభుత్వం పైసా నిధులు ఇవ్వడం లేదు. రవాణా ఖర్చులతో పాటు ఇతర ఖర్చులు విద్యార్థులే పెట్టుకోవాల్సి వస్తుంది. దీంతో వారు అక్కడే ఆగిపోతున్నారు. కొంతమంది వ్యాయామ ఉపాధ్యా యులు తమ ఖర్చుతో తీసుకుపోతున్నారు. ఇది ఎంతకాలం సాధ్యం అవుతుంది. జిల్లా పరిషత్ హైస్కూల్లో కనీసం స్పోర్ట్స్ మెటీరియల్ కూడా లేని పరిస్థితిలో ఉంటే క్రీడలు ఎలా అభివృద్ధి అవుతాయో పాలకులే చెప్పాలి. ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలి.

ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు క్రీడా పోటీల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి బస్సు, ట్రైన్‌లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను పెంచాలి. ప్రతి విద్యాసంస్థలో వ్యాయామ విద్య తప్పనిసరి సబ్జెక్టు చేసి మార్కులు ఇవ్వాలి. క్రీడాభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళిక అమలు చేయాలి. అన్యాక్రాంతమైన క్రీడా మైదానాలను కాపాడాలి. క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడాభిమానులు, యువజన సంఘాల అభిప్రాయాలతో స్పోర్ట్స్ పాలసీ ప్రకటించాలి. అదే హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్‌కి అర్పించే నిజమైన నివాళి.

/వ్యాసకర్త డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి,
సెల్ : 91775 90726/

మహిళలపై పెరుగుతున్న హింస

సమస్య

అన్విత్

కోల్‌కతాలో ఆర్.జి. కర్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో పోస్టు గ్రాడ్యుయేట్ డాక్టర్‌పై ఆగస్టు 9న హత్యాచారం జరిగింది. ఈ ఘటనపై దేశం భగ్గుమంటోంది. దాదాపు అన్ని రాష్ట్రాల్లో మెడికల్ విద్యార్థులు, డాక్టర్లు, నర్సులు, మహిళలు, విద్యార్థి, మహిళా సంఘాలు, మేధావులు ప్రదర్శనలు, సభల ద్వారా తమ నిరసనను తెలుపుతున్నారు. ఈ ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని విచారిస్తున్నది. ఈ సమయంలోనే మహారాష్ట్రలోని బాద్లాపూర్‌లో ఇద్దరు మైనర్ అమ్మాయిలపై, అస్సాం రాజధాని గౌహతిలో విద్యార్థినిపై, హిమాచల్ ప్రదేశ్‌లో నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారాలు జరిగాయి. 'వియ్ వాంట్ జస్టిస్' అని ప్రదర్శనలో అరచిన ఆడబిడ్డల గొంతుల తడారక ముందే ఇలా వరుస ఘటనలు జరుగుతున్నాయి. దేశంలో మహిళలపై జరుగుతున్న నేరాలకు సంబంధించి ప్రతి గంటకు 51 కేసులు పోలీస్ స్టేషన్లలో రిజిష్టరు అవుతున్నట్లు జాతీయ నేర పరిశోధన బ్యూరో 2023 నివేదిక తెలిపింది. పోలీస్ స్టేషన్ వరకు రాని కేసులు ఇంతకు రెండింతలు పైగా వుంటాయి. నిందితులు ఇన్ని దారుణాలు చేయగలుగుతున్నారంటే వారికి అంత ధైర్యం ఎక్కడిది? పాలకుల భీకరింపులు, పోలీసు కేసులు, న్యాయస్థానాల శిక్షలు ఈ దారుణాలను ఎందుకు అదుపు చేయలేకపోతున్నాయి?

గత పది సంవత్సరాలుగా మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాల గురించి ప్రధానమంత్రి మాట్లాడుతూనే వున్నారు. అయినా నేరాలు తగ్గకపోగా పెరుగుతూనే వున్నాయి. నేషనల్ క్రైమ్ బ్యూరో రిపోర్టు ప్రకారం మహిళలపై 2016లో 3,38,954; 2017లో 3,67,000; 2018లో 3,92,136; 2019లో 4,12,000; 2020లో 3,71,503; 2021లో 4,28,278; 2022లో 4,45,256 నేరాలు జరిగాయి. ఇవన్నీ పోలీసు స్టేషన్లలో రిజిస్టరైన కేసుల వివరాలు. 2016-2021 సంవత్సరాల మధ్య మహిళలపై నేరాలు 26.35 శాతం పెరిగాయి. 2021-2022 సంవత్సరాల్లో అత్యాచారాలు 7.1 శాతం పెరిగాయని ఈ రిపోర్టు తెలిపింది. గృహ హింస, కిడ్నాప్‌లు, దాడులు ప్రతి సంవత్సరం పెరుగుతూనే వున్నాయి.

మహిళలపై జరుగుతున్న ఈ ఘోరాలకు పౌర సమాజం స్పందించడంతో కొన్ని చట్టాలు వచ్చాయి. 2012లో దేశ రాజధాని ఢిల్లీలో కదులుతున్న బస్సులో 23 ఏళ్ళ 'నిర్భయ'పై జరిగిన దారుణం తర్వాత ప్రజలు రోడ్లపైకి రావడంతో మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు, చట్టాలను మరింత కఠినతరం చేసేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జె.ఎస్.వర్మ నేతృత్వంలో ఒక కమిటీ ఏర్పడింది. వీరి సూచనలతో క్రిమినల్ లా (సవరణ) చట్టం 2013 అమలులోకి వచ్చింది. మహిళలపై కొత్త తరహాలో జరుగుతున్న వేధింపులు, నేరాలను నిర్వచించింది. శిక్షలను కఠినతరం చేసింది. అయినా నేరాలు పెరుగుతున్నాయి.



బాలికలపై పైశాచికత్వం ఏడాదికేడాది పెరిగిపోతుంది. చిన్నారులపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు పోక్సో చట్టం వచ్చినా బాలికలపై నేరాలు తగ్గడంలేదు. 2018లో 37,798; 2019లో 45,270; 2020లో 45,591; 2021లో 51,863; 2022లో 61,303 మంది బాలికలపై నేరాలు జరిగాయి. గత ఐదు సంవత్సరాల్లో మొత్తం నేరాలు 2,51,825 కాగా, శిక్షలు పడినవి కేవలం 25,961 మాత్రమే. నేరగాళ్లకు శిక్షలు పడుతున్న తీరు 'బేటీ బచావో' నినాదాన్ని హేళన చేయడంలేదా!

మహిళల, బాలికల జీవితాలను ఇలా అర్థాంతరంగా బలి తీసుకోవడానికి ప్రధాన కారణాలు సనాతన పురుషాధిక్య భావజాలం, ఆధునిక వ్యాపార విష సంస్కృతి, పెరుగుతున్న మతతత్వ భావాలు, వీటిని పెంచి పోషిస్తున్న పాలకుల విధానాలు. స్త్రీల కంటే పురుషులు అధికమనే భావం మన సమాజంలో నరనరాన ఇంకిపోయింది. హక్కులు లేని జాతి స్త్రీలదనే హీన సాంప్రదాయం నేటికీ కొనసాగుతున్నది. చదువుకునే హక్కు కోసం, బాల్య వివాహాల రద్దు కోసం, వితంతు వివాహాల కోసం, ఆస్తి హక్కు కోసం, వరకట్న నిషేధం కోసం, అత్యాచారాల నిరోధం కోసం, చట్టబద్ధ రిజర్వేషన్ల కోసం, ఉద్యోగం, ఆరోగ్యం ఇలా జీవితంలోని ప్రతి అంశం కోసం మహిళ పోరాడి సాధించుకోవలసి వచ్చింది. మహిళలకు కొన్ని హక్కులు, చట్టాలు సాధించుకున్నా దురాగతాలు ఇంకా కొనసాగడానికి మూల కారణం మన సమాజంలో కొనసాగుతున్న భూస్వామ్య అవశేషాలు. విదేశీ పాలకులు, ఆ తర్వాత స్వదేశీ పాలకులు సమాజాన్ని పురోగతివైపు నడపడానికి కారణమైన భూ సమస్యను పరిష్కరించకుండా భూస్వామ్య వర్గాలతో రాజీ పడ్డారు. కాళ్ళు పాతళంలో ఆలోచనలు ఆకాశంలో వున్నట్లు ఆధునిక వ్యవస్థ గురించి కలలుగనమని ప్రజలకు పిలుపునిస్తున్నారు. వెనుకటి వ్యవస్థ దుర్లక్షణాల వల్ల మహిళలు, అట్టడుగు వర్గాల పట్ల వివక్ష, హింస, అవమానాలు కొనసాగుతునే వున్నాయి. వీటిని చట్టాల ద్వారా మాత్రమే పరిష్కరించలేమని, ఈ భావాలు కొనసాగడానికి మూల కారణాలను పరిష్కరించాలని జస్టిస్ భానుమతి 2017లో ఒక తీర్పు సందర్భంగా చెప్పిన విషయాలు అక్షరసత్యాలు.

పాత భావాలు ఇంకా మన మనస్సు నుండి దూరం కాకుండానే విదేశీ వ్యాపార సంస్కృతి మన మెదళ్ళలోకి జొరబడింది. ప్రపంచీకరణ విధానాల పేరుతో స్త్రీని వ్యాపార సరుకుగా మార్చివేశారు. అందమైన, అశ్లీలమైన స్త్రీ బొమ్మల ద్వారా తమ సరుకులను అమ్ముకునే నీచ సంస్కృతి విచ్చలవిడిగా పెరిగింది. అశ్లీలత చట్టబద్ధమైపోతున్నది. అడ్వర్టైజ్‌మెంట్లు, సినిమాలు, సీరియళ్ళు, రీల్స్, కామెడీ షోలు ఇలా అన్నింటా స్త్రీని అసభ్యంగా చూపడంతో పాటు, జుగుప్సాకరమైన ద్వంద్వార్థాల డైలాగులు నిత్యకృత్యమయ్యాయి. సోషల్ మీడియా ముఖ్యంగా యూట్యూబ్ చానెళ్లలో అశ్లీల వీడియోలు విచ్చలవిడిగా యువతకు అందుబాటులో ఉంటున్నాయి. 827 పోర్న్ వెబ్‌సైట్లను నిషేధించాలని 2015లోనే సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అన్ని రకాల పిల్లల అశ్లీల చిత్రాలను నిషేధించాలని 2016లో మరోసారి కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించాల్సి వచ్చింది. అయితే పోర్న్ హబ్ తాజా లెక్కల ప్రకారం 2019 తర్వాత ఆన్‌లైన్ పోర్న్ వీడియోలు చూసే వారి సంఖ్య వేగంగా పెరిగింది. మన దేశంలో 18 నుండి 24 ఏళ్ళ లోపు వున్న పిల్లలు 44 శాతం మంది ఈ పోర్న్ వీడియోలు చూస్తున్నారట! ప్రపంచంలో ఇలాంటి వీడియోలు చూస్తున్న వారిలో మన దేశం ప్రస్తుతం మూడో స్థానంలో వుంది.

గత పదేళ్ళుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి భావజాలానికి పునాది మనుధర్మశాస్త్రం. ఈ శాస్త్రం బోధంచే నీతి స్త్రీ బాల్యంలో తండ్రి, యవ్వనంలో భర్త, వృద్ధాప్యంలో తండ్రి సంరక్షణలో పెరగాలని. మానవ సమాజంలో సగ భాగంగా వున్న స్త్రీలు ఇలా పరాన్న జీవులుగా వుంటే ఆ సమాజం ఎలా అభివృద్ధి సాధిస్తుంది? రాజుల కాలంలో రాజ్యాల ఆక్రమణలో భాగంగా పదుల సంఖ్యలో స్త్రీలను పెళ్ళిళ్లు చేసుకోవడం, పరాయి రాజ్య స్త్రీలను చెరచడం, వేశ్యలుగా, బసివినులుగా, జోగినులుగా మార్చి కామాంధులకు బలిపెట్టారు. కౌరవసభలో ద్రౌపదికి జరిగిన ఘోర అవమానాన్ని అటు పౌరాణిక నాటకాల్లో, ఇటు సినిమాల్లో, సీరియళ్లలో ఈనాటికీ చూపిస్తూనే వున్నారు. ఈ భావజాలం తలకెక్కిన మతోన్మాదులు పాలకులుగా మారి అదే నీచ పద్ధతులను అనుసరిస్తున్నారు. గుజరాత్‌లో బిల్కిస్‌బానోపై జరిగిన సామూహిక అత్యాచారం, మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించడం, జెఎన్‌యూ, ఇతర యూనివర్శిటీలలో అమ్మాయిలపై దాడులు, హింస ఇందులో భాగమే. ప్రశ్నించే ఆధునిక మహిళల పట్ల సోషల్ మీడియాలో జరిగే వేధింపులు, ట్రోలింగ్స్ ఆనాటి నీచ మనస్తత్వానికి ఆధునిక వికృత రూపాలు. బిల్కిస్‌బానో కేసులో నిందితులకు శిక్ష తగ్గించడమే కాకుండా, వారిని జైళ్ల నుండి హారతులు పట్టి పాలక పార్టీనే స్వాగతించిన తర్వాత మహిళల మాన ప్రాణాలను ఎలా కాపాడుతారు? 2023 ఎన్‌సిఆర్ నివేదిక ప్రకారం ఉత్తరప్రదేశ్‌లో మహిళలపై 56 వేల నేరాలు జరిగి మొదటి స్థానంలో వుండగా, 40,738 కేసులతో రాజస్థాన్, 39,526 కేసులతో మహారాష్ట్ర వరుస రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. నేరాలు జరిగిన తర్వాత కేసులు నమోదు చేయకపోగా బెదిరింపులు, పెద్దల పంచాయితీల పేరుతో బాధిత మహిళలను మరింతగా వేధిస్తున్నారు. మహిళా నేరాలపై వచ్చిన ఫిర్యాదులను సకాలంలో చార్జిషీట్ వేసి దోషులకు శిక్షలు వేయించడంలో కేరళ ఆదర్శంగా వుందని ఎన్‌సిఆర్ రిపోర్టు తెలిపింది. ఆ రాష్ట్రంలో నమోదైన మహిళా నేరాల కేసుల్లో 96 శాతం వాటికి చార్జిషీట్ సకాలంలో వేస్తున్నారు.

మహిళలు, బాలికలపై ఘోరాలు జరిగినప్పుడు స్పందించడం కనీస మానవత్వం. ఆ మాత్రం ప్రజా స్పందన వుంది కాబట్టే ప్రభుత్వాలు కొంతైనా స్పందిస్తున్నాయి. కానీ వీటితోనే నేరాలను అరికట్టలేం. మూలమైన భూ సమస్య, వికృత వ్యాపార సంస్కృతి, మతతత్వ పాలక విధానాలను ప్రతిఘటించి, ప్రత్యామ్నాయ సంస్కృతి కోసం విభిన్న రూపాల్లో కృషి చేయడమే మహిళల మాన, ప్రాణాలకు నిజమైన రక్షణ. ◆

> మహిళల, బాలికల జీవితాలను ఇలా అర్థాంతరంగా బలి తీసుకోవడానికి ప్రధాన కారణాలు సనాతన పురుషాధిక్య భావజాలం, ఆధునిక వ్యాపార విష సంస్కృతి, పెరుగుతున్న మతతత్వ భావాలు, వీటిని పెంచి పోషిస్తున్న పాలకుల విధానాలు. స్త్రీల కంటే పురుషులు అధికమనే భావం మన సమాజంలో నరనరాన ఇంకిపోయింది.

కవిత్వం

ఆకాశమంత ఆవేదన!

ఆకాశంలో సగం సముద్రమంత కన్నీరై కురుస్తోంది!
భూదేవంత సహనం సముద్రంలో దూకి
ఆత్మహత్య చేసికొంది!
దు:ఖం మరిగి ఆవిరై అవని అంతటా అలుముకొంది
ఆధునిక భారతం దుశ్శాసన పర్వం...
కీచక పర్వాలకు వేదికైంది
చేవ ఉడిగిన జాతి బతుకు పోరాటంలో అన్నీ
మరచి కాలం వెంబడి పరుగులు తీస్తోంది
నాగరికత పరదాలు చీల్చుకొని పరాభవాల
పడతులు పరుగులు పెడుతున్నారు
ఆధునికత అంపశయ్యపై అమ్మతనం
వివస్త్రయై ప్రశ్నల శరపరంపర కుప్పిస్తోంది
నారీజన హత్యాచారాలకు జాతి యావత్తూ తలలు
దించుకొని మౌనం పాటిస్తోంది
మధ్య యుగాల నాటి మాంసపు కండలు మళ్ళీ
వెలుగులోకి వస్తున్నాయి...!
మగువ చర్మానికి అంగాంగాలకు వెల కట్టడంలో
తోడేళ్ళు నిమగ్నమయ్యాయి
పురుషాహంకార శ్లేష్మంలో నాతి విలవిల్లాడుతోంది
యత్ర నార్యస్తు పూజ్యంతే...సుందర శిల్పం
విరిగి ముక్కలైందిప్పుడు!
ఎవరు చేశారో తెలీదు...ఎన్నో ఏళ్ళుగా దీక్షగా
చెక్కిన శిల్పం ముక్కలై వెక్కిరిస్తోంది!
ఆకాశమంత రోదనలు ప్రతి వర్షపు
చినుకులోనూ ఇంకి ఘోరున వర్షిస్తున్నాయి!!

- భీమవరపు పురుషోత్తమ్,
సెల్ : 9949800253

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

దక్షిణాసియాలో ఏటా పెరుగుతున్న వాయు కాలుష్యం

- సగటున మూడున్నరేళ్ళు తగ్గుతున్న ఆయుర్దాయం
- ఎక్యూఎల్‌ఐ హెచ్చరిక

బ్యాంకాక్ : దక్షిణాసియాలో ప్రతి ఏటా వాయు కాలుష్యం పెరుగుతూ వస్తోంది. అయితే 2022లో మాత్రం ఏకంగా ఆశ్చర్యకరమైన రీతిలో 18శాతం మేరకు వాయు కాలుష్యం తగ్గిందని శాటిలైట్ డేటా తెలియచేసింది. ఆ సంవత్సరంలో దక్షిణాసియాలో గాలి నాణ్యత మెరుగుపడడంతో మొత్తంగా అంతర్జాతీయ కాలుష్యం కూడా తగ్గిందని, సానుకూలమైన వాతావరణం నెలకొనడం కూడా ఒక కారణమై వుండవచ్చని బుధవారం విడుదలైన ఒక నివేదిక పేర్కొంది.

అయినప్పటికీ ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన గాలిని దక్షిణాసియా ప్రాంత ప్రజలే పీలుస్తున్నారు. దీనివల్ల సగటున ఇక్కడి ప్రజల జీవిత ఆయుర్దాయం మూడున్నరేళ్ళకు పైగా తగ్గిపోతోందని ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ (ఎక్యూఎల్‌ఐ) హెచ్చరించింది.

ఇక ప్రపంచవ్యాప్తంగా చూసినట్లైతే అనేక దేశాలకు అసలు కాలుష్య ప్రమాణాలే లేవు, లేదా పెట్టుకున్న వాటిని అందుకోవడంలో విఫలమవుతున్నారు. దీనివల్ల విస్తృత స్థాయిలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. రెండు దశాబ్దాలుగా దక్షిణాసియాలో వాయు కాలుష్యం ప్రతి ఏటా పెరుగుతూ వచ్చింది. కానీ 2022లోనే తగ్గింది. శ్రీలంక కాకుండా ఈ ప్రాంతంలోని ప్రతి దేశంలో కూడా కాలుష్యం

తగ్గినట్లు నమోదైందని నివేదిక పేర్కొంది. చికాగో యూనివర్శిటీ ఇంధన విధాన సంస్థ (ఎపిక్) ఈ నివేదికను రూపొందించింది.

దక్షిణాసియాలో పిఎం 2.5 స్థాయిలు తగ్గడానికి కారణాలేంటనేది నిర్ధారించడం కష్టమే కానీ సానుకూలమైన వాతావరణ పరిస్థితులు నెలకొనడం కూడా కీలక పాత్ర పోషించివుండవచ్చని భావిస్తున్నట్లు ఆ నివేదిక పేర్కొంది. 2022లో దక్షిణాసియా వ్యాప్తంగా సగటు కన్నా అధికంగా వర్షపాతం నమోదైంది. అయితే విధానపరమైన మార్పులేవైనా ప్రభావాన్ని చూపిస్తున్నాయా లేదా అనేది కాలమే నిర్ధారిస్తుందని ఆ నివేదిక వ్యాఖ్యానించింది. కాగా సురక్షితమంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధారించిన ప్రమాణాల కన్నా 8రెట్లు ఎక్కువ కలుషితమైన గాలిని దక్షిణాసియా ప్రాంత ప్రజలు పీలుస్తున్నారు.

నిశిత పరిశీలనలను కొనసాగించడం, విధానాలు అమలయ్యే దిశగా కృషి చేయడం, ప్రభావాలను పర్యవేక్షించడం ఇవన్నీ కూడా కాలుష్యం తగ్గుదలను అర్థం చేసుకోవడానికి కీలకంగా మారతాయని ఆ నివేదిక పేర్కొంది. దక్షిణాసియాలో వాయు కాలుష్యం 18శాతం మేరా తగ్గితే ప్రపంచవ్యాప్తంగా 9శాతం కాలుష్యం తగ్గింది. అయితే మధ్య ప్రాచ్యంలో, ఉత్తరాఫ్రికా ప్రాంతాల్లో అంతకుముందు ఏడాదితో పోలిస్తే 13శాతం ఎక్కువగా కాలుష్యం పెరిగింది.

క్షేత్ర స్థాయిలో వాయు కాలుష్యం డేటా లేకపోవడం వల్ల విధానాల రూపకల్పనకు, వాటి అమలుకు ఇబ్బందులు కలుగుతున్నాయని నివేదిక పేర్కొంది.

"అత్యధిక కాలుష్య దేశాల్లో అసలు గాలి నాణ్యతపై డేటానే వుండడం లేదు. ఒకవేళ డేటా అంటూ ఏదైనా నమోదు చేసినా అది కూడా అరకొరగానే వుంటోంది. దాంతో విధానాల రూపకల్పన సమయంలో దీనిపై దృష్టి పెట్టడానికి అవకాశం వుండడం లేదు." అని ఎపిక్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ డైరెక్టర్ క్రిస్తా హసెన్‌కాఫ్ వ్యాఖ్యానించారు.

ప్రపంచవ్యాప్తంగా డేటా నమోదు చేయడానికి వీలుగా గాలి నాణ్యతను పరిశీలించేందుకై ఎయిర్ క్వాలిటీ మోనిటర్లను నెలకొల్పాలని, వాటి కోసం 15లక్షల డాలర్లతో గతేడాది నిధిని ప్రారంభించారు. మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపే ఈ వాయు కాలుష్యంపై పోరాడేందుకు అందే నిధులు మాత్రం చాలా తక్కువగా వుంటున్నాయని నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ఆఫ్రికా ఖండంలో బాగా కాలుష్యం వుండే దేశాల్లో ఈ వాయు కాలుష్యమనేది హెచ్ఐవి, ఎయిడ్స్ కన్నా, మలేరియా, నీటి పారిశుధ్యం కన్నా ప్రమాదకరమైన ప్రాణాంతక ముప్పుగా పరిణమించిందని ఆ నివేదిక హెచ్చరించింది.

పిఎంఎల్‌ఏ కేసులోనూ ఆ సూత్రం వర్తిస్తుంది

- సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు

న్యూఢిల్లీ : 'బెయిల్ అనేది ఓ నిబంధన. జైలు అనేది మినహాయింపు' అనే సూత్రం మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద నమోదైన కేసులకూ వర్తిస్తుందని సుప్రీంకోర్టు బుధవారం చారిత్రక తీర్పు చెప్పింది. దేశవ్యాప్తంగా ఈడీ కేసుల్లో అరెస్టయి జైళ్లలో మగ్గుతున్న నిందితులకు సంబంధించిన కేసులపై ఈ తీర్పు ప్రభావం చూపుతుంది. అక్రమ మైనింగ్ కేసులో అరెస్టయిన ప్రేమ్ ప్రకాష్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేకే విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌కు ప్రేమ్ ప్రకాష్ సహాయకుడన్న ఆరోపణలు ఉన్నాయి.

పిటిషనర్ ప్రకాష్ గత 18 నెలల నుండీ జైలులోనే ఉన్నారని న్యాయస్థానం గుర్తు చేసింది. 'బెయిల్ అనేది నిబంధన. జైలు అనేది మినహాయింపు అనే సూత్రం రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద ఉన్న ప్రాథమిక హక్కుల్లో ఓ భాగం. చట్టంలోని నిబంధనలను పాటించిన తర్వాత మాత్రమే స్వేచ్ఛ లేకుండా చేయవచ్చు' అని జస్టిస్ గవాయ్ తన తీర్పులో పేర్కొన్నారు. 'వ్యక్తిగత స్వేచ్ఛ అనేది ఎప్పుడూ నిబంధనే. అది లేకపోవడం ఓ మినహాయింపు' అని బెంచ్ అభిప్రాయపడింది. మనీ లాండరింగ్ కేసులో నిందితుల బెయిల్‌కు సంబంధించి చట్టంలోని సెక్షన్ 45 రెండు షరతులు విధించిందని, అయితే సూత్రాన్ని మాత్రం తిరిగి రాయలేదని గుర్తు చేసింది. నిందితుడైన ప్రేమ్ ప్రకాష్‌కు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది.

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality
మంగళగిరి బ్రాంచ్, డి.నెం.ఎఫ్-427 & 428, 1వ అంతస్తు, అంకమాస్ ప్లాజా, తెనాలి రోడ్డు, మంగళగిరి-522503
CIN : L85110KA1987PLC008699.
ఇ-మెయిల్ : mangalagiri@canfinhomes.com
ఫోన్: 7625079244, ల్యాండ్‌లైన్ నెం: 08645-234589

స్థిరాస్తి అమ్మకపు ప్రకటన

[proviso to rule 9 (1)]

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 9 (1) ప్రకారం, బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, మంగళగిరి బ్రాంచ్ వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి తేది.19.09.2024 న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే" అనే ప్రాతిపాదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే శ్రీ ఆదిమూలం మాధవరావు & శ్రీమతి ఆదిమూలం రాణి పద్మావతి, వార్లను తేది.29.08.2024 నాటికి రూ.20,40,928/- (అక్షరాల ఇరవై లక్షల నలభై వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర రూ.8,70,000/- (అక్షరాల ఎనిమిది లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు రూ.87,000/- (అక్షరాల ఎనభై ఏడు వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, పెదకూరపాడు మండలం, జలాల్‌పురం గ్రామం వద్ద గల వార్డు నెం.1, డి.నెం.61-బి, డోర్ నెం.1-184 తో ఉన్న విస్తీర్ణం 209 చ॥గ॥లులోని స్థలము అందు గల భవనం. హద్దులు : తూర్పు : బజార్ దక్షిణం : సర్కార్ రోడ్డు, పడమర : ముక్కాల గోపి రెడ్డి గారికి చెందిన భూమి, ఉత్తరం : పువ్వాడ రామారావు గారికి చెందిన స్థలం.

ఋణభారములు : లేవు

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : (www.canfinhomes.com) నందు ఇవ్వబడినవి. దయచేసి ఈ క్రింది లింక్‌ను దర్శించండి https://www.canfinhomes.com/SearchAuction.aspx

తేది : 29.08.2024
ప్రదేశం : మంగళగిరి
సం/- అధీకృత అధికారి
కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

గాజా కాల్పుల విరమణలో అమెరికా చిత్తశుద్ధి ఎంత ?

- తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు, ప్రకటనలు
- ఇజ్రాయిల్ ప్రయోజనాలు నెరవేరడమే లక్ష్యంగా 'డీల్'

గాజా : గాజాలో తక్షణమే దాడులను విరమించేలా కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చేందుకు అమెరికా సహా మధ్యవర్తులు ఎంతలా కృషి చేస్తున్నా, ఒప్పందానికి ఇజ్రాయిల్ సుముఖంగానే వున్నా, కేవలం హమాస్ వ్యతిరేకత వల్లనే ఒప్పందం కుదరడం లేదంటూ అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ వ్యాఖ్యానిస్తున్నారు. ఇది మొత్తంగా పరిస్థితులను తప్పు దారి పట్టించే వ్యాఖ్యలు, ప్రకటనలు తప్ప మరొకటి కాదు. వాస్తవానికి, ఒప్పందంగా పిలిచే ఈ ప్రతిపాదన కాల్పుల విరమణ కాదూ,. ఒప్పందం కాదని కనిపిస్తోంది. ఇజ్రాయిల్ రాజకీయ, సైనిక లక్ష్యాలకు అనుకూలంగా వుండేలా, పాలస్తీనియన్లు పూర్తిగా లొంగిపోయేలా చూడడమే లక్ష్యంగా వుంది. ఒకవేళ వారు చెప్పిన ఒప్పందానికి కట్టుబడితే మరింతగా ఇజ్రాయిల్ ఆక్రమణలోకి పాలస్తీనియన్లు వెళతారు. గత రెండు దశాబ్దాలుగా వారిపై కొనసాగుతున్న నియంత్రణ మరింత పెరుగుతుంది. ఈ ఒప్పందానికి ఇజ్రాయిల్ సుముఖంగానే వుందని అమెరికా చెబుతున్నప్పటికీ ఇజ్రాయిల్ మీడియా కథనాల ప్రకారం, నెతన్యాహు, ఆయన ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలు, ప్రకటనల ప్రకారం చూస్తే ఈ డీల్‌కు ఇజ్రాయిల్ ఇంకా వ్యతిరేకిస్తునే వుంది.

అంతర్జాతీయ మీడియా, లీకైన అమెరికా పత్రాల కథనం ప్రకారం, కేవలం బందీలను విడిపించుకునేందుకు వీలుగా తాత్కాలిక కాల్పుల విరమణకు అనుమతించడమే ఈ డీల్‌లో వుంది. ఇప్పటికే దాదాపు 2లక్షల మందిని ఇజ్రాయిల్ హతమార్చిందని లాన్సెట్ వైద్య నిపుణులు లెక్కలు వేసినప్పటికీ ఇజ్రాయిల్ మిలటరీ నేతలు మాత్రం హమాస్ విధ్వంసం ఇంకా పూర్తి కాలేదని చెబుతున్నారు.

అసలు గాజాలో బందీలుగా వున్న తమ పౌరులను విడిపించుకునే విషయం పట్ల ఇజ్రాయిల్ ప్రభుత్వం ఆందోళన చెందుతోందా లేదా అని ఇక్కడ పరిశీలిస్తే, కచ్చితంగా లేదని బందీల కుటుంబాలే భావిస్తున్నాయి. అందువల్లే తమ వారిని విడిపించాలంటూ వారు నిరసనలు, ఆందోళనలు కూడా కొనసాగిస్తున్నారు. ఒప్పందాన్ని నిశితంగా పరిశీలించి, విశ్లేషిస్తే, ఏకపక్షంగా అరెస్టు చేసిన పాలస్తీనా బందీలను విడుదల చేసేందుకు ఇజ్రాయిల్ నిబద్ధతతో వుందనే విషయం అమెరికా ప్రతిపాదనల్లో కనిపించడం లేదు. అలాగే ఏళ్ళ తరబడి అమల్లో వున్న ఆంక్షలు, నిర్బంధాలు సమసిపోతాయనే ఆశ కూడా కనిపించడం లేదు. ఒప్పందంలో అందుకు సంబంధించిన అంశాలే లేవు. తమ పౌరుల హత్యలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేసేలా ప్రతిపాదనలు వుంటేనే తమకు ఒప్పందం ఆమోదయోగ్యమని హమాస్ పదే పదే చెబుతోంది. గాజా నుండి ఇజ్రాయిల్ బలగాలు మొత్తంగా వైదొలగాలని స్పష్టం చేస్తోంది. నిర్వాసితులందరూ తమ ఇళ్లకు తిరిగి రావాలని, దాడుల్లో ధ్వంసమైన భవనాలు, మౌలిక సదుపాయాలన్నీ పున: నిర్మించాలని కోరుతోంది. గతంలో తాము అంగీకరించిన కాల్పుల విరమణ ఒప్పందంలో ఈ షరతులన్నీ వున్నాయని, వాటిని ఆనాడు ఇజ్రాయిల్ ప్రభుత్వం అంగీకరించిందని హమాస్ పేర్కొంటోంది.

ఆటవిక అఘాయిత్యాలపై నిష్పాక్షిక విచారణ

- 900కు పైగా సంస్థల డిమాండ్

న్యూఢిల్లీ : దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఆటవిక లైంగికదాడి ఘటనలకు సంబంధించిన కేసులను త్వరితగతిన, నిష్పాక్షికంగా, స్వతంత్రంగా విచారణ జరపాలని కార్మిక సంఘాలు, మహిళా-విద్యార్థి గ్రూపులు, ప్రముఖులతో కూడిన 900కు పైగా సంస్థలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు అవి ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'వరుసగా చోటుచేసుకుంటున్న భయానక ఘటనల్లో కోల్‌కతా ఉదంతం తాజాగా జరిగిందన్న విషయాన్ని మరచిపోకూడదు. మహిళలకు రక్షణ కల్పించడానికి చట్టాలు చేశారు. అయితే ఆ చట్టాల అమలును పర్యవేక్షించే యంత్రాంగం కేవలం కాగితాలపై మాత్రమే కన్పిస్తోంది. అది కేంద్రమైనా, రాష్ట్ర ప్రభుత్వమైనా...లైంగిక హింసకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. వేధింపులకు పాల్పడే వారు తప్పించుకునే అవకాశం ఇస్తున్నాయి' అని ఆ ప్రకటన వేలెత్తి చూపింది.

వ్యవస్థలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, పోలీసులు, అధికారులు విఫలమైతే వారిని బాధ్యులను చేసేందుకు సుప్రీంకోర్టు జోక్యం ఉపయోగపడుతుందని ఆ ప్రకటన ఆశాభావం వ్యక్తం చేసింది. 'సమాజంలో మహిళలకు స్వేచ్ఛ ప్రాథమిక గ్యారంటీగా ఉండేలా చేసేందుకు మేము కృషి చేస్తాము. మార్పుకు ఇప్పుడు సమయం వచ్చింది. బాధితులు, వారి బంధువుల పక్షాన నిలవడంలో ప్రభుత్వాలు దారుణంగా విఫలమవుతున్నాయి. చట్టాన్ని కఠినంగా అమలు చేయలేకపోతున్నాయి' అని ఆయా సంస్థలు అభిప్రాయపడ్డాయి.

కాశ్మీరీ వేర్పాటువాదికి ఊరట

- షబీర్ షాను విడుదల చేయాలంటూ ఢిల్లీ కోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ : ఉగ్ర కార్యకలాపాలకు నిధులను సమకూర్చారన్న ఆరోపణలకు సంబంధించి మనీలాండరింగ్ కేసులో కాశ్మీరీ వేర్పాటు వాది షబీర్ షాకు ఊరట లభించింది. ఆయనను విడుదల చేయాలంటూ ఢిల్లీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో నిర్దేశించిన ఏడేండ్ల శిక్షలో గరిష్టంగా షబీర్ షా అనుభవించాడని పాటియాలా హౌజ్ కోర్ట్స్ అదనపు సెషన్స్ జడ్జి జస్టిస్ ధీరజ్ మోర్ అన్నారు. 2017, జులై 26 నుంచి ఆయన జైలులో ఉన్నారని న్యాయమూర్తి తెలిపారు. సీఆర్‌పీసీ సెక్షన్ 436ఎ ప్రకారం ఆయన(షబీర్) విడుదల కావటానికి అర్హుడని చెప్పారు. కాగా, గరిష్ట శిక్షలో సగం కాలం ఆయన జైలులో ఉన్నాడన్న కారణంగా జూన్‌లో జడ్జి.. షబీర్‌కు బెయిల్‌ను మంజూరు చేశారు. షబీర్‌ను విడుదల చేయాలని కోర్టు నుంచి ఆదేశాలు జారీ అయినప్పటికీ.. మరో రెండు కేసులలో ఆయన జైలులోనే ఉండనున్నారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) లు ఆయనపై ఈ రెండు కేసులను నమోదు చేశాయి.

విద్యార్థుల బలవన్మరణాలు

- ఆందోళనకరంగా ఆత్మహత్యల రేటు
- జనాభా వృద్ధి, మొత్తం సూసైడ్ రేట్ల కంటే అధికం

న్యూఢిల్లీ : భారత్‌లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయనటానికి మరొక నివేదిక ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తున్నది. దేశంలో జనాభా వృద్ధి, మొత్తం ఆత్మహత్యల రేట్ల కంటే.. విద్యార్థుల బలవన్మరణాలే అధికంగా ఉన్నాయని సదరు నివేదిక చెప్తున్నది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) డేటా ఆధారంగా రూపొందించిన "స్టూడెంట్ సూసైడ్స్ : ఎన్ ఎపిడెమిక్ స్వీపింగ్ ఇండియా" నివేదిక ఈ విషయాలను వెల్లడించింది. వార్షిక ఐసీ3 కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్‌పో 2024లో ఈ నివేదికను ఆవిష్కరించారు.

ఈ నివేదిక సమాచారం ప్రకారం.. మొత్తం ఆత్మహత్యల సంఖ్య ఏడాదికి రెండు శాతం పెరిగాయి. విద్యార్థుల బలవన్మరణాలు నాలుగు శాతం ఎగబాకాయి. దేశంలో విద్యార్థుల ఆత్మహత్యల కేసులలో చాలా వరకు నమోదు కానప్పటికీ ఈ ట్రెండ్ కొనసాగుతుండటం ఆందోళనకరం. గత రెండు దశాబ్దాలుగా విద్యార్థుల ఆత్మహత్యల వార్షిక రేటు నాలుగు శాతం చొప్పున పెరిగాయి. 2022లో మొత్తం స్టూడెంట్స్ ఆత్మహత్యలలో మగ విద్యార్థుల బలవన్మరణాలు 53 శాతంగా ఉన్నాయి. 2021, 2022 మధ్య మగ విద్యార్థుల ఆత్మహత్యలు ఆరుశాతం తగ్గాయి. ఇదే సమయంలో విద్యార్థినిల ఆత్మహత్యలు ఏడు శాతం పెరగటం ఆందోళనకరం. విద్యార్థుల ఆత్మహత్యలు.. జనాభా వృద్ధి, మొత్తం సూసైడ్ ట్రెండ్స్‌ను మించటం కొనసాగుతున్నది. గత దశాబ్దానికి పైగా.. సున్నా నుంచి 24 ఏండ్ల మధ్య వయసున్నవారి జనాభా 58.2 కోట్ల నుంచి 58.1 కోట్లకు పడిపోయింది. వీరిలో విద్యార్థుల ఆత్మహత్యల సంఖ్య 6654 నుంచి 13,044కు పెరిగింది. మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల ఆత్మహత్యలు నమోదవుతున్నాయి. దేశంలోని మొత్తం విద్యార్థుల ఆత్మహత్యల సంఖ్యలో మూడో వంతు ఈ రాష్ట్రాల నుంచే నమోదవుతుండటం గమనార్హం. దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతా(యూటీ)ల నుంచి మొత్తంగా 29 శాతం ఇలాంటి కేసులున్నాయి.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Ground & 1st Floor, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. 234/2024
Summons under Sub-Section (4) of Section 19 of the Act, read with Sub -Rule (2A) of Rule 5 of the Debts Recovery Tribunal (Procedures) Rules, 1993
IDBI Bank, Vijayawada Branch
Vs
Sri Kancharla Naga Ravi Chandra Sekhar and Others

To,
D 1 : Sri Kancharla Naga Ravi Chandra Sekhar, S/o. K.Rajeswara Rao, Resident of D.No.43-133-24, Ajith Singh Nagar, Vijayawada-520015.
D 2 : Smt. Kancharla Anuradha, W/o. K.Naga Ravi Chandra Sekhar, Resident of D.No.43-133-24, Ajith Singh Nagar, Vijayawada-520015.

PAPER PUBLICATION

Whereas, **O.A. 234/2024** was listed before Hon"ble Presiding Officer / Registrar on **06-09-2024.**

Whereas this Hon"ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.28,30,241/-** (Application along with copies of documents etc., annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under :-
(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original applications;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account, maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicatnt and to appear before Presiding Officer / Registrar on **06-09-2024 at 10.30 A.M** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Tribunal on this 19th Day of August, 2024 at Visakhapatnam

Signature of the Officer
Authorized to issue summons

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పుడిమడక బ్రాంచ్ (06527)
పుడిమడక గ్రామం, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా-531011.
ఇ-మెయిల్ : sbi.06527@sbi.co.in

ఋణగ్రహీత కొరకు డిమాండు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (ఇక మీదట "చట్టం"గా పరిగణించబడును)

1) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా : శ్రీ ముర్వ వెంకట రమణ రెడ్డి, తండ్రి. శ్రీ ముర్వ వర్మ చంద్ర రెడ్డి, డి.నెం.28-76-4/10, ఫ్లాట్ నెం.బి-2, విజిఎస్ గార్డెన్స్, శ్రీ గణేష్ నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం.
మరియు : శ్రీ ముర్వ వెంకట రమణ రెడ్డి, తండ్రి. శ్రీ ముర్వ వర్మ చంద్ర రెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, "హిటెరో", హిటెరో డ్రగ్ లి., (యూనిట్-IX), ఎపిఐ, ప్లాట్ నెం.1, హిటెరో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లి., SEZN నరసాపురం (గ్రా), నక్కపల్లి మండలం, విశాఖపట్నం జిల్లా-531081.
మరియు : శ్రీ ముర్వ వెంకట రమణ రెడ్డి, తండ్రి. శ్రీ ముర్వ వర్మ చంద్ర రెడ్డి, ప్లాట్ నెం.58, (ఫేజ్-1), "పోర్టో", ఈదులపాక బొనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా-531021.
మరియు : శ్రీ ముర్వ వెంకట రమణ రెడ్డి, తండ్రి. శ్రీ ముర్వ వర్మ చంద్ర రెడ్డి, డి.నెం.1-273, రెడ్ల బజార్, తుళ్లూరు రోడ్డు దగ్గర, పెదపరిమి, గుంటూరు-522236.
2) లోన్ పేరు మరియు అకౌంట్ నెం. : (Housing Loan A/c No.37554355904)
3) చెల్లించవలసిన బకాయి మొత్తము : తేది.09.08.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.20,59,511/- (అక్షరాల ఇరవై లక్షల యాభై తొమ్మిది వేల ఐదు వందల పదకొండు రూపాయలు మాత్రమే) మరియు తేది.10.08.2024 నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను. ఒప్పందపూర్వక వడ్డీ రేటు తోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి కూడ పై బకాయి మొత్తముతో చెల్లించుటకు మీరు బాధ్యత వహింపవలెను.
4) డిమాండు నోటీసు తేది : 09.08.2024 — ఎన్‌పిఏ తేది : 09.08.2024
5) స్థిరాస్తి వివరములు : షెడ్యూల్ "సి" : బ్యాంకు వారికి తనఖా ఉంచిన ఆస్తి దస్తావేజు(లు) / పత్రములు (షెడ్యూల్ బి లో చెప్పిన వివరములు.

అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, లంకెలపాలెం సబ్-రిజిస్ట్రార్, పరవాడ మండలం, కొత్త గొర్లెవానిపాలెం పంచాయితీ, "పోర్టో" ఈదులపాక బొనంగి గ్రామం వద్ద గల సర్వే నెం. 334/20, 343/9 ప్రకారం ఆమోదిత వైడ్ VUDA ఎల్.పి.నెం.6 (VK PCRIP SDA) లే-అవుట్‌లోని ప్లాట్ నెం.58 (ఫేజ్-1) నందు విస్తీర్ణం 132 చ॥గ॥లు లేదా 110.37 చ॥మీ॥లులోని (గ్రౌండ్ ఫ్లోర్ - 631.53 చ॥అ॥లు) & (మొదటి అంతస్తు-530.65 చ॥అ॥లు) విస్తీర్ణం 1162.18 చ॥అ॥లుతో నివాసయోగ్యమైన డూప్లెక్స్ ఇల్లు శ్రీ ముర్వ వెంకట రమణ రెడ్డి, తండ్రి. శ్రీ ముర్వ వర్మ చంద్ర రెడ్డి గారికి చెందిన (1) రిజిస్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.3279/2010, తేది.12.11.2010 మరియు (2) రిజిస్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.506/2018, తేది.26.02.2018 & డిపాజిట్‌కి సంబంధించిన మెమోరండమ్ టైటిల్ డీడ్ దస్తావేజు నెం.529/2018, తేది.26.02.2018 ప్రకారం హద్దులు : తూర్పు : 9.14 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : లే-అవుట్ ఓపెన్ స్పేస్, పడమర : లే-అవుట్ ఓపెన్ స్పేస్, ఉత్తరం : ప్లాట్ నెం.57. కొలతలు : తూర్పు : 27 అ॥లు లేదా 8.22 మీ॥లు, దక్షిణం : 44 అ॥లు లేదా 13.41 మీ॥లు, పడమర : 27 అ॥లు లేదా 8.22 మీ॥లు, ఉత్తరం : 44 అ॥లు లేదా 13.41 మీ॥లు.

పైన చెప్పబడిన ఋణగ్రహీత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పుడిమడక బ్రాంచ్, పుడిమడక గ్రామం, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా వారి నుండి హౌసింగ్ లోన్ పొంది ఉన్నారు. సదరు హౌసింగ్ లోన్‌కు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణం యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున ఈ పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమైనది.

తేది : 28.08.2024
ప్రదేశం : అనకాపల్లి
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Andhra Pradesh State Government employees mutually Aided Cooperative House Building Society Limited
(Regd. No.AMC/KNA/DCO/2016/122)
DNo.54-16-3/3, Plot No.48, Road No.3, Loyola Gardens, Opp: Loyola College, Vijayawada - 520 008 Ph. No.0866-2452129, e- mail:housing.emp@gmail.com ; :www.aphousingsociety.com

GENERAL BODY MEETING NOTICE
Notice No.SPLAGM/2/2024, Date:28.08.2024

It is inform to all the members of Andhra Pradesh State Government employees mutually Aided Cooperative House Building Society Limited (Regd. No.AMC/KNA/DCO/2016/122), Vijayawada that the Society is proposed to convene the General body meeting for the purpose of placing Inquiry report duly following Sec 31(a) of AP MACS Act 1995. The meeting is scheduled on **14th day September 2024 (Second Saturday) at 11.45 A.M. at CA Convention Centre, Guntupalli Village** (on Vijayawada - Hyderabad National High way), NTR District. The meeting notice along with agenda are under dispatch to all members of the Society through Register post. Therefore, all the members of the Society are requested to attend the General Body meeting on the date, time, venue specified above and make it grand success.

Note: (1) Please contact the Society Registered office for any other queries.
(2) Only eligible members of the Society will be permitted in to meeting hall.
(3) The Proxy/representative/family members/ or any other person on behalf of the member including terminated members will not be permitted in to meeting hall.
(4) The entry in to meeting hall is subject to proof of identity I.e., identity card issued by the Society/ (or) issued by any competent authority, subject to verification of observer appointed for the purpose.

Sd/- Addala Subba Raju
PRESIDENT

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గవర్నర్‌పేట బ్రాంచి : 27-18-85, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ - 520002

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST
డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీతలు : శ్రీమతి పెరికల క్రిస్టిన , తండ్రి : పి. క్రిస్టోఫర్, 47-1-14, బెట్టి జూబిలీ హోమ్, లూర్ధునగర్, విజయవాడ-520004. 2) శ్రీ క్రిస్టోఫర్ పెరికల, (కో-ఆబ్లిగెంట్) తండ్రి : దావీదు, డోర్ నెం. 47-1-14, బెట్టి జూబిలీ హౌస్, లూర్ధు నగర్, గుణదల, విజయవాడ-520004. 3) శ్రీ పాల్ పెరికల, (కో-ఆబ్లిగెంట్) తండ్రి : దావీదు, డి.నెం. 47-4-22, లూర్ధు నగర్, గుణదల, విజయవాడ-520004.

నేచర్ ఆఫ్ లిమిట్	అమౌంట్ మంజూరు (రూ. లక్షల్లో)	బకాయి మొత్తము (రూ.) ది. 13-08-2024
Education Loan 129630100023178	రూ. 20,00,000/-	Rs. 25,43,713.56/-
SBGEN 129610100037782		Rs. 72,556.00/-

ప్రాథమిక హామీ : కృష్ణా జిల్లా, విజయవాడ, గుణదల ఎస్ఆర్ఓ, నాగార్జున నగర్, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, పంటకాలువ రోడ్డు, మున్సిపల్ వార్డు నెం. 32, అసిస్ట్ నెం. 625507, డోర్ నెం. 48-13-1ఎ, ఆర్.ఎస్.నెం. 326/2ఎ వద్ద 119 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి ఎ.సి. రూఫ్ షెడ్. ఆస్తికి హద్దులు : తూర్పు : పంటకాలువ రోడ్డు - 37.0 అ॥, దక్షిణం : యేలేశ్వరపు సూర్యకుమారి గారి ఆస్తి, పడమర : జంధ్యాల నాగలక్ష్మమ్మ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, ఉత్తరం : జొన్నవిత్తుల కుటుంబ సుబ్బారావు గారి ఆస్తి.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు ఎడ్యుకేషన్ లోన్ ఖాతా క్రింద మా గవర్నర్‌పేట బ్రాంచి (01451) వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను ది. 13-08-2024న నిరర్ధక ఆస్తిగా (NPA) వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 19-08-2024 — సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Piramal Finance
సిఐఎన్: L65910MH1984PLC032639
రిజిస్టర్డు ఆఫీసు: యూనిట్ నం. 601, 6వ అంతస్తు, పిరమల్ అమితీ బిల్డింగ్, పిరమల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కామని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్ల (వెస్ట్), ముంబయి-400070, టెలి: +91 22 3802 4000.
బ్రాంచి ఆఫీసు: డోర్ నం.7-1-615, 616 & 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500016, తెలంగాణ.
సంప్రదించాల్సిన వ్యక్తి: 1. దుర్గా విజయ ప్రసాద్ వానచర్ల-9493330003, 2. రమణ రావు-9849271633, 3. విశాల్ కెటెలె-9584966653.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన- తాజా అమ్మకం

పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో డిహెచ్ఎఫ్ఎల్‌గా పేరుగలది) యొక్క అధీకృత అధికారిచే ఇందు దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్ స్వాధీనం అనుసరించి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాల రికవరీ కొరకు, క్రింది సంతకందారు ఇందు దిగువ వివరించినట్లు స్థిరాస్తులను కొనుట కొరకు ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, ఏదైతే భౌతికంగా స్వాధీనంచేసుకొన్నారు, "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన ఆస్తి విక్రయించబడుతుంది, ఏవైతే, వివరాలు ఇందు దిగువ ఇవ్వబడినవి:

లోన్ కోడ్/బ్రాంచి/ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు	డిమాండ్ నోటీసు తేది& మొత్తాలు	ఆస్తి చిరునామా-ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ (ఇఎండి)(ఆర్‌పిలో 10%)	బకాయి మొత్తాలు (26.08.2024)
లోన్ కోడ్ నం. 02400005882, విజయవాడ (బ్రాంచి), ధరహాస మణికంఠ పెనుగొండ (రుణగ్రహీత), గణపతి పెనుగొండ (సహ-రుణగ్రహీత-1)	తేది: 29.06.2021, రూ. 22,19,542/- (రూపాయలు ఇరువై రెండు లక్షల పందొమ్మిది వేల ఐదు వందల నలభై రెండు మాత్రమే)	గన్నవరం, విజయవాడ, కృష్ణా, ఆం.ప్ర.-521101 వద్ద సెయింట్ జాన్స్ స్కూల్ అతి దగ్గరలో దవాజిగూడెం రోడ్, శ్రీకార హైట్స్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నం.101, డోర్ నం.1-106- విస్తీర్ణం కలిగిన ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఈ ఫ్లాట్ 101 & ఫ్లాట్ నం.102 మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఉమ్మడి కారిడార్, లిఫ్టు & మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై.	రూ. 25,00,000/- (రూపాయలు ఇరువై ఐదు లక్షలు మాత్రమే)	రూ. 2,50,000/- (రూపాయలు రెండు లక్షల యాభై వేలు మాత్రమే)	రూ. 37,22,940/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఇరువై రెండు వేల తొమ్మిది వందల నలభై మాత్రమే)

ఇ-వేలం తేది: 08.10.2024, ఉ॥11.00గం.ల నుండి మ॥ 2.00గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుట కొరకు చివరి తేది: 07.10.2024న, సా॥4.00గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& షరతుల కొరకు, దయచేసి www.piramalfinance.com/e-Auction.html లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి లేదా piramal.auction@piramal.com పై మాకు ఇమెయిల్ చేయవచ్చును.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సార్ఫసీ యాక్ట్ క్రింద చట్టబద్ద 15 రోజుల అమ్మకపు ప్రకటన

పై పేర్కొన్న రుణగ్రహీత/ హామీదారులు వేలం తేదికి ముందు తేది వరకు వేసిన వడ్డీతో పూర్తిగా నోటీసు యొక్క సెక్షన్ 13(2)లో పేర్కొన్నట్లు మొత్తాలను చెల్లించవలసిందిగా ఇందుమూలంగా గమనించగలరు, ఏదైతే విఫలం చెందినచో ఆస్తిని వేలంవేయుట/అమ్మకం నిర్వహించి రికవరీచేయబడుతుంది మరియు ఏవేని మిగతా బకాయి ఉన్నచో రుణగ్రహీత/ హామీదారు నుండి వడ్డీ మరియు ఖర్చులతోసహా రికవర్‌చేయబడుతుంది.

తేది: 29.08.2024,
ప్రదేశం: ఆం.ప్ర.
సం/- (అధీకృత అధికారి)
పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

దులీప్ ట్రోఫీ నిర్వహణకు పటిష్ట భద్రత

ప్రజాశక్తి-అనంతపురం

ఆర్‌డిటి అనంత క్రీడా మైదానంలో జరగనున్న "దులీప్ ట్రోఫీ" నిర్వహణ కోసం చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను ఎస్‌పి పి.జగదీష్ బుధవారం పరిశీలించారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి భద్రతా ఏర్పాట్లపై ఎస్‌పి చర్చించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ టోర్నీలో ఎలాంటి భద్రతాపరమైన లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎస్‌పితో పాటు ఆర్‌డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, రాప్తాడు సిఐ శ్రీహర్ష, దులీప్ ట్రోఫీ కార్యనిర్వాహక కార్యదర్శి షాబుద్దీన్, ఆర్‌డిటి డైరెక్టర్ సాయికృష్ణ, ఎసిఎ వెన్యూ మేనేజర్ ఆదిత్య వర్మ, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మధు ఆచారి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తగ్గిన గోదావరి నీటిమట్టం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టులో గోదావరి నీటిమట్టం బుధవారం సాయంత్రానికి స్వల్పంగా తగ్గింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే నుంచి 3,83,373 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు స్పిల్ వే ఎగువన 29.370 మీటర్లు, స్పిల్ వే దిగువన 19,820 మీటర్ల నీటిమట్టం నమోదైనట్లు ఇఇ పి.వెంకటరమణ తెలిపారు. ఎల్ఎన్‌డిపేట రిజర్వాయర్ నుంచి 120 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేసినట్లు రిజర్వాయర్ సిబ్బంది తెలిపారు.

అపార నష్టం

- అధిక వర్షాలకు 10,767.5 ఎకరాల్లో పంట నష్టం
- ప్రాథమిక అంచనా వేసిన వ్యవసాయ శాఖ

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

వ్యవసాయ రంగం రోజు రోజుకు కుదేలవుతోంది. ఒక ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టం. ఇంకొక ఏడాది అతివృష్టి వల్ల నష్టం అన్ని బాగుంటే గిట్టుబాటు ధర లేక నష్టం ఇలా ప్రతిసారి రైతులు తీవ్ర నష్టాలను చూస్తున్నారు. పెరుగుతున్న నష్టాలు, భారమవుతున్న వడ్డీలతో బలన్మరణాలు చేసుకుంటున్నారు. పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడం, నాణ్యమైన విత్తనాన్ని అందక, మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేక రైతాంగం తీవ్ర నష్టాల పాలవుతుంది. ప్రభుత్వాలు మారుతున్నా రైతన్నను ఆదుకునే నాథుడు కరువయ్యారు. ప్రస్తుత ప్రభుత్వం రైతాంగాన్ని అదుకుంటుందనే ఆశలు రైతుల్లో చిగురిస్తున్నాయి.

10,767.5 ఎకరాల్లో పంట నష్టం

ఆగస్టు నెలలో కురిసిన అధిక వర్షాలకు జిల్లాలో దాదాపు 10,767.5 ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయి. ఈ నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపారు. రావాల్సిన నష్టపరిహారం, సున్నావడ్డీ రుణాలు, రైతు భరోసా లాంటి పథకాలు చేతికి రాకపోవడం, వేసిన పంటలు కళ్లెదుటే కొట్టుకుపోతుంటే రైతుల గుండెలు ఆగిపోతున్నాయి. వరి 1375 ఎకరాలు, పత్తి 6943.5 ఎకరాలు, వేరుశనగ 592.5, కంది 1600.725 ఎకరాలు, ఆముదం 45 ఎకరాలు, సజ్జ 195, కొర్ర 12.5, ప్రొద్దుతిరుగుడు 5 ఎకరాలలో నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. వాస్తవానికి క్షేత్ర స్థాయిలో ఇంకా ఎక్కువ స్థాయిలో పంటలు దెబ్బతిన్నాయని రైతులు తెలుపుతున్నారు. ఈ పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందా ? లేక కాగితాలకు పరిమితం అవుతుందా ? అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సమయానికి కురవని వర్షం

నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారంలో వచ్చినా రైతులకు ఆశించిన స్థాయిలో వర్షం కురువలేదు. జులైలో దాదాపు 37 శాతం లోటు వర్షపాతం నమోదవ్వడంతో సకాలంలో పంటలు సాగు కాలేదు. జూన్ నెలలో వేసిన పంటలకు వర్షపాతం లేనందున మొలక దశలోనే వాడుముఖం పట్టాయి. ఇలా రైతులకు తీవ్ర నష్టాలు వెంటాడుతున్నాయి. ఖరీఫ్ సాదారణ సాగు 10,48,052.5 ఎకరాలు కాగా ప్రస్తుతం 7,85, 810 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

మరమగ్గాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

ప్రజాశక్తి- సోమందేపల్లి

సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని మరమగ్గాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. 11 రకాల చేనేత వస్త్రాలు మరమగ్గాలపై తయారు చేయకూడదన్న నిబంధనలకు విరుద్ధంగా మరమగ్గాలపై చేనేత చీరలు తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ రాజారావు, రీజినల్ ఆఫీసర్ మనోహర్, టెక్నికల్ సూపరింటెండెంట్ షణ్ముఖం, అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, డెవలప్‌మెంట్ ఆఫీసర్ భాస్కర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. సోమందేపల్లిలోని పలు మగ్గాలను తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా చీరలు తయారు చేస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. మరమగాలపై చట్ట వ్యతిరేకంగా చేనేత వస్త్రాలు తయారు చేయిస్తే సంబంధిత వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా మగ్గాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పన్ను పక్కదారి

- వసూలు చేసిందెంత... జేబుల్లోకి చేరిందెంత..!
- పంచాయతీల్లో పన్నుల వసూళ్లపై ఆరోపణలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆస్తిపన్ను, ఇతర పన్నుల డిమాండ్ కలిపి మొత్తం రూ.16.1 కోటికాగా, అంతకు మునుపు బకాయి రూ.5.3 కోట్లు మొత్తం కలిపి 21.4 కోట్లు పన్ను రూపంలో వసూలు కావాల్సి ఉంది. ఆ ఏడాది మొత్తం కలిపి వసూలైంది కేవలం రూ.11 కోట్లు మాత్రమే. అందులో పాత బకాయి రూ2.25 కోట్లు, ఆర్థిక సంవత్సరం వసూలైంది రూ.8.78 కోట్లు మొత్తం రూ.11 కోట్లు వసూలయ్యాయి. తక్కినవి రూ.10.4 కోట్లు బకాయిలుగా ఉండిపోయాయి. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరంలో బకాయి రూ.10.9 కోట్లుకాగా, రూ.16.7 కోట్లు కలిపి మొత్తం రూ.27.6 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా జులై ఆఖరు వరకు రూ.2.13 కోట్లు వసలయ్యాయి. తక్కినవి పెండింగులోనున్నాయి. ఇంకా రూ.17.1 కోట్లు వసూలవ్వాల్సి ఉంది. ఇందులో బకాయిగా వసూలవని దానిలో అత్యధికం వసూలై కొద్ది మంది నేతల జేబుల్లోకి చేరిందన్న ఆరోపణలున్నాయి.

కొంత సొమ్ము బ్యాంకు ఖాతాల్లోనే

ఆస్తి పన్నుగా వసూలైన డబ్బులను ప్రత్యేకంగా హెచ్‌డిఎఫ్‌సి ఖాతాల్లో జమ చేయాలని గతంలో ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఆ రకంగా డబ్బులు ఆయా ఖాతాల్లో జమ చేశారు. దాని తరువాత ప్రభుత్వ ఖాతాకు మార్చాల్సి ఉంటుంది. అది చేయకుండా ఆ ఖాతాల్లో డబ్బులు ఉండిపోయినట్టు సమాచారం. ఈ రకంగా రావాల్సిన డబ్బులను సొంత జేబుల్లోకి మార్చి కొంత, మరికొంత బ్యాంకు ఖాతాల్లో నిరర్థకంగా ఉండిపోయినట్టు సమాచారం. ఒకవైపు గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడింది. కనీసం మురుగునీటి వ్యవస్థను మెరుగుపరిచే అవకాశం లేకుండా ఉంది. సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న సమయంలో వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన పారిశుధ్య పనులు కూడా చేపట్టిన దాఖలాల్లేవు. ఇలాంటి సమయంలో వసూలైన పన్నులు కూడా పక్కదారి పడుతుండడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతన్నాయి.

నాయుడుపేట గురుకుల విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి - నాయుడుపేట

జులై నెలలో నాయుడుపేట గురుకుల పాఠశాలలో 150 మంది విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విషయం మరువక ముందే, మళ్లీ మరో 11 మంది విద్యార్థులు మంగళవారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో అసలు గురుకుల పాఠశాలలో ఏం జరుగుతోంది అంటూ విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. మంగళవారం 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైతే విషయం బయటకు రాకుండా సిబ్బంది గుట్టుచప్పుడు కాకుండా తల్లిదండ్రులను పిలిపించి ఇళ్లకు పంపేశారు. బయట ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుని, ఆరోగ్యం కుదుట పడిన తరువాత రమ్మని చెప్పడం గమనార్హం. విద్యార్థులను ఎందుకు పంపిస్తున్నారని ఉపాధ్యాయులను ప్రశ్నించగా ముందస్తుగా వినాయక చవితి సెలవులు ఇచ్చేస్తుండటం గమనార్హం. విద్యార్థి సంఘాల చొరవతో విషయం బయటకు రావడంతో చేసేది లేక విషయాన్ని బయట పెట్టారు. విషయం తెలిసిన తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ గురుకుల పాఠశాలను పరిశీలించారు.

కాశ్మీర్ ఎన్నికల బరిలో కోటీశ్వరులు

- అన్ని పార్టీల్లోనూ సంపన్నులు..నేరచరితులు
- విద్యావంతులు అంతంతే..

శ్రీనగర్ : చట్టసభల్లో అడుగుపెడుతున్న ప్రజాప్రతినిధులు తీరు మారుతోంది. గతంలో సమాజసేవనో..లేక ప్రజల అభిమానాన్ని చూరగొన్నవారు ఎమ్మెల్యేలు..ఎంపీలుగా ఎన్నికయ్యారు. కానీ ఇపుడు కోటీశ్వరులు.. నేరచరితులకే పార్టీలు అక్కున చేర్చుకుంటున్నాయి. వారికే సీట్లు ఇస్తున్నాయి. ఇక ఓటరు కూడా మందు,మనీ, బిర్యానీల అలవాటపడటం మెదలెయ్యాక..రాజకీయాలు మరింతగా దిగజారాయని స్పష్టమవుతోంది. ఇపుడు జమ్మూకాశ్మీర్ ఎన్నికల్లోనూ అదే తీరు కనిపిస్తోంది. దశాబ్దకాలం తర్వాత జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, ఎన్‌సీ, పీడీపీల నుంచి కోటీశ్వరులైన అభ్యర్థులు ఉన్నారు. ఆప్‌కి చెందిన మహారాజ్‌పై ఆరు కేసులు, పీడీపీకి చెందిన ఇంతియాజ్‌పై ఒక కేసు నమోదైంది.

ఎక్కడెక్కడ...?

దోడా, రాంబన్, బనిహాల్ స్థానాల నుంచి పీడీపీ, కాంగ్రెస్ అభ్యర్థులు కోటీశ్వరులే బరిలోకి దిగారు. ఎన్‌సీ అభ్యర్థి వద్ద సంపద లేకపోయినా.. ఆప్ అభ్యర్థి మాత్రం ఆరు కేసులతో అగ్రస్థానంలో ఉన్నారు. పీడీపీ అభ్యర్థిపై ఇతను నామినేషన్ దాఖలు చేశారు.

దోడా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్‌సీ టికెట్‌పై అహ్మద్ మానన్ బండే తన నామినేషన్‌లో 12వ తరగతి ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అతని వద్ద రూ.20వేలు నగదు, భార్య వద్ద రూ.10వేలు, చరాస్తులు రూ.41,152, అతని భార్య వద్ద రూ.7,24,679, మొత్తం రూ.85 లక్షల విలువైన స్థిరాస్తులతో పాటు ప్రస్తుతం రూ.75 లక్షల విలువైన 16.75 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నాయి.

కాంగ్రెస్ టికెట్‌పై రాంబన్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన రియాజ్ అహమ్ 10వ తరగతి పాస్ అయ్యారు. ఆయనకు రూ.1,75,53,950 విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. భార్య పేరిట రూ.26 లక్షల 90 వేల ఆస్తి ఉంది. డీపీఏపీ నుంచి దోడా నుంచి పోటీ చేసిన అబ్దుల్ మజీద్ వానీ రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. కోటి రూపాయలకు పైగా విలువైన చరాస్తులకు యజమాని. భార్యకు రూ.20 లక్షల 40 వేల ఆస్తులున్నాయి.

66.14 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. రూ.3.50 కోట్ల విలువైన 4.1 సెంట్ల వ్యవసాయేతర భూమి ఉంది. మొత్తం మీద రూ.7.40 కోట్ల విలువైన స్థిరాస్తిని వానీ కలిగి ఉన్నాడు. 10వ తరగతి పాస్ అయిన అబ్దుల్ మజీద్ వార్షిక ఆదాయం రూ.9,63,230.

ప్రభుత్వ వ్యవస్థ పనితీరును వ్యతిరేకిస్తూ ఎప్పుడూ వార్తల్లో నిలిచే మహారాజ్ దిన్ ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. చర ఆస్తులుగా బ్యాంకు ఖాతాలో రూ.29,070 ఉంది. అతనిపై ఆరు కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేయడం, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శనలు వంటి కేసులు ఇందులో ఉన్నాయి.

మహరాజ్ దీన్ 2012లో జమ్మూ యూనివర్సిటీ నుంచి ఎంఏ ఉత్తీర్ణత సాధించారు. బనిహాల్ నుంచి పీడీపీ టికెట్‌పై నామినేషన్ దాఖలు చేసిన ఇంతియాజ్ అహ్మద్ షాన్ కోట్ల ఆస్తికి యజమాని. అతనిపై 2008లో గూల్ పోలీస్ స్టేషన్‌లో మహిళపై దాడి, అల్లర్లు, బెదిరింపుల కింద ఎఫ్ఐఆర్ నమోదైంది. 89 నమోదైంది.

కమిషన్‌కు సమర్పించిన ఆస్తుల పత్రంలో షాన్ తన మొత్తం ఆస్తులు రూ.7 కోట్ల 76 లక్షల 15 వేల 22గా పేర్కొన్నాడు. భార్య ఆస్తుల విలువ రూ.9 లక్షల 9 వేల 767. షాన్‌కు రూ.1.95 కోట్ల విలువైన వ్యవసాయ భూమి ఉంది.

బీజేపీ అభ్యర్థి పదర్ నాగసేని, ఇంద్రవాల్ కాంగ్రెస్ అభ్యర్థి కోటీశ్వరులే..

.కిష్త్వార్ స్థానం నుంచి బీజేపీ నుంచి నామినేషన్ దాఖలు చేసిన షగుణ్ పరిహార్ తొలిసారి రాజకీయాల్లోకి వచ్చారు. ఆమె అమరవీరుడు అజిత్ పరిహార్ కుమార్తె. పంజాబ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ నుంచి ఎంటెక్ చేశారు. ప్రస్తుతం ఆయన పేరిట రూ.2.40 లక్షల చరాస్తులు, రూ.90 లక్షల స్థిరాస్తులు ఉన్నాయి.

కిష్త్వార్‌లోని పదర్ నాగసేని స్థానం నుంచి ఎన్‌సీ అభ్యర్థి పూజా ఠాకూర్ ఎంబీఈడీ చేశారు. ఆమె పేరిట రూ.25.60 లక్షలు, భర్త వద్ద రూ.25.35 లక్షల చరాస్తులు ఉన్నాయి. దంపతుల పేరిట ఎలాంటి స్థిరాస్తి లేదు.

సునీల్ కుమార్ శర్మ, పదర్ నాగసేని నుంచి బీజేపీ అభ్యర్థి కిష్త్వార్ మాజీ ఎమ్మెల్యే , మంత్రి కూడా ఉన్నారు. ప్రస్తుతం అతని వద్ద రూ.5 లక్షల 44 వేల విలువైన నగలు రూ.16 లక్షల 17 వేల 93 ఉన్నాయి. భార్య వద్ద రూ.27 లక్షల 20 వేల విలువైన నగలు, రూ.46 లక్షల 47 వేల 566 విలువైన స్థిరాస్తి ఉన్నాయి. ఆయనకు రూ.2.97 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి.

ఇంద్రావాల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గులాం మహ్మద్ సరూరి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం అతని వద్ద రూ.2,50,656 విలువైన చరాస్తులు ఉండగా, అతని భార్యకు రూ.26,86,231 చరాస్తులు ఉన్నాయి. రూ.5 కోట్ల 19 లక్షల 24 వేల 450 విలువైన స్థిరాస్తి ఉంది. భార్య పేరిట రూ.84 లక్షల 7 వేల 755 విలువైన స్థిరాస్తి ఉంది.

రాంబన్ బనిహాల్ కోటి భర్త అభ్యర్థి

రాంబన్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ అభ్యర్థి రాకేష్ సింగ్ బీసీఏ గ్రాడ్యుయేట్. రూ.6 లక్షల విలువైన ఆభరణాలతో కలిపి రూ.13,45,11,912 విలువైన చరాస్తులు, ఆయన భార్య వద్ద రూ.60 లక్షల విలువైన నగలు కలిపి రూ.76,50,000 చరాస్తులు ఉన్నాయి. రాకేష్ సింగ్ కు కూడా రూ.4.50 కోట్ల స్థిరాస్తి ఉంది.

అదేవిధంగా, నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన అర్జున్ సింగ్ రాజు రాంబన్ సీటు నుంచి బీఏఎల్ఎల్‌బీ చేశారు. ఆయనకు రూ.3.5 లక్షల విలువైన నగలు కలిపి రూ.13,20,000, ఆయన భార్య వద్ద రూ.7 లక్షల విలువైన ఆభరణాలతో కలిపి రూ.20,99,106 చరాస్తులు ఉన్నాయి.

2012లో ఉత్తరప్రదేశ్ మోడల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు బనిహాల్ నుంచి వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న కాంగ్రెస్ వికార్ రసూల్ వానీపై కేసు నమోదైంది. ఆయనకు రూ.25,80,205 విలువైన చరాస్తులు, ఆయన భార్య వద్ద రూ.35 లక్షల విలువైన ఆభరణాలు కలిపి రూ.37,48,513 విలువైన చరాస్తులు ఉన్నాయి. రూ.2,50,74,111 విలువైన స్థిరాస్తి ఉంది. భార్య పేరిట రూ.9,95,415 విలువైన స్థిరాస్తి ఉంది.

దక్షిణ కాశ్మీర్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల్లో గులాం అహ్మద్ మీర్ అత్యంత ధనవంతుడు.

దక్షిణ కాశ్మీర్‌లోని దుర్రు నుంచి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల్లో కాంగ్రెస్‌కు చెందిన గులాం అహ్మద్ మీర్ అత్యంత ధనవంతుడు. ఆయనకు రూ.15.80 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయి. అబ్దుల్ రెహమాన్ వీరికి రూ.2.30 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. హస్నైన్ మసూదీకి రూ.1.75 కోట్లు, ఇల్తిజా ముఫ్తీకి రూ.28 లక్షల విలువైన చరాస్తులు, రూ.25 లక్షల విలువైన బంగారం ఉన్నాయి. వహీద్ ఉర్ రెహ్మాన్ పర్రా ఆస్తుల విలువ రూ.2.58 కోట్లు.

భాదేర్వా , దోడాలో కాంగ్రెస్-ఎన్‌సీకి అత్యధిక విద్యావంతులైన అభ్యర్థులు

భదర్వా స్థానం నుంచి ఎన్‌సీ అభ్యర్థి మెహబూబ్ ఇక్బాల్ కెమిస్ట్రీలో ఎంఎస్సీ. ఓ ప్రభుత్వ అధికారి ఆదేశాలను బేఖాతరు చేయడం, రోష్నీ చట్టంలోని అక్రమాలపై రెండు కేసులు నమోదయ్యాయి. ఆయన వద్ద రూ.2.08 కోట్లు, భార్య విలువ రూ.1.94 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నాయి. ప్రస్తుతం ఆయనకు రూ.5.2 కోట్లు, రూ.1.29 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి.

అదేవిధంగా, దోడా వెస్ట్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ప్రదీప్ కుమార్ ఆంగ్లంలో పీహెచ్‌డీ. ప్రస్తుతం అతని వద్ద రూ.28,06,639 విలువ చేసే చరాస్తులు, ఏడు లక్షల విలువైన ఆభరణాలు సహా రూ.1.70 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయి. భార్య వద్ద రూ.44,65,400 విలువ చేసే చరాస్తులు, రూ.35 లక్షల విలువైన స్థిరాస్తులతో పాటు రూ.42 లక్షల విలువైన ఆభరణాలు ఉన్నాయి. ఆ దంపతులకు రూ.50 లక్షల రుణం కూడా ఉంది.

బీజేపీ టికెట్‌పై దోడా వెస్ట్ నుంచి పోటీ చేస్తున్న శక్తి రాజ్ పరిహార్ 12వ తరగతి పాసయ్యారు. ఆమెకు రూ.55,25,000 విలువైన ఆభరణాలతో పాటు రూ.1,49,61,383 విలువైన చరాస్తులు ఉన్నాయి. భార్య వద్ద రూ.54 లక్షల విలువైన నగలతోపాటు రూ.89,44,635 విలువైన చరాస్తులు ఉన్నాయి. ఇది కాకుండా పరిహార్ రూ.1,85,50 వేల విలువైన స్థిరాస్తికి యజమాని. భార్య పేరిట రూ.7,93,750 విలువైన స్థిరాస్తి ఉంది.

భూ నిర్వాసితులను విస్మరించడం దుర్మార్గం

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్
- పదిరోజుల్లో పరిష్కరిస్తామని డిఆర్ఒ హామీ
- అధికారుల హామీతో నిర్వాసితుల ఆందోళన విరమణ

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

సాగు భూములను నాసన్, బెల్ పరిశ్రమల కోసం ఇచ్చిన భూ నిర్వాసితులకు ఇప్పటికీ పునరావాసం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం సిగ్గుచేటని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ విమర్శించారు. భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో బుధవారం రెండవ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్, మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దిల్షాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేసి ఆదర్శంగా ఉండాల్సిన జిల్లా స్థాయి అధికారులు... నిర్వాసితులకు పునరావాసం ఇవ్వకపోవడం సరికాదన్నారు. మూడు సంవత్సరాల నుంచి అడుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. పాలకులు మాటలు చెప్పడం కాకుండా ఆచరణలో నిర్వాసితులకు పునరావాసం ఇచ్చేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక మంత్రికి నియోజకవర్గంలో అన్ని సమస్యలూ కనిపిస్తున్నా నిర్వాసితుల సమస్యలు కనిపించకపోవడం విచారకరమన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు సిపిఎం అండగా ఉండి పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో నిర్వాసితులు డిఎఒ గిరికి వినతిపత్రం అందించారు. ఈ సమస్యను ఫోన్ ద్వారా డిఆర్ఒ భాగ్యరేఖ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన డిఆర్ఒ పది రోజుల్లో నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అధికారి హామీ మేరకు ఆందోళన కార్యక్రమాన్ని తాత్కాలికంగా విరమించారు. పది రోజుల్లోపు సమస్య పరిష్కారం కాకపోతే నిర్వాసితులతో కలిసి పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొండా వెంకటేశులు, సిపిఎం నాయకులు రామాంజనేయులు, భూ నిర్వాసితులు వెంకట లక్ష్మమ్మ, అచ్చమ్మ, వెంకటరామిరెడ్డి, వెంకట్రాముడు, గంగమ్మ, నరసమ్మ, కదిరప్ప, మారుతి పాల్గొన్నారు.

మధ్యవర్తిగా వస్తే...!

- స్థల వివాదంలో సమీప బంధువు దారుణ హత్య
- దంపతులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - భీమడోలు (ఏలూరు జిల్లా)

ఏలూరు జిల్లా భీమడోలు మండలం అర్జావారిగూడెంలో కుమార్తె, తండ్రి మధ్య తలెత్తిన ఆస్తి వివాదం మధ్యవర్తిగా వచ్చిన మేనమామను బలిగొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అర్జావారిగూడెం గ్రామానికి చెందిన తడపల దుర్గారావు కుమార్తె పూజారాణి, అదే ప్రాంతానికి చెందిన మోజేస్ ప్రేమించి వివాహం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆస్తిగా ఉన్న ఒక ఇంటి స్థలం విషయంలో కుమార్తె, తండ్రి మధ్య వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం దుర్గారావు కుమార్తె, ఆమె భర్తపై దుర్గారావు కుటుంబీకులు దాడి చేశారు. ఈ ఘర్షణలో పూజారాణి భర్తకు గాయాలయ్యాయి. దీంతో వివాదాన్ని సర్దుబాటు చేసేందుకు పూజారాణి మేనమామ చేబత్తిన కృష్ణ ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న దుర్గారావు సోదరుడు వెంకటేశ్వరరావు ఇంట్లోకి వెళ్లి కోత కత్తి తెచ్చి వారిపై దాడి చేశారు.

ఈ దాడిలో అక్కడే ఉన్న మధ్యవర్తి మేనమామ కృష్ణ అక్కడికక్కడే మరణించాడు. తీవ్రంగా గాయపడిన పూజారాణి, ఆమె భర్త మోజెస్‌ను 108 వాహనంలో ఏలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పూజారాణి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ప్రయివేటు వైద్యశాలకు తరలించారు. సంఘటనా స్థలాన్ని భీమడోలు సిఐ రవికుమార్, ఎస్ఐ సుధాకర్ సందర్శించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

పిల్లలు చదివింది మర్చిపోకుండా...

జీవన the family

చిన్నారులు ఎంచక్కా బడికి వెళుతున్నారు. హోంవర్కులతో బిజీగా గడుపుతున్నారు. అయితే తల్లిదండ్రులను ఇప్పుడు తెగ గాబరా పెడుతున్న విషయమేమంటే, పిల్లలు క్లాసు రూంలో చదివింది సరిగ్గా గుర్తుపెట్టుకోలేకపోతున్నారు. ఒక తరగతిలోని విద్యార్థులందరికీ ఒకే ఉపాధ్యాయుడు, ఒకే పాఠాన్ని, ఒకే విధంగా బోధిస్తారు. పరీక్షలోనూ అందరికీ ఒకే విధమైన ప్రశ్నాపత్రం ఉంటుంది. అందరూ అవే సమాధానాలు రాయాలి. అయితే, అందరికీ ఒకే మార్కులు ఎందుకు రావు? అంటే, దీనికి అనేక కారణాలున్నాయి. అందులో చాలా సాధారణమైనది, ముఖ్యమైనది.. చదివిన విషయాలు గుర్తుంచుకోలేకపోవడం. పిల్లలు ఈ సమస్యను అధిగమించాలంటే ముఖ్యంగా తల్లిదండ్రులు వారిని చదివించేటప్పుడు కొన్ని పద్ధతులపై శ్రద్ధ పెట్టాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఫ్లో ఛార్ట్, కీలక పదాల నమోదు : పిల్లలు చదివిన వాటిని గుర్తుకు తెచ్చుకోలేనప్పుడు, పరీక్షలో సరైన సమాధానం రాయడం కష్టమవుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, చదివేటప్పుడు ప్రతి సమాధానానికి కొన్ని కీలక పదాలను నోట్ చేసుకొని, వాటిని గుర్తుంచుకునే అలవాటు చేయాలి. పరీక్షలో సమాధానం రాయబోతున్నప్పుడు ఆ కీలక పదాలను గుర్తుకు తెచ్చుకుంటే సరిపోతుంది. అప్పుడు పూర్తి సమాధానాన్ని మర్చిపోకుండా రాయగలుగుతారు. ముఖ్యమైన పాఠాలు, విషయాలకు సంబంధించిన ఫ్లో చార్టులను వారితోనే తయారు చేయించాలి. పిల్లలు ఈ ఫ్లోచార్టులు, కీవర్డ్స్ ద్వారా పాఠాలను గుర్తు తెచ్చుకోవడం సులభమవుతుంది.

క్షుణ్ణంగా చదివించడం : పిల్లలు పాఠాలను ఇంట్లో ప్రతిరోజూ చదివే అలవాటును పెంచాలి. ఆరోజు పాఠశాలలో బోధించిన పాఠాలను ఇంటివద్ద రివైజ్ చేయించాలి. ఇది పాఠాన్ని సులభంగా అర్థం చేసుకోవడానికి, బాగా గుర్తుంచుకోవడానికి సహాయపడుతుంది.

సరైన ఆహారం, విశ్రాంతి :

ముఖ్యంగా పరీక్షల సమయంలో పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఇది సరైన జీవక్రియలో సహాయపడుతుంది. తద్వారా జ్ఞాపకశక్తి, చురుకుదనం పెరుగుతాయి. పిల్లలను అన్ని రకాల తాజా పండ్లు, కూరగాయలు తినేలా అలవాటు చేయాలి. జంక్‌ఫుడ్‌కు పూర్తిగా దూరం చేయాలి. కంటినిండా నిద్ర పోయేలా చూడాలి. మంచి నిద్ర పిల్లలకు చదువుపై ఉండే భయాన్ని తగ్గించడంలోనూ సహాయపడుతుంది.

రాయించడం : పిల్లలను పరీక్షలకు సిద్ధం చేసేటప్పుడు తప్పనిసరిగా వారిచేత చదవడం మాత్రమే కాదు, సమాధానాలు రాయడం సాధన చేయించాలి. ఒకసారి అర్థం చేసుకొని చదివిన సమాధానాన్ని, చూడకుండా రాసుకుంటే ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

సందేహాల నివృత్తి : టీచర్ పాఠం చెబుతున్నప్పుడు గాని, ఇతర సందర్భాల్లో పిల్లలకు సందేహం ఉంటే, అది ఎంత చిన్నదైనా వెంటనే టీచర్‌ను అడిగి నివృత్తి చేసుకోవాలని ప్రోత్సహించాలి. అర్థం కాని అంశాన్ని వెంటనే అడిగి తెలుసుకోకపోతే పాఠం ఎంత చదివినా గుర్తుండదనే విషయాన్ని వారికి వివరించాలి. క్లాస్‌మేట్స్‌తో చర్చించినా కొన్ని సందర్భాల్లో సందేహాలు తీరతాయి. చర్చల్లో బయటపడిన కొత్త అంశాల గురించీ పిల్లలందరూ టీచర్‌ని అడిగి తెలుసుకుంటారు.

విద్యార్థే టీచర్‌గా : పిల్లలు పాఠాలను సరిగ్గా అర్థం చేసుకోవడానికి, గుర్తుంచుకోవడానికి వారిచేత టీచర్ పాత్ర వేయించాలి. ఆరోజు స్కూల్లో చెప్పిన పాఠాన్ని మీకు నేర్పించమని చెప్పాలి. ఇతరులకు బోధించడం వల్ల పిల్లలకు పాఠంలోని ఏ అంశాలపై అవగాహన ఉందో, ఏ అంశాలను ఇంకా నేర్చుకోవాల్సి ఉందో తమకు తాముగా తెలుసుకుంటారు. మీకూ తెలుస్తుంది.

స్నేహితులతో చర్చలు : పిల్లలు చదివిన వాటిని మర్చిపోకుండా నిరోధించడానికి గ్రూప్ స్టడీ సెషన్లు బాగా ఉపయోగపడతాయి. గ్రూప్ స్టడీస్‌లో తాము చదివిన పాఠాలను స్నేహితులతో చర్చించమని చెప్పండి. ఆ చర్చలు తమను తాము మలుచుకునే విధానంలోని లోపాలను గుర్తించేలా చేస్తాయి. తద్వారా వారి లోపాలను సరిచేసుకుంటారు.

ఆత్మవిశ్వాసం

పాఠాలను బాగా అర్థం చేసుకుంటానని, గుర్తుంచుకుంటానని, పరీక్షల్లో సరిగ్గా సమాధానాలు రాస్తానని తనలో తాను ఒక నమ్మకాన్ని ఏర్పరుచుకునేలా ప్రోత్సహించాలి. అప్పుడు వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సానుకూల స్వీయచర్చ విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. ఆత్మవిశ్వాసం లేకపోవడం వల్లే చాలామంది పిల్లలు పరీక్షల్లో రాణించలేకపోతున్నారు.

పప్పుండలతో బలం పుంజుకోండి

శరీరానికి బలం చేకూర్చి రోగనిరోధక శక్తిని పెంచే ఆహార పదార్థాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో బెల్లం, వేరుశనగలు కలిపి చేసే పప్పుండలు చాలా శ్రేష్టమైనవి. ఇవి ఎంతో రుచిగా ఉండడమే కాదు, ఆకలి తీర్చి, శరీరానికి కావాల్సిన శక్తినీ, బలాన్ని ఇస్తాయి. వీటిని రోజూ తింటుంటే రక్తహీనత దూరమవుతుంది. వేరుశనగలో ఫోలిక్ యాసిడ్, ప్రొటీన్లు, బెల్లంలో ఐరన్, కాల్షియం తదితర శరీరానికి కావాల్సిన పోషకాలుంటాయి. పల్లీలు తరచుగా తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. షుగర్ పేషెంట్లు మినహా మిగతావారు రోజుకు 20 గ్రాముల బెల్లం తింటే శరీరానికి మేలు చేస్తుంది.

- ❖ పప్పుండలు లేదా చిక్కీలు తినడం వల్ల మహిళల్లో రుతు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో రక్తప్రసరణ మెరుగవుతుంది. అయితే వీటిని మరీ ఎక్కువగా తినొద్దు.
- ❖ బెల్లం, వేరుశనగల్లో ఉండే కాల్షియం, ఇతర ప్రొటీన్ల వల్ల ఎముకలు, దంతాలు దృఢంగా మారతాయి.
- ❖ పల్లీల్లోని సెలీనియం, బెల్లంలోని మెగ్నీషియం, ఐరన్ కలిసి పునరుత్పత్తి సమస్యలను పరిష్కరించడంలో సహాయం చేస్తాయి.
- ❖ రక్తహీనతని తగ్గించి ఎనీమియా రాకుండా రక్షిస్తాయి. వేరుశనగల్లోని యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుభ్రపరచడంలో సహాయపడతాయి.
- ❖ వేరుశనగల్లోని ఫైబర్, బెల్లంలోని పొటాషియం, మెగ్నీషియం, జింక్, ఐరన్ మెటబాలిజంను మెరుగుపరుస్తాయి.

- ❖ అయితే వీటిని మితంగానే తీసుకోవాలి. ఎక్కువ తింటే మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి.

పోలవరానికి రూ.12 వేల కోట్లు

- ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు
- రాష్ట్రంలో 22 సిటీల్లో 68 ప్రైవేట్ ఎఫ్ఎం ఛానెళ్లు
- కేంద్ర మంత్రి వర్గం ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.12 వేల కోట్లు మంజూరు చేసేందుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి వర్గ సమావేశం అనంతరం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ విషయం వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. పోలవరం కొత్త డయాఫ్రమ్ వాల్ సహా పెరిగిన అంచనా వ్యయానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.. తమ ప్రభుత్వ అభివృద్ధి చూసి తమ పార్టీలోకి వచ్చిన వారికి ఆహ్వానం ఉందని, పార్టీలో చేరేవారు రాజీనామాలు చేసి చేరుతారని అన్నారు. అసెంబ్లీలో ఉన్న మెజారిటీతో ఇకపై రాజ్యసభ స్థానాలు టిడిపికి వస్తాయని తెలిపారు.

ప్రధాని అధ్యక్షతన బుధవారం నాడిక్కడ జరిగిన కేంద్ర మంత్రి వర్గ సమావేశం దేశవ్యాప్తంగా పది రాష్ట్రాల్లో రూ. 28,602 కోట్లతో ఈ పారిశ్రామిక స్మార్ట్ సిటీల ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపిందన్నారు. వీటిలో రెండు ఆంధ్ర ప్రదేశ్‌కు, ఒకటి తెలంగాణకు కేటాయించినట్లు తెలిపారు. కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు , కడప జిల్లాలోని కొప్పర్తిని ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయనున్నారు. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్ (స్మార్ట్ సిటీ) లో ఫేజ్-1 కింద 2,621 ఎకరాల్లో రూ.2,786 కోట్లతో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ స్మార్ట్ సిటీలో మొత్తం రూ. 12 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని, దీనివల్ల 45,071 మందికి ఉపాధి లభిస్తుందని సెలవిచ్చారు. ఈ స్మార్ట్ సిటీలో ఫుడ్ అండ్ బేవరేజెస్, టెక్స్‌టైల్స్, నాన్ మెటాలిక్ మినరల్స్ ప్రొడెక్ట్స్, ఫార్మాస్యుటికల్స్, రబ్బర్ అండ్ ప్లాస్టిక్ ప్రొడక్ట్స్, మిషనరీ అండ్ ఎక్యూప్‌మెంట్స్, బేసిక్ మెటల్స్, కెమికల్స్ అండ్ కెమికల్ ప్రొడక్ట్స్, ఫ్యాబ్రికేటెడ్ మెటల్ ప్రొడక్ట్స్, వేరింగ్ ప్యానల్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రికల్ కాంపొనెంట్స్, ఆటో కాంపొనెంట్స్, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ హర్డ్‌వేర్, జ్యువలరీ, రెన్యూవల్ ఎనర్జీ వంటి వివిధ రకాల పరిశ్రమలు వస్తాయన్నారు. దేశవ్యాపితంగా నెలకొల్పనున్న ఈ 12 స్మార్ట్ సిటీల ద్వారా 10 లక్షల ఉద్యోగావకాశాలు వస్తాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

కడప జిల్లాలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలో 2,595 ఎకరాల్లో రూ. 2,131 కోట్లతో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని, ఈ నోడ్‌లో రూ. 8,860 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని, దీని వల్ల 54,500 మందికి ఉపాధి లభిస్తుందనితెలిపారు. పునరుత్పాదక ఇంధనం, ఇంజనీరింగ్ వస్తువుల, కెమికల్స్, మెటాలిక్ అండ్ నాన్ మెటాలిక్, టెక్స్‌టైల్, ఆటో కాంపోనెంట్ వంటి ఉత్పత్తి రంగ పరిశ్రమలు రానున్నాయన్నారు.

ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుతో పాటు రూ.6456 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 296 కిలోమీటర్ల పొడవున్న 3 ప్రధాన రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులు.. దేశంలో రైలు కనెక్టివిటీని భారీగా మెరుగుపరచనున్నాయన్నారు. అలాగే 2020లో రూ.1 లక్ష కోట్ల బడ్జెట్‌తో ప్రారంభించిన అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌ను విస్తరించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. దీని ద్వారా ప్యాక్ హౌస్‌లు, కోల్డ్ స్టోరేజీ, రిఫ్రిజిరేటెడ్ వాహనాల, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు సదుపాయాలకు కేంద్రం నిధులు అందించనుంది. ఈశాన్య రాష్ట్రాలలో 62 గిగావాట్ల జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేసే అవకాశం ఉన్న హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల అభివద్ధికి ప్రభుత్వం రూ.4,136 కోట్ల ఈక్విటీ మద్దతును ప్రకటించింది.

730 ప్రైవేట్ ఎఫ్ఎం చానెళ్లు

దేశ వ్యాపితంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 234 కొత్త నగరాల్లో 730 ఛానెల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటిలో ఆంధ్ర ప్రదేశ్‌లో 22 పట్టణాల్లో 68 ప్రైవేట్ ఎఫ్ఎం ఛానల్స్ ప్రారంభించనున్నారు. వియజనగరం, శ్రీకాకుళం, అమలాపురం, భీమవరం, ఏలూరు, మచిలీపట్నం, చిలకలూరిపేట, నరసరావుపేట, చీరాల, ఒంగోలు, చిత్తూరు, కడప, ధర్మవరం, గుంతకల్లు, హిందూపురం, మదనపల్లి, అధోని, నంద్యాల, ప్రొద్దుటూరు, తాడిపత్రిల్లో మూడేసి ప్రైవేట్ ఎఫ్ఎం ఛానల్స్ పెట్టనున్నారు. కాకినాడ, కర్నూల్‌లో నాలుగేసి ప్రైవేట్ ఎఫ్ఎం ఛానల్స్ పెట్టనున్నారు.

ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అంటే ఏమిటి?

పారిశ్రామిక, తేలికపాటి వస్తు తయారీ కార్యకలాపాల కోసం ఉద్దేశించిన నిర్ధిష్ట భౌగోళిక ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అంటారు. వ్యాపారానికి అవసరమైన ప్రధాన సేవలు సమర్ధవంతంగా అందించేందుకు ఇవి ఉద్దేశించినవి.

ఢిల్లీ మద్యం కేసులో సిబిఐ ఛార్జ్‌షీట్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సిబిఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌పై విచారణ వాయిదా పడింది. సిబిఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌పై విచారణను సెప్టెంబర్ 11 తేదీకి వాయిదా వేసినట్లు ఢిల్లీ రౌస్ అవెన్యూ ట్రయిల్ కోర్టు న్యాయమూర్తి కావేరి భవేజా బుధవారం తెలిపారు. బుధవారం ట్రయల్ కోర్టు చేపట్టిన విచారణకు ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఇతర నిందితులు వర్చువల్‌గా హాజరయ్యారు. సిబిఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో కొన్ని డాక్యుమెంట్స్ సరిగా లేవని, కోర్టు రికార్డుల నుంచి బెస్ట్ క్వాలిటీతో ఉన్న పత్రాలను ఇవ్వాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరారు. సెప్టెంబర్ 4 లోపు నిందితుల తరపున న్యాయవాదులు అడుగుతున్న డాక్యుమెంట్లను అందజేయాలని న్యాయమూర్తి కావేరి భవేజా సిబిఐని ఆదేశించారు. అనంతరం విచారణను సెప్టెంబర్ 11కి వాయిదా వేశారు.

డిఎంకె ఎంపికి ఇడి రూ. 908 కోట్ల జరిమానా

చెన్నై : విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనల ఉల్లంఘన కేసులో ఐదు సార్లు డిఎంకె ఎంపి, కేంద్ర మాజీ మంత్రి,వ్యాపారవేత్త అయిన జగత్రక్షకన్‌కు ఇడి రూ.908 కోట్ల పెనాల్టీ విధించింది. ఫెమా చట్టంలోని 37వ సెక్షన్ ప్రకారం 2020 సెప్టెంబర్‌లో సీజ్ చేసిన రూ.89.19 కోట్ల మొత్తాన్ని జప్తు చేసినట్లు ఇడి తెలిపింది. ఈ నెల 26న వచ్చిన తీర్పు మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం అరక్కోణం లోక్‌సభ స్థానం నుంచి 76 ఏళ్ల జగత్రక్షకన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జగత్రక్షకన్, ఆయన కుటుంబానికి తమిళనాడులో కాలేజీలు, ఆసుపత్రులు ఉన్నాయి. ఇటీవల చేసిన దాడుల్లో ఎంపి నివాసం, కార్యాలయాల నుంచి రూ 20 కోట్ల లెక్కల్లో లేని నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది.

జెఎంఎంకు చంపాయీ రాజీనామా

రాంచీ : జెఎంఎం పార్టీకి జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి చంపాయీ సోరెన్ రాజీనామా చేశారు. ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీలో అన్ని పదవులకు రాజీనామా చేసినట్లు బుధవారం ఒక లేఖ విడుదల చేశారు. ఆదివాసులు, దళితులు, ఒబిసిలు, సామాన్య ప్రజల కోసం తన పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు. హేమంత్ సోరెన్ జైలు నుంచి విడుదలైన తరువాత ముఖ్యమంత్రి బాధ్యతల నుంచి చంపాయీ వైదొలగడంతో.. హేమంత్ సోరెన్ మళ్లీ సీఎంగా పగ్గాలు చేపట్టారు. ఈ క్రమంలో సొంత పార్టీ అధినాయకత్వంపై చంపాయీ బహిరంగంగానే విమర్శలు చేశారు. పార్టీలో తాను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని, ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. అలాగే, తాను బిజెపిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు చంపాయీ సోరెన్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

సందీప్ ఘోష్‌పై ఐఎంఎ వేటు

కొల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన నేపథ్యంలో ఆర్‌జి కర్ మెడికల్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌పై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) కీలక నిర్ణయం తీసుకొంది. సందీప్ ఘోష్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. జూనియర్ వైద్యురాలి మృతదేహాన్ని గుర్తించిన వెంటనే అతడు పోలీసులకు సమాచారం అందించడంలో విఫలం కావడంతో పాటు అతని అవినీతి చర్యలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి. అనాథ శవాలను కూడా సందీప్ ఘోష్ విక్రయించేవాడని.. బంగ్లాదేశ్‌కు అక్రమంగా ఔషధాలను ఎగుమతి చేసేవాడని విమర్శలు వెల్లువెత్తున్న తరుణంలో.. ఐఎంఏ ఈ నిర్ణయం తీసుకుంది. క్రమశిక్షణా కమిటీ ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని నిర్ణయించడంతో ఈ చర్యకు ఉపక్రమించినట్లు ఐఎంఎ ప్రకటనలో పేర్కొంది. ఈ ఆరోపణల నేపథ్యంలో ఇప్పటికే అతడిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఇటీవల అతడి ఇంట్లో 11 గంటల పాటు సోదాలు నిర్వహించింది. ఘోష్‌ను ప్రశ్నించింది.

సమాజ ధోరణిలోనే మార్పు రావాలి

- కోల్‌కతా ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ : మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు భారత్ మేల్కోనాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు జరిగింది చాలని, ఇకపై ఇలాంటి దారుణాలు, ఘాతుకాలు జరగనివ్వరాదని అన్నారు. మహిళలంటే బలహీనులని, సామర్థ్యం లేనివారని, పెద్దగా తెలివి తేటలు లేనివారనే మనస్తత్వాన్ని, ధోరణిని విడనాడాలని స్పష్టం చేశారు. ఇలాంటి అభిప్రాయాలతో వుండేవారు ఇంకొంచెం ముందుకెళ్ళి ఆడదాన్ని ఒక వస్తువుగా చూస్తారని అదే చాలా ప్రమాదకరమని రాష్ట్రపతి పేర్కొన్నారు. 'భయాన్ని వీడి స్వేచ్ఛను పొందే బాటలో మన ఆడపిల్లలకు ఎదురయ్యే అడ్డంకులు, అవరోధాలను మనం తొలగించాలి." అని ఆమె పేర్కొన్నారు. పిటిఐకి ప్రత్యేకంగా రాసిన వ్యాసంలో ఆమె తన అభిప్రాయాలు పంచుకున్నారు.

కోల్‌కతా ఆస్పత్రిలో ఈ నెల 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనను 'భయానకమైనది' గా ఆమె ప్రస్తావించారు. పిటిఐ 77వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పిటిఐ సీనియర్ సంపాదకులు రాష్ట్రపతితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సవివరమైన సంభాషణ సాగిన అనంతరమామె ఒక వ్యాసం రాసి ఇచ్చారు.

గతేడాది మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత గురించి తన ఆలోచనలు, ఆశలను ఒక వ్యాసంలో పంచుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. మహిళలకు సాధికారత కల్పించడంలో మనం గతంలో సాధించిన విజయాల నేపథ్యంలో ఇప్పుడు కూడా తాను ఆశావహ దృక్పథంతోనే వున్నానని చెప్పారు. ఇటీవల రక్షాబంధన్ సందర్భంగా రాష్ట్రపతి భవన్‌కు వచ్చిన స్కూలు పిల్లలు, నిర్భయ వంటి సంఘటనలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చూడాల్సిందిగా కోరారు. పౌరులను కాపాడేందుకు ప్రభుత్వం నిబద్ధతతో వున్నప్పటికీ మహిళల భద్రత అనే అంశం పలు కారణాలతో ప్రభావితమవుతూ వస్తోందని, ఇటువంటి సమస్యకు పరిష్కారం మన సమాజం నుండే రావాల్సి వుందని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సామాజిక భావనలు,అలాగే కొన్ని ఆచార సాంప్రదాయాలు, కట్టుబాట్లు మహిళల హక్కులను విస్తరించనీయకుండా అడ్డుపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని పురుషాధిక్య ధోరణిగా పిలవలేమని, ఎందుకంటే ఇటువంటి మనస్తత్వం లేని పురుషులు కూడా చాలామందే వున్నారని అన్నారు. ఆడది అంటే అబల అని, పురుషుల కంటే తక్కువ అని, తెలివి తేటలు, శక్తి సామర్థ్యాలు పెద్దగా లేని వ్యక్తని ఒక ధోరణి సమాజంలో ప్రబలిపోయిందని, ఇది చాలా దయనీయమైన పరిస్థితని అన్నారు. భారత్‌లోనే కాదు, యావత్ ప్రపంచ దేశాల్లోనూ పరిస్థితులు ఇలానే వున్నాయన్నారు. ఇటువంటి ధోరణిని ఎదుర్కొనాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, సమాజంపై వుందన్నారు. 2012 డిసెంబరులో దేశ రాజధాని వీధుల్లో నిర్భయపై సామూహిక అత్యాచారం, హత్య జరిగిందని, అది జరిగిన తీరు యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని పేర్కొన్నారు. అలాంటివి మరోసారి జరగకుండా అనేక ప్రణాళికలు, వ్యూహాలు రూపొందించుకున్నాం, కానీ మహిళలు తాము భద్రతగా వున్నామని భావించనంతవరకు మన కర్తవ్యం పూర్తి కాదని అన్నారు. ఆనాటి దారుణం జరిగి 12ఏళ్ళయినా ఇంకా లెక్కలేనన్ని నేరాలు ఇదే రీతిలో కొనసాగుతునే వున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మనం వీటి నుండి పాఠాలు నేర్చుకున్నామా? అని ఆమె ఆ వ్యాసంలో ప్రశ్నించారు. ఏదైనా ఒక సంఘటన జరిగినపుడు సమాజమంతా నిరసనలు, ఆందోళనలు చేపడుతుందని, కాల క్రమంలో అవి స్మృతి పథంలో మరుగునపడిపోతాయని, మరో నేరం జరిగినపుడే మళ్ళీ ఇవన్నీ గుర్తుకువస్తాయని అన్నారు. ఇటువంటి దారుణ అంశాలపై సమాజం ఇలా నిద్రాణ స్థితిలో వుండడం తీవ్ర అభ్యంతరకరమైన అంశమని, సమాజంలో చైతన్యం రావాలని, ఇటువంటి నేరాల కట్టడికి అవసరమైన చర్యలు, వాతావరణం వుండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు.

మాక్రాన్ నిర్ణయానికి వ్యతిరేకంగా

7న నిరసనలకు వామపక్షాలు పిలుపు

ఫ్రాన్స్ : ఎన్నికలు జరిగి రెండు నెలలు గడిచాయి. ఎన్నికల్లో అతిపెద్ద శక్తిగా అవతరించిన వామపక్ష, ప్రగతిశీల శక్తులతో కూడిన కూటమి అభ్యర్థిని ప్రధానిగా నియమించాల్సి ఉండగా, అధ్యక్షుడు ఇమానియెల్ మాక్రాన్ మొండిగా తిరస్కరించడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం పాల్జేశారు. మాక్రాన్ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ఫ్రాన్స్‌లోని వామపక్షాలు సెప్టెబరు7న దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చాయి. గత నెలలో జరిగిన నేషనల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌పిఎఫ్ కూటమి (కమ్యూనిస్టులు, సోషలిస్టులు, గ్రీన్స్ పార్టీల కూటమి) అత్యధిక స్థానాలను గెలుచుకుంది. తదుపరి ప్రధాన మంత్రిగా తమ కూటమి తరపున ప్రధాని పదవికి పారిస్ సివిల్ సర్వెంట్ లూసీ కాస్లెట్స్ పేరును ప్రతిపాదించింది. అధ్యక్షుడ మాక్రాన్ ం వామపక్ష కూటమి అభ్యర్థిని ప్రధానిగా నియమించేందుకు ఒలింపిక్స్‌ను సాకుగా చూపారు. ఇప్పుడు పార్టీలతోమళ్లీ చర్చలు అంటూ కొత్త పల్లవి అందుకున్నాడు. అంతవరకు గాబ్రియేల్ అట్టల్‌ను ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగిస్తామన్నారు. మాక్రాన్ చర్య మతిమాలిన చర్యగా ఎన్ఎఫ్‌పి నేతలు విమర్శించారు. అధ్యక్షుడి వైఖరి మారకుంటే ఆయనపై అభిశంసన తీసుకొస్తామన్నారు. ప్రజాస్వామ్యమంటే లెక్కలేని తనంతో వ్యవమరిస్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమని వారు హెచ్చరించారు. గ్రీన్ పార్టీ నాయకురాలు మెరైన్ టోండెలియర్ మాట్లాడుతూ.. 'తాజాగా జరిగిన ఎన్నికల్లో ప్రజా తీర్పును అధ్యక్షుడు వంచిస్తున్నారని అన్నారు. ఈ బూటకపు సంప్రదింపుల్లో తాము పాల్గొనేది లేదని స్పష్టం చేశారు.

గాజాలో స్కూలుపై దాడి

- 8మంది మృతి
- వెస్ట్ బ్యాంక్‌లో కొనసాగుతున్న దాడులు : 9మంది మృతి
- భయకంపితులవుతున్న నిర్వాసితులు

గాజా : గాజాలోని తూర్పు డేర్ అల్ బాలాహ్ నగరంలో నిర్వాసితులు తల దాచుకున్న ఒక స్కూలుపై ఇజ్రాయిల్ బలగాలు దాడి చేయడంతో 8మంది పాలస్తీనియన్లు మరణించారు. ఉత్తర జెరూసలేంలోని షు ఫాట్ శిబిరంలోకి ఇజ్రాయిల్ బలగాలు చొచ్చుకువెళ్ళి భయంకరంగా దాడులు జరిపాయి. శిబిరంలోపలకు 150మందికి పైగా సైనికులు చొరబడ్డారని, వెంటనే ప్రవేశ మార్గాలను మూసివేసి మరీ దాడులు చేశారని మీడియా వార్తలు తెలిపాయి. అల్ అక్సా ఆస్పత్రికి కేవలం 300మీటర్ల దూరంలోనే ఈ స్కూలు వుంది. స్కూలుపై భారీగా శతఘ్నుల దాడి జరిగిందని, గాయపడిన వారిని ఆస్పత్రికి తీసుకువచ్చినా అక్కడ సదుపాయాలు, సరఫరాలు లేకపోవడంతో ఏం చేయలేకపోతున్నామని, తీవ్రంగా గాయపడిన వారిని కాపాడే పరిస్థితి కూడా లేదని వైద్య వర్గాలు చెబుతున్నాయి. సెంట్రల్, దక్షిణ గాజాల్లో ఇజ్రాయిల్ ఆర్మీ వరుసగా కొనసాగుతున్న దాడుల్లో డజన్ల సంఖ్యలో పాలస్తీనియన్లు మరణించగా, పెద్ద సంఖ్యలో గాయపడ్డారు.

మరోవైపు గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేని రీతిలో ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని జెనిన్, తుల్కారెమ్ నగరాలపై వందలాదిమంది సైనికులు విరుచుకుపడుతున్నారు. అలాగే వైమానిక దాడులు కూడా ఉధృతంగా కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు 9మంది మరణించారు. వెస్ట్ బ్యాంక్‌లోని ఉత్తర ప్రాంతం నుండి పాలస్తీనియన్లందరూ ఖాళీ చేయాలంటూ ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గాజాలో నెలకొన్న పరిస్థితులే వుండగలవని హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో నిర్వాసితులైన పాలస్తీనియన్లు భయకంపితులవుతున్నారు. ఎక్కడ తల దాచుకోవాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో పడుతున్నారు. తుల్కారెమ్ నగరంలోని నూర్ షామాస్ శిబిరం వద్ద చెక్‌పాయింట్‌ను ఏర్పాటు చేశారు. అక్కడ నుండి వెళ్లిపోవాలనుకున్న పాలస్తీనియన్లకు పలు గంటల పాటు సమయం ఇస్తారు, ఈలోగా వారు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాల్సి వుంటుంది. వెస్ట్ బ్యాంక్‌లో నెలకొన్న పరిస్థితులతో పాలస్తీనా అథారిటీ అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ తన సౌదీ అరేబియా పర్యటన కుదించుకుని వచ్చేశారు. గాజాలో తొలి పోలియో కేసు నమోదైన నేపథ్యంలో అక్కడ పోలియో వ్యాక్సినేషన్ ప్రచారాన్ని చేపట్టాలని ఐక్యరాజ్య సమితి నిర్ణయించింది. ఈలోగా గాజా ప్రధాన కార్యాలయాన్ని సిబ్బంది విడనాడాల్సిన పరిస్థితులు నెలకొనడం దురదృష్టకరమని ఐక్యరాజ్య సమితి అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

బంగ్లాదేశ్ జమాతె ఇ ఇస్లామి, విద్యార్థి విభాగాలపై నిషేధం ఎత్తివేత

ఢాకా : మితవాద సంస్థ జమాతె ఇ ఇస్లామిపై, దాని విద్యార్థి విభాగం ఇస్లామి ఛాత్ర శిబిర్‌పై నిషేధాన్ని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం బుధవారం ఎత్తివేసింది. హసీనా ప్రభుత్వం నిషేధం విధించి నెల రోజులు కూడా పూర్తి కాకుండానే ఈ చర్య తీసుకుంది. తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని హోం వ్యవహారాల శాఖ గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఆ సంస్థపై ప్రత్యేకంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, అందుకే నిషేధం ఎత్తివేశామని తెలిపింది. ఇస్లామిస్ట్ పార్టీని తీవ్రవాద సంస్థగా పేర్కొంటూ ఆగస్టు 1వ తేదీన హసీనా ప్రభుత్వం నిషేధించింది. రిజర్వేషన్ల కోటాపై ఆందోళనలు, అల్లర్లు రెచ్చగొడుతున్నదంటూ విద్యార్థి విభాగంపై నిషేధం విధించింది. తీవ్రవాద కార్యకలాపాలు, హింసాత్మక చర్యల్లో జమాతె సంస్థలు, విద్యార్థి విభాగంతో సహా దాని అనుబంధ సంస్థలకు ఎలాంటి సంబంధం లేదని ప్రభుత్వం విశ్వసిస్తోందని, అందువల్లే తీవ్రవాద నిరోధక చట్టం, 2009 కింద నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. హసీనా అవామీ లీగ్ పార్టీని రాజకీయ పార్టీగా నిషేధించాలని, ఆ పార్టీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ అటార్నీ జనరల్ మహ్మద్ అసదుజ్‌మన్ హైకోర్టును కోరిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వెలువడ్డాయి.

వర్క్ పర్మిట్ల కుదింపుపై

కెనడాలో భారత విద్యార్థుల ఆందోళన

ఒట్టావా : బయట దేశాల నుంచి వచ్చే విద్యార్థుల వర్క్ పర్మిట్లను బాగా కుదించివేస్తూ కెనడా ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కొత్త విధానంపై వందలాది మంది భారతీయ విద్యార్థులు రాజధాని అట్టావా వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. ట్రూడో విధానాలు తమ భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇమ్మిగ్రేషన్ విధానంలో తెచ్చిన మార్పుల వల్ల 70 వేల మందికి పైగా వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు కెనడా నుంచి బహిష్కరణకు గురయ్యే అవకాశం ఉంది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో విఫలమైన ట్రూడో ప్రభుత్వం వలస కార్మికులే దీనికి కారణమన్నట్లు చూపుతోంది. ప్రపంచ వ్యాపితంగా మితవాద ప్రభుత్వాలు అనుసరిస్తున్న సంకుచిత జాతీయవాదాన్నే కెనడాలోని మితవాద ట్రూడో ప్రభుత్వం అనుసరిస్తోంది.

నిరసనల్లో భారతీయ విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని స్థానిక మీడియా తెలిపింది. గ్రాడ్యుయేట్ల వర్క్ పర్మిట్‌లు ఈ సంవత్సరం డిసెంబరు నాటికి ముగియనుండడంతో వారిని ఆ దేశం నుంచి బహిష్కరించే ప్రమాదం ఉందని స్థానిక మీడియా నివేదించింది. చదువులు పూర్తయిన తర్వాత అక్కడే శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకోవాలని యోచిస్తున్నట్లు వారికి ఈ వార్త పిడుగుపాటులా పరిణమించింది.

నిరసనల్లో పాల్గొన్న విద్యార్థి మెహక్‌దీప్ సింగ్ మాట్లాడుతూ.. 'నేను కెనడాలో ఆరేళ్లుగా ఉంటున్నాను. ఇక్కడే చదువుకున్నాను. పనిచేశాను. పన్నులు చెల్లించాను. ఇన్నేళ్లుగా ప్రభుత్వం మమ్మల్ని ఉపయోగించుకుంది. కానీ ఇప్పుడు దేశం నుంచి వెళ్లగొట్టే విధానలను తీసుకొచ్చింది. నేను కెనడాకి రావడానికి నా కుటుంబం ఎంతో ఖర్చు చేసింది. ఇంతవరకు నాకు ఇక్కడ శాశ్వత నివాసం లేదు. ఇప్పుడు నా వర్క్ పర్మిట్ గడువు ముగియనుండడంతో భవిష్యత్తు అనిశ్చితంగా తయారైందని అన్నాడు.

సోషల్ మీడియా గొంతు నొక్కే యత్నం

- ప్రభుత్వాన్ని విమర్శిస్తే జీవిత ఖైదు
- పొగిడితే ప్రోత్సాహకాలు
- ఇదీ యోగి మార్కు డిజిటల్ పాలసీ

లక్నో : మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు యుపిలో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిమ్మ తిరిగే తీర్పు ఇచ్చినా, ఆయన ధోరణిలో ఏమాత్రం మార్పు లేదు. తాజాగా ఆయన తీసుకొచ్చిన డిజిటల్ మీడియా పాలసీయే ఇందుకు నిదర్శనం. ఈ వివాదాస్పద విధానం ద్వారా ప్రభుత్వానికి వంతపాడితే కాసుల వర్షం, విమర్శిస్తే జైలే అని స్పష్టంగా పేర్కొంటోంది. కాకుంటే విమర్శ అన్న పదానికి బదులు 'జాతి వ్యతిరేక' అన్న పదాన్ని ఉపయోగించింది. పదాలు ఏవైనా దాని భావమొక్కటే. డిజిటల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి విమర్శనూ సహించేది లేదని చెప్పడం. ఇకపై యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో పోస్టులు పెట్టారో ఇక అంతే సంగతి అని నేరుగా బెదిరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు బాకా పట్టిన వారికి, సోషల్ మీడియాను ప్రభావితం చేసేవారికి , అకౌంట్ హోల్డర్లు, నిర్వాహకులకు నెలకు రూ 8 లక్షల వరకూ బహుమానాలు చెల్లిస్తారు. అప్రజాస్వామికమైన ఈ డిజిటల్ మీడియా పాలసీ 2024కి యోగి అదిత్యనాథ్ క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. డిజిటల్ మీడియాలో ప్రకటనలు ఇవ్వడానికి, చేసిన పోస్టులు దేశ ప్రయోజనాలకు వ్యతిరేకమా.. కాదా.. అనే విషయాన్ని నిర్ధారించడానికి 'వి-ఫార్మ్' అనే పేరుతో ఒక డిజిటల్ ఏజెన్సీని ప్రభుత్వమే నియమించనుంది. ప్రభుత్వ పథకాల ప్రకటనలను తమ ఖాతాల్లో పోస్టు చేసే వారికి ప్రత్యేక చెల్లింపులు చేస్తారట. ఇది ఆ కంటెంట్‌కు వచ్చే వ్యూస్ ఆధారంగా ఉంటుంది.

ఈ పాలసీపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. సోషల్ మీడియాను బెదిరించడానికి, వారిని వేలం వేసి కొనుగోలు చేయడానికే ఈ పాలసీని తీసుకొచ్చారని కాంగ్రెస్, ఎస్‌పి పార్టీలు విమర్శించాయి. బిజెపికి అనుకూలంగా ఉండే వారికి ఉపాధి కల్పించేలక్ష్యంతోనే ఈ పాలసీని తీసుకొచ్చారని ఎస్‌పి అధికార ప్రతినిధి అమీక్ జమీ తెలిపారు. ప్రస్తుత కాలంలో విశేషంగా వ్యాప్తి చెందుతున్న సోషల్ మీడియాను నిశ్శబ్దం చేసే ప్రయత్నంలో భాగంగా ఒక ఎత్తుగడగా ఈ పాలసీని తీసుకొచ్చారని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ యాదవ్ ఆరోపించారు.

పోలవరం తొలిదశ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

వస్తేనే టిడిపి లో చేర్చుకునే అంశంపై ఆలోచిస్తామని బాబు చెప్పారు. వారి వల్ల పార్టీ బలోపేతం అవుతుందనుకుంటే చేర్చుకునేందుకు ఇబ్బంది లేదని వివరించారు. అదే సమయంలో కొంతమంది రాజకీయాలకు పనికిరారని, అటువంటి వారిని రాజకీయాలకు దూరం చేయాలంటే కొన్ని చర్యలు తప్పవని అన్నారు. ఇటీవల ఓ బాలివుడ్ నటిపై కేసు పెట్టి వేధించిన ఉదంతాన్ని గుర్తు చేశారు. కానీ కనీస విలువలేని రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు.

సరైన వ్యక్తికి సరైన పదవి

సరైన వ్యక్తిని సరైన పోస్టులో పెట్టాలని, అందువల్లే నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు చేయాల్సి వస్తోందని సిఎం తెలిపారు.. పార్టీ కోసం నష్టపోయిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని అన్నారు. ఎక్కువగా ఇబ్బందులు పడ్డవారు పదవులు కోరడంలో తప్పులేదని అన్నారు. వారి డిమాండ్లను పరిష్కరించలేనిస్థాయికి చేరుకున్నామని తెలిపారు. పదవులు కోరుకునేవారిలో వైసిపి ప్రభుత్వంలో సర్వం కోల్పోయిన వారూ ఉన్నారని అన్నారు. ఈ విషయంలో జనసేన, బిజెపి వాళ్లతోనూ చర్చించి ముందుకు వెళ్లాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో గంజాయి నెట్‌వర్క్ భయంకరంగా ఉందని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. మద్యం, ఇసుక దోపిడీలను నిలువరించినా గంజాయి నెట్‌వర్కును అంత తేలికగా నిలువరించలేకపోతున్నామని అన్నారు. దీనికి ఒకటీ రెండు సంవత్సరాలు సమయం పడుతుందని అన్నారు.

అమరుల స్ఫూర్తితో విద్యుత్ సంస్కరణలపై పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

లొంగిపోయి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు సంబంధించి జీఓలతో ప్రజలపై భారాలు మోపారని అన్నారు. చంద్రబాబు అయినా, జగన్‌మోహన్‌రెడ్డి అయిన బిజెపి చెప్పిందల్లా చేస్తున్నారని విమర్శించారు. సిపిఐఎంఎల్ నాయకులు జాస్తి కిశోర్‌బాబు, విష్ణు, ఎంసిపిఐ నాయకులు ఖాదర్‌భాష, ఎస్‌యుసిఐ నాయకులు సుధీర్, ఆర్‌ఎస్‌పి నాయకులు జానకీరామ్ తదితరులు మాట్లాడుతూ అమరుల స్ఫూర్తితో విద్యుత్ సంస్కరణలపై పోరాటాన్ని ముందుకు తీసుకుపోవాలని చెప్పారు.

సాగునీటి సంఘాలకు ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రెవెన్యూ సదస్సుల నిర్వహణతో పాటు వివాదాలలో ఉన్న భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేతకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం 22(ఎ), ఫ్రీ హోల్డ్ చేసిన 29లక్షల ఎకరాల్లో 16.66లక్షల ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు ప్రభుత్వ విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఆయా భూములు ఎలా అన్యాక్రాంతమయ్యాయో తెలుసుకునేందుకు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని క్యాబినెట్ నిర్ణయించింది. నూతన ఎక్సైజ్‌పాలసీని తీసుకురావడంతో పాటు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రద్దుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

మరికొన్ని నిర్ణయాలు

- రాష్ట్ర వ్యాప్తంగా 2,774 రేషన్ దుకాణాలు ఏర్పాటుతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపుల్లో ఇ పోస్‌మిషన్‌లకొనుగోలుకు రూ.11.51లక్షల నిధులు విడుదలకు ఆమోదం.
- ప్రతి మంత్రికి నలుగురు చొప్పున (పిఆర్‌ఓ, విజన్ మొయిన్‌టెన్స్ అధికారి, సోషల్ మీడియా మేనేజర్స్ ఇద్దరు) మొత్తం 96 పోస్టుల మంజూరు. 3వారాల్లో ఈ నియమాకాలు పూర్తి.
- కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ డెవలప్‌మెంట్ లిమిటెడ్ (ఎన్ఐసిడిఐటి) పేరును ఎపి ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిఐసిఐడిసిఎల్)గా మార్పు.
- ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్‌లకు కూడా పేర్లు మార్చాలనే నిర్ణయానికి ఆమోదం.

యూరియా కావాలా? మరో ఎరువు అదనంగా కొనాల్సిందే!

(మొదటి పేజీ తరువాయి)

లింక్ విధానం వలన రైతులకు సరిగ్గా చేరట్లేదు. వచ్చిన ఎరువు కొన్ని గంటల్లోనే అయిపోతోంది. సరిపడా ఎరువుల నిల్వలు లేవు. ఏ పూటకాపూటే అన్నట్లుంది పరిస్థితి. రైతు సేవా కేంద్రాలకు యూరియా సరఫరా చేసేందుకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న మార్క్‌ఫెడ్‌కు యూరియా తగినంత రావట్లేదు. ప్రతి ఏడాదీ ఇటువంటి సమస్యలు ఉత్పన్నమైనా ఎదుర్కొనేందుకు బఫర్ స్టాక్స్ పెట్టాల్సి ఉండగా అవి కూడా మార్క్‌ఫెడ్ వద్ద అంతగా లేవు.

కేంద్రంపై ఒత్తిడి లేదు

ఎరువుల అంశం కేంద్రం పరిధిలోనిది. రాష్ట్రాలు తమ అవసరాలను కేంద్రానికి తెలిపితే సమీక్షించి ప్రతి ఏడాదీ ఎరువులను కేటాయిస్తుంది. ఏ నెలకు ఎంత పరిమాణంలో ఏ ఎరువు కావాలో సీజన్ ప్రారంభంలోనే ప్లాన్ చేస్తుంది. ఇది సర్వసాధారణ ప్రక్రియ. అందుక నుగుణంగా ఎరువులను రాష్ట్రానికి తెప్పించి జిల్లాలకు, మండలాలకు, క్షేత్రస్థాయికి పంపించే పని రాష్ట్ర ప్రభు త్వానిది. కానీ ఎపి సర్కారు తన బాధ్యతను వదిలేసినట్లే కనిపిస్తోంది. కేంద్రం నుంచి ఎరువులు రాకపోతే ఒత్తిడి చేసి తెప్పించాలి. కానీ ఆ పని చేయట్లేదు. ఎంఆర్‌పి ఉల్లంఘనలు, కంపెనీల లింక్ దోపిడీపై చర్యలు చేపట్ట ట్లేదన్న విమర్శలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి

కుసులవాడ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలంతా సదరు కన్సల్టెంట్‌ను నిలదీశారు. పబ్లిక్ హియరింగ్‌ను ఒప్పుకోమంటూ తీవ్ర అభ్యంతరం తెలిపారు. విశాఖ జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కాసేపటికి లేచి ప్రజా నిరసన పెరిగే అవకాశం కనిపించడంతో 'ఈ పబ్లిక్ హియరింగ్‌ను రద్దు చేస్తున్నామని, సవరించిన ప్రతిపాదన పెట్టి పరిశీలిస్తాము'... అని ప్రకటించేసరికి సభకు హాజరైన వారంతా కేరింతలు, చప్పట్లు విజయోత్సాహం ప్రదర్శించారు. ఈ పబ్లిక్ హియరింగ్‌లో సిపిఎం భీమిలి డివిజన్ నాయకులు ఆర్‌ఎస్‌ఎన్ మూర్తి, సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, అత్తిలి విమల, కసిరెడ్డి సత్యనారాయణ, కె.సత్యాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణ స్నేహితులు



శాలిపేట గ్రామంలో రామయ్య, వీరయ్య అనే ఇద్దరు మిత్రులు ఉన్నారు. వారిద్దరూ పాతిక సంవత్సరాలుగా ప్రాణ స్నేహితులుగా ఉంటున్నారు. ఇద్దరూ గ్రామాల్లో తిరిగి బట్టల వ్యాపారం చేస్తున్నారు. శాలిపేటకు కొద్ది దూరంలో ఉన్న సిరిపురం టౌనుకు వెళ్లి బట్టలు కొనుక్కొని పొరుగు ఊర్లకు కలిసి వెళ్లి బట్టలు అమ్మేవారు. బట్టలు అమ్మగా వచ్చిన లాభం చెరి సగం పంచుకునేవారు. పాతికేళ్లుగా వారిద్దరి స్నేహాన్ని చూసి టౌన్‌లోని బట్టల దుకాణం యజమాని సుందరం ఆశ్చర్యపోయేవాడు. ఒకసారి రామయ్య, వీరయ్యల స్నేహం ఎంత బలమైనదో తెలుసుకోవాలని అనుకున్నాడు. రోజూ ఒకే గ్రామం వెళ్లే వాళ్లని, ఆ రోజు వేరే వేరే గ్రామాలకు పంపాడు. రామయ్యకు దారిలో వెళ్తుండగా కొంత బంగారం దొరికింది. వీరయ్యకు కూడా దారిలో కొంత డబ్బు దొరికింది. వాటిని తీసుకుని గ్రామాలకు వెళ్లి, వ్యాపారం చేశాక తిరిగి ఇద్దరు తమ ఊరికి వెళ్లే దారిలో కలిసారు.

ఒక దగ్గర ఆగి నీళ్లు తాగాలని బావి దగ్గరికి ఒక్కొక్కరుగా వెళ్లారు. రామయ్య తనకు దొరికిన బంగారంలో సగం వీరయ్య సంచిలో వీరయ్యకి తెలియకుండా వేశాడు. వీరయ్య కూడా తనకి దొరికిన డబ్బులలో సగం రామయ్య సంచిలో రామయ్యకి తెలియకుండా వేశాడు. ఇలా ఒకరికి తెలియకుండా ఒకరు బంగారం, డబ్బు వేసుకుని ఇంటికి వెళ్లారు. రాత్రి తమ సంచిలో బంగారం, డబ్బులు చూసుకుని ఇద్దరూ ఆశ్చర్యపోయారు. మిత్రులు ఇద్దరికీ ఒకరికి బంగారం ఒకరికి, డబ్బు దొరికిందని గ్రహించారు. మరుసటి రోజు ఈ విషయం దుకాణం యజమాని సుందరానికి చెప్పారు.

'మీకు బంగారం, డబ్బు దారిలో దొరికేలా చేసింది నేనే, మీరు వాటిని పంచుకున్న తీరు అమోఘం. మీ ఇద్దరి స్నేహానికి గుర్తుగా వాటిని మీరే దాచుకోమ'ని సుందరం చెప్పాడు. రామయ్య, వీరయ్య జీవితాంతం స్నేహం చేస్తూ, దాచిన సొమ్ములో అవసరమైన సందర్భంలో సహాయం చేస్తూ ఆదర్శంగా నిలిచారు.

– ఉండ్రాళ్ళ రాజేశం,
సిద్దిపేట, 99669 46084.

టెస్ట్ ర్యాంకింగ్స్‌లో రోహిత్ పై పైకి..

- టాప్-10లో ముగ్గురు టీమిండియా క్రికెటర్లకు చోటు

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) విడుదల తాజా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా బ్యాటర్లు సత్తా చాటారు. బ్యాటర్ల విభాగంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి టాప్-10లో చోటు దక్కించుకున్నారు. జైస్వాల్ (740 పాయింట్లు) ఏడో ర్యాంక్, కోహ్లి రెండుస్థానాలు మెరుగుపరుచుకొని 737 పాయింట్లతో ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ 734పాయింట్లతో ఆరుస్థానాలు పడిపోయి 9వ ర్యాంక్‌లో నిలిచాడు. ఇక ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ 881 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. న్యూజిలాండ్ ఆటగాళ్లు కేన్ విలియమన్, డారిల్ మిచెల్ రెండు, మూడోస్థానాల్లో నిలిచారు. శ్రీలంతో జరిగిన టెస్టులో అద్భుత ప్రదర్శన చేసిన యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్(758పాయింట్లు) ఏకంగా నాలుగో స్థానానికి ఎగబాకాడు.

పారా ఒలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుకలు అదరహో..

25 పతకాలే లక్ష్యంగా భారత్

ఒలింపిక్ జ్యోతిని అందుకుంటున్న పారిస్ పారా ఒలింపిక్స్ నిర్వాహకులు

పారిస్: 17వ పారా ఒలింపిక్ క్రీడలు పారిస్ వేదికగా బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ వేడుకలు పారా ఒలింపిక్స్ చరిత్రలో తొలిసారి స్టేడియం వెలుపల నిర్వహించారు. మాథ్యూ లెహన్నూర్ రూపొందించిన పారా ఒలింపిక్స్ టార్చ్ స్వేచ్ఛ, సమానత్వాలను సూచించింది. ఈ వేడులకను ప్రత్యక్షంగా వీక్షించేంఃదుకు సుమారు 65వేలమంది హాజరయ్యారు. పారా అథ్లెట్లకు అందజేసే పతకాలను ఫ్రెంచ్ ఆభరణాల వ్యాపారి చౌమెట్ సహకారంతో రూపొందించారు. పతకా లపై ఈఫిటల్ టవర్‌తోపాటు బ్రెయిలీ లిపి చెక్కబడి ఉంది. ఈ ఒలింపిక్స్‌లో సుమారు 4,400మంది అథెట్లు ప్రాతినిధ్యం వహించనున్నారు. పారా ఒలింపిక్స్‌లో 22 క్రీడాంశాలు జరగనున్నాయి.

అత్యధిక పతకాలే లక్ష్యంగా భారత్..

పారిస్ పారాలింపిక్స్‌లో భారత్ నుంచి 84 మంది అథ్లెట్లు బరిలో ఉన్నారు. అథ్లెటిక్స్ (38), బ్యాడ్మింటన్ (13), షఉటింగ్ (10), ఆర్చరీ (6), పవర్‌లిఫ్టింగ్ (4), పారా కనోయింగ్ (3), సైక్లింగ్, జూడో, టేబుల్ టెన్నిస్, రోయింగ్ (2), తైక్వాండో, స్విమ్మింగ్ (1) మన అథ్లెట్లు పోటీపడుతున్నారు. వీరిలో జీవాంజి దీప్తి (400 మీటర్ల టీ20 పరుగు, వరంగల్), కొంగనపల్లి నారాయణ (రోయింగ్, నంద్యాల), షేక్ అర్షద్ (నంద్యాల, తైక్వాండో), రొంగలి రవి (అనకాపల్లి, షాట్‌పుట్) తెలుగు రాష్ట్రాల నుంచి పారిస్‌కు వెళ్లారు. 2021 టోక్యో పారా ఒలింపిక్స్‌లో భారత్ 19 పతకాలతో 24వ స్థానంలో నిలువగా.. ఈసారి 25పతకాలే లక్ష్యంగా భారత్ బరిలోకి దిగుతోంది. షూటర్ అవని లేఖరా, సుమిత్ అంటిల్ (జావెలిన్‌త్రో, ఎఫ్-64), కృష్ణ నగార్ (బ్యాడ్మింటన్), భవీనా పటేల్ (టేబుల్‌టెన్నిస్), శీతల్‌దేవి (ఆర్చరీ), యోగేశ్ కతూనియా (డిస్కస్‌త్రో), తంగవేలు మరియప్పన్ (హైజంప్), మనీశ్ నర్వాల్ (షూటింగ్), సుహాస్ యతిరాజ్ (బ్యాడ్మింటన్)లకు పతకాలు తెచ్చే సత్తా ఉంది.

రెండోరౌండ్‌కు రైబకినా

బాలాజీ, బాంబ్రీ జోడీలు ముందుకు యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

న్యూయార్క్: యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ మహిళల సింగిల్స్‌లో 4వ సీడ్ రైబకినా, 5వ సీడ్ పెగూల శుభారంభం చేశారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో కజకిస్తాన్‌కు చెందిన రైబకినా 6-1, 7-6(7-1)తో అరైవా(ఆస్ట్రేలియా)ను వరుససెట్లలో చిత్తుచేసింది. మరో పోటీలో పెగూలా(అమెరికా) 6-4, 6-3తో తన దేశానికే చెందిన రోజర్స్‌ను ఓడించింది. ఇతర పోటీల్లో కెనిన్ 6-1, 3-6, 6-4తగో రాడుకాను(బ్రిటన్)ను ఓడించింది. మరో పోటీలో 10వ సీడ్ ఒస్టాపెంకో అనూహ్యంగా తొలిరౌండ్‌లోనే ఓటమిపాలైంది. జపాన్‌కు చెందిన ఒసాకా చేతిలో 3-6, 2-6తో ఒస్టాపెంకో ఓటమిపాలైంది. ఇక పురుషుల సింగిల్స్‌లో 3వ సీడ్, స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్కరాస్ 6-2, 4-6, 6-3, 6-1తో టూ (ఆస్ట్రేలియా)ను చిత్తు చేయగా.. పాల్(ఆస్ట్రేలియా) 6-4, 6-2, 5-7, 6-2తో సొనేగో(ఇటలీ)ను చిత్తుచేశాడు. 9వ సీడ్ డిమిట్రోవ్ (బల్గేరియా) 6-1, 6-1, 7-6 (7-4) హిజికట(ఆస్ట్రేలియా)పై గెలిచాడు.

ఇక భారత డబుల్ జోడీ శ్రీరాం బాలాజీ-ఆంద్రోజీ (అర్జెంటీ నా) జంట 5-7, 6-1, 7-6(12-10)తో ఆస్ట్రేలియా- మెక్సికో జంటపై, యుకీ బాంబ్రీ-వోలివెట్టి (ఫ్రాన్స్) జంట 6-3, 6-4తో అమెరికా జంటను చిత్తుచేసి రెండోరౌండ్‌లోకి ప్రవేశించారు.

అంతర్జాతీయ క్రికెట్‌కు మలన్ గుడ్‌బై

లండన్: ఇంగ్లండ్ క్రికెటర్ డేవిడ్ మలన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే, టీ20 సిరీస్‌లో సీనియర్ ఆటగాడికి చోటు దక్కలేదు. ఈ క్రమంలోనే క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అయితే, ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పినా.. ఫ్రాంచైజీ క్రికెట్‌పై దృష్టి సారించనున్నట్లు తెలుస్తున్నది. ఇటీవల ముగిసిన 'ది హండ్రెడ్' 2024 టైటిల్ గెలిచిన ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టులో డేవిడ్ మలన్ సభ్యుడిగా ఉన్నాడు. 2017లో దక్షిణాఫ్రికాతో జరిగిన టి20తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మలన్.. 2022లో ఇంగ్లండ్ టి20 ప్రపంచ కప్‌ను నెగ్గడంలో కీలకపాత్ర పోషించాడు. ఇంగ్లండ్ తరఫున 62 టి20ల్లో 16 అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ నమోదు చేశాడు. ఇంగ్లండ్ తరఫున 30 వన్డేలు, 22 టెస్టు మ్యాచ్‌లు ఆడిన మలన్.. 2023లో ప్రపంచకప్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు.

తేడాలు గుర్తించండి



పిల్లలూ, ఇక్కడ ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో 10 తేడాలు ఉన్నాయి. వాటిని గుర్తించండి, చూద్దాం.

నేను గీసిన బొమ్మ

గౌరవ్ శ్యామ్ సుఖా,
9వ తరగతి,
అరవింద హైస్కూలు (సిబిఎస్ఇ),
కుంచనపల్లి, గుంటూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

రచయిత నరసింగరావు మృతి

తెలుగు ప్రముఖ సినీ రచయిత నడిమింటి నరసింగరావు (72) కన్నుమూశారు. కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయన హైదరాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. 'గులాబీ', 'అనగనగా ఒక రోజు' చిత్రాలకు నరసింగరావు రచయితగా పనిచేశారు. 'నెల్లూరు పెద్దారెడ్డి తెలుసా నీకు' అంటూ నరసింగరావు రాసిన సినిమాలోని డైలాగ్స్ విశేష ఆదరణ పొందాయి. నరసింగరావుకి భార్య, కుమార్తె ఉన్నారు. 'పాతబస్తీ', 'ఊరికి మొనగాడు', 'కుచ్చికుచ్చి కూనమ్మా' వంటి సినిమాలకి కూడా మాటల రచయితగా పని చేశారు. సినిమాల్లోకి రాక ముందు 'బొమ్మలాట' అనే నాటకం ద్వారా మంచి గుర్తింపుని పొందిన నరసింగరావు, దూరదర్శన్‌తో వచ్చిన 'తెనాలి రామకృష్ణ' సీరియల్‌కి రచయితగా పనిచేశారు. 'వండర్ బోయ్', 'లేడీ డిటెక్టవ్', 'అంతరంగాలు' వంటి పలు సీరియల్స్‌కి కూడా మాటలందించారు. నరసింగరావు మృతికి తెలుగు సినీ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పరుచూరి గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉమరీ అనురాధ, కోశాధికారి డాక్టర్ నటరాజ గోపాలమూర్తి తీవ్ర సంతాపం తెలిపారు. సినీ, టివి, నాటక రచయితగా ఆయన కళారంగానికి విశేషమైన సేవలు అందించారని గుర్తుచేశారు.

క్రిస్మస్‌కే 'గేమ్ ఛేంజర్'

రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'గేమ్ ఛేంజర్' చిత్రం విడుదల వాయిదా పడుతుందని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. వీటిపై నిర్మాత దిల్‌రాజు స్పందించారు. ముందు ప్రకటించినట్లు ఈ ఏడాది క్రిస్మస్‌కే ఈ సినిమా విడుదలవుతుందని వెల్లడించారు. 'సినిమా షూటింగ్ పూర్తయింది. రామ్ చరణ్, శంకర్ ఇమేజ్‌ను ఈ సినిమా మారుస్తుంది. మంచి విజయం అందుకుంటుంది. పొలికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది' అని దిల్ రాజు అన్నారు. కియారా అద్వాణీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అంజలి, ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, సునీల్, సముద్రఖని కీలక పాత్రలు పోషిస్తున్నారు.

రష్యన్ భాషలో 'కల్కి 2898 ఎడి'

రష్యాలోని మాస్కోలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌లో ఆర్‌ఆర్‌ఆర్, కల్కి చిత్రాలను ప్రదర్శించారు. రష్యాలోనూ ఇండియన్ సినిమాలకు విపరీతమైన క్రేజ్ ఉంది. గతంలో ఆర్‌ఆర్‌ఆర్‌ను ఆ దేశ భాషలోనూ విడుదల చేశారు. ప్రభాస్ నటించిన 'కల్కి' సినిమాను రష్యన్ భాషలోనూ సెప్టెంబర్‌లో విడుదల చేయబోతున్నామని నిర్మాతలు స్వప్నదత్, ప్రియాంకదత్ వెల్లడించారు. డబ్బింగ్ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌లో టాలీవుడ్ సినిమాల ప్రదర్శనకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈనెల 23న ప్రారంభమైన ఈ ఫిల్మ్ ఫెస్టివల్ బుధవారంతో ముగిశాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68